సూర్య 18 వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com
శనివారం | 1 ఫిబ్రవరి 2025 | హైదరాబాద్
సంపుటి 18 | సంచిక 101
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...
APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.

అనుగ్రహం
శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - హేమంత ఋతువు, మాఘమాసం శు.తదియ మ.2.30, శతభిషం ఉ.7.06, వర్జ్యం మ.1.08 నుంచి 2.39 వరకు
రాహుకాలం ఉ.9.00 నుంచి 10.30 వరకు దుర్ముహూర్తం ఉ.6.35 నుంచి 8.05 వరకు

## త్వరలో భారత్
# ఇన్నోవేషన్ హబ్

### దేశ భద్రతకు ముప్పు పొంచి ఉంది



6 లో

- భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోంది • త్వరలోనే ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలవటం ఖాయం
- ఏపిలో పోలవరం నిర్మాణానికి కేంద్ర కట్టుబడి ఉంది • మూడో పర్యాయం ఎన్నికై శరవేగంతో దూసుకుపోతున్న ఎన్‌డిఏ సర్కార్
- ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగం

పపంచంలోనే భారత్‌ను మూడో ఆర్థిక శక్తిగా నిలపనున్నట్లు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తెలిపారు. దేశాభివృ‌ద్ధి ఫలాలు అందరికీ అందించడమే లక్ష్యమని అన్నారు. వన్ నేషన్.. వన్ ఎలక్షన్‌కు తమ ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు రాష్ట్రపతి పేర్కొన్నారు. జనవరి 31న పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం అయ్యాయి.

## మహాకుంభ మేళాలో మరో ప్రమాదం



6 లో

- కుప్పకూలిన పిపా వంతెన • ఫఫామౌ ప్రాంతంలో ఘటన • చాలా మంది సమాధి అయ్యారంటూ పుకార్లు
- పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సహాయక చర్యల్లో నిమగ్నం

## బడ్జెట్‌లో పేద, మధ్య తరగతికి
# వరాలు?



- వార్షిక పద్దుపై ప్రధాని మోడీ హింట్!
- ప్రధాని వ్యాఖ్యలతో పెరుగుతన్న అంచనాలు

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల ప్రారంభం వేళ ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలు కొత్త చర్చకు దారితీశాయి. రేపటి బడ్జెట్‌లో పేద, మధ్యతరగతితో పాటు మహిళలకు పెద్దపీట వేస్తారన్న అంచనాలు పెంచేందుకు కారణమయ్యాయి. పేదలు, మధ్యతరగతిపై మహాలక్ష్మి కటాక్షం చూపించాలంటూ ఆయన పేర్కొనడం ఇందుకు నేపథ్యం. దీంతో పాటు సమ్మిళిత అభివృ‌ద్ధి పెట్టుబడులు, ఆవిష్కరణలే లక్ష్యంగా దూసుకెళుతున్నామని ఆయన పేర్కొనడంతో ప్రజాకర్షక పథకాలకు ఈసారి పెద్దపీట వేస్తారన్న అంచనాలు నెలకొన్నాయి. వృ‌ద్ధికి ఊతం ఇచ్చేలా మధ్యతరగతికి పన్ను ప్రయోజనాలు, మహిళలకు సంబంధించిన పథకాలు ప్రకటించొచ్చన్న ఆశలు రేపాయి.

### సోనియా క్షమాపణ చెప్పాల్సిందే

- కాంగ్రెస్ భావజాలం ఏంటో అర్థమవుతుంది
- కాంగ్రెస్ మాజీ అధినేత్రి వ్యాఖ్యలపై బీజేపీ మండిపాటు

వివరాలు-6లో

## బీసీ రిజర్వేషన్ల పునరుద్ధరణ

- ఈ ఏడాదే తల్లికి వందనం
- అన్నదాత-సుఖీభవకు 3 విడతల్లో రూ.20 వేలు • జిల్లాల పునర్విభజనపై చర్చ • పొలిట్‌బ్యూరో సమావేశంలో చంద్రబాబు



2 లో

## భారీ లాభాలతో స్టాక్ మార్కెట్



- కేంద్ర ఆర్థిక సర్వే ఎఫెక్ట్స్ • వరుసగా నాలుగోరోజూ లాభాలతో ముగిసిన స్టాక్ మార్కెట్ • 740 పాయింట్లు పెరిగిన సెన్సెక్స్ • 258 పాయింట్లు లాభపడిన నిఫ్టీ

వివరాలు-5లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## కన్యకాపరమేశ్వరి దీవెనలతో
# రాష్ట్రం బాగుండాలి

- రాష్ట్ర ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నా
- ఆర్యవైశ్యుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది
- అమ్మవారికి ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పణ
- గురుపీఠం నిర్మాణానికి శంకుస్థాపన

ఎనుగొండ శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్రం సర్వతోముఖాభివృ‌ద్ధి చెందాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆకాంక్షించారు. శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయాన్ని దర్శించుకుని పట్టు వస్త్రాలు సమర్పించడం తన పూర్వజన్మ సుకృ‌తంగా భావిస్తున్నానని అన్నారు. ఈ ఆలయానికి 2,600 ఏళ్ల చరిత్ర ఉందని, అమ్మవారిని వేడుకుంటే సకల శుభాలు కలుగుతాయని భక్తుల నమ్మకమన్నారు.



2 లో

### ఫామ్ హౌస్‌లో కాదు అసెంబ్లీకి రావాలి



3 లో

- కేసీఆర్ వ్యాఖ్యలపై స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి • కేసీఆర్ గర్జనలు, గంభీరాలు గమనిస్తున్నాం

13 నెలల పాటు ఫామ్‌హౌజ్‌కే పరిమితమై ఇంతకాలం మౌనంగా ఉన్నానని ఇప్పుడేదో అంటే సరిపోదు. ప్రతిపక్ష నాయకుడంటే ప్రజల్లో తిరగాలి. ప్రజా సమస్యలు ప్రస్తావించాలి. వర్షాలు వచ్చినా.. వరదలు వచ్చినా కనీసం ప్రజలను పరామర్శించలేదు.

## ఉస్మానియా నూతన ఆస్పత్రికి
# సీఎం శంకుస్థాపన

- గోషామహల్ స్టేడియంలో ఉస్మానియా ఆస్పత్రి నిర్మాణం
- 2 వేల పడకల సామర్థ్యంతో ఆస్పత్రి నిర్మాణానికి నిర్ణయం
- 14 అంతస్తుల్లో ఆస్పత్రి భవన నిర్మాణం
- అత్యాధునిక వైద్య సౌకర్యాలతో 30 విభాగాలలో వైద్య సేవలు
- రోబోటిక్ సర్జరీలు చేసేలా సౌకర్యాలు

నూతనంగా నిర్మించనున్న ఉస్మానియా ఆస్పత్రికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. గోషామహల్ స్టేడియంలో ఉస్మానియా ఆస్పత్రి నిర్మాణానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా ఈరోజు (శుక్రవారం) ఉదయం సీఎం భూమి పూజ చేశారు.



3 లో

### అంతా ఇంతే!




ముందు ఆర్థిక మంత్రి కృప ఉండాలని చెప్పండి సార్

## దోపిడీకి గురవుతున్న బీసీలు

- ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల పేరుతో బీసీలకు తీరని అన్యాయం • స్వాతంత్రం వచ్చినప్పటి నుండి బడుగులకు అన్యాయం • అన్ని వర్గాలను ఏకం చేస్తాం
- న్యాయం జరిగేంత వరకు పోరాడుతాం • ఈ ఆర్థిక దోపిడి నుంచి విముక్తి లేదా ? • బడుగులకు న్యాయం కోసమే బీసీ ఇంటలెక్చువల్ ఫోరం ఏర్పాటు
- రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టి. చిరంజీవులు

భారత దేశంలో నేడు ఆర్థిక అసమానతలు పెచ్చు పెరిగి పోతున్నాయి. ధనవంతులు మరింత ధనవంతులు అవుతున్నారు. పేదవారు నిరుపేదలుగా మారుతున్నారు. సంపద కొద్దిమంది చేతుల్లో కేంద్రీకృ‌తమై ప్రజాస్వామ్య దేశం నుంచి కొద్దిమంది సంపన్నులు శాసించే దేశంగా మారుతుంది. చారిత్రకంగా చూసినట్లయితే గత 3 వేల సంవత్సరాలుగా భారతీయ వర్ణవ్యవస్థ మెజార్టీ శూద్రులకు (నేటి బిసి కులాలు) ఆస్తులు లేకుండా చేసింది. మనుస్మృ‌తి శోకం! 8.417' విశ్రద్ధం బ్రాహ్మణ: శూద్రద్ (దవ్యోసదనామ చరేత: నహి త్యస్థికించింత స్వం భర్తహర్యదానో హిస: అనగా శూద్రులు ద్రవ్యం కల్గి ఉంటె బ్రాహ్మణులు నిరభ్యంతరముగ వారి నుంచి తీసుకోవచ్చును శూద్రులకు ఆస్థి ఉంచుకునే హక్కులేదు. ఆధునిక విద్య, రాజ్యాంగ హక్కుల వలన ఎవరైన ఆస్తి సంపాదించే అవకాశం ఏర్పడింది.




6 లో

### ఎమ్మెల్సీ ఎన్నిక తరువాతే
## డీఎస్సీ నోటిఫికేషన్



2 లో

- మీడియాతో మంత్రి లోకేష్ చిట్ ఛాట్
- విద్యావ్యవస్థపై నిర్ణయాలు తీసుకునే సమయంలో పలు జాగ్రత్తలు

డీఎస్సీ నోటిఫికేషన్‌పై మంత్రి నారా లోకేష్ కీలక ప్రకటన చేశారు. శుక్రవారం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో లోకేష్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగియగానే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు తెలిపారు. మార్చిలో ప్రక్రియ ప్రారంభించి విద్యాసంవత్సరం ప్రారంభంలోనే టీచర్ల భర్తీ పూర్తి చేస్తామన్నారు.

### జిల్లా కేంద్రాల్లో ప్రత్యేక
## నైపుణ్య కేంద్రాలు



3 లో

- తెలంగాణను 'స్కిల్స్ కేపిటల్ ఆఫ్ ది గ్లోబ్'గా మార్చడమే లక్ష్యం • రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

తెలంగాణను "స్కిల్స్ కేపిటల్ ఆఫ్ ది గ్లోబ్"గా తీర్చి దిద్దేందుకు జిల్లాలవారీగా ప్రత్యేక నైపు ణ్య కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లుగా రాష్ట్ర ఐటీ, పరి శ్రమల శాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు.

## సమన్వయంతోనే భారీ మెజార్టీ సాధ్యం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారీ మెజార్టీతో కూటమి బలపరిచిన అభ్యర్థు లను గెలిపించాలని సీఎం చంద్రబాబు నాయుడు సూచించారు. ఎన్డీయే కూటమి మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ముఖ్యనేతలతో సీఎం చంద్రబాబు శుక్రవారం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై నేతలకు దిశానిర్దేశం చేశారు.

**ప్రతి ఎన్నికల్లో గెలిచేందుకు ప్రణాళిక :** ఎమ్మెల్సీ ఎన్నికల్లో పేరాబత్తుల రాజశేఖర్, అలపాటి రాజేంద్ర ప్రసాద్‌ని కూటమి అభ్యర్థులుగా బలపరిచామన్నారు. చదువు కున్నవాళ్లంతా కూటమితోనే ఉన్నారని, ప్రతి గ్యాడ్యుయేట్ భారీ మెజారిటీ సాధించాలని సూచించారు. ఎవరూ ఓవర్ కాన్ఫిడెన్స్ ఉండొదని హితవు పలికారు. ఎన్డీయే పక్షాలతో సమన్వయ సమావేశాలు పెట్టు కుని, క్లస్టర్, యూనిట్, బూత్, ఇన్ చార్జ్‌లతో పాటు, జనసేన, బీజేపీ కమిటీల నేతలతో ముందుకెళ్లాలని సూచనలు చేశారు. ఏ ఎన్నిక వచ్చినా గెలిచినప్పుడే సుస్థిర పాలన ఉంటుందని, ప్రజల్లో ఆదరణ పెరుగుతుందని సీఎం తెలిపారు. మొదటి సారి గెలిచిన ఎమ్మెల్యేలు, రాజకీయాల్లోకి వచ్చిన నేతలు మరింత చిత్తశు ద్ధితో పని చేయాలని సీఎం సూచించారు. ఏర్పాటైన ఏడు నెలల్లో ఇబ్బందులు అధిగమించి, సుపరిపాలన వైపు అడుగులు వేస్తున్నా మని సీఎం పేర్కొన్నారు. రాత్రికి రాత్ర అన్నీ జరిగిపోతాయని మనం చెప్పడం లేదని, గాడి తప్పిన వ్యవస్థలను పరిదిద్దుతున్నామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సాయంతో విశాఖ స్టీల్ ప్లాంట్, రాజధాని అమరావతికి ఆర్థిక సాయం, పోల వరానికి నిధులు, రైల్వే జోన్ ఏర్పాటుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

### శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి దీవెనలతో

# రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి

**• రాష్ట్ర ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నా • ఆర్యవైశ్యుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది • పెనుగొండ శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి ఆత్మార్పణ దినం సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్న సీఎం చంద్రబాబు • అమ్మవారికి ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పణ • గురుపీఠం నిర్మాణానికి శంకుస్థాపన**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : పెనుగొండ శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆకాంక్షించారు. శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయాన్ని దర్శించుకుని పట్టు వస్త్రాలు సమర్పించడం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని అన్నారు. ఈ ఆలయానికి 2,600 ఏళ్ల చరిత్ర ఉందని, అమ్మవారిని వేడుకుంటే సకల శుభాలు కలుగుతాయని భక్తుల



నమ్మకమన్నారు. పశ్చిమ గోదావరిజిల్లా పెనుగొండలోని శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారిని సీఎం చంద్రబాబు శుక్రవారం దర్శించుకున్నారు. ఆత్మార్పణ దినం సందర్భంగా అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా ఆలయానికి వచ్చిన ముఖ్యమంత్రికి ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. వేద పండితులు ఆశీర్వచనం అందించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ... స్త్రీల ఆత్మగౌరవాన్ని చాటిచెప్పిన కలియుగ పార్వతీదేవిగా అమ్మవారిని భక్తులు కొలుస్తారు. అహింస, ఆత్మ త్యాగం, శాంతి, ధర్మ నిరతికి ప్రతిరూపం అమ్మవారు. దేశవ్యాప్తంగా ఆర్య వైశ్యులతో పాటు అన్ని వర్గాల ప్రజలు అమ్మవారిని కొలుస్తారు. ఆర్యవైశ్యుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు.

**దేవుని వరం వాసవీ మాత దర్శనం**

భగవంతుని ఆశీస్సులతో పెనుగొండ పాలకులైన కుసుమ శ్రేష్టి, కుసుమాంబ దంపతులకు శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి జన్మించింది. గుణవంతురాలైన వాసవిమాత సమాజం పట్ల ఎంతో బాధ్యతగా వ్యవహరించేవారు. రాజమహేంద్రవరాన్ని పాలించిన విష్ణువర్ధనుడు అనే రాజు వాసవీ అమ్మవారిని పెళ్లిచేసుకోవాలని భావించి ఆమె తల్లిదండ్రులను సంప్రదించారు. అమ్మవారు సహా 102 మంది గోత్రికులు ఈ పెళ్లికి నిరాకరించారు. ఆగ్రహించిన విష్ణువర్ధనుడు దుర్భాషలాడాడు. తన వల్ల హింస జరగకూడదని, శాంతిని కాపాడాలనే సదుద్దేశంతో అమ్మవారు సహా 102 మంది గోత్రికులు ఆత్మార్పణ చేశారు. అనంతరం, మహిషాసుర మర్ధిని ఆలయంలో అమ్మవారి రూపంలో వాసవి దేవి దర్శనమిచ్చారు. అప్పటినుంచి ఆర్యవైశ్యులు అమ్మను దేవతగా కొలుస్తున్నారు. దేశవ్యాప్తంగా వాసవిమాతకు ఆలయాలు ఉన్నాయి. ఆలయంలో 90 అడుగుల అమ్మవారి విగ్రహం ప్రతిష్టించారు. ఏడు అంతస్తుల గాలిగోపురం కట్టారు. ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేసేందుకు ముందుకొచ్చిన దాతలను నేను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని ముఖ్యమంత్రి అన్నారు.

**అమ్మవారి ఆశీస్సులతో అందిరికీ మంచి జరగాలి**

వైశ్యులు నీతి, నిజాయితీలతో వ్యాపారం చేస్తారు. సంపాదించిన డబ్బులో కొంత ప్రజాసేవకు వినియోగిస్తారు. ఒకప్పుడు చిరు వ్యాపారాలకే పరిమితమైన వైశ్యులు ఇప్పుడు పెద్ద వ్యాపారాలు చేస్తున్నారు. అమ్మవారి ఆశీస్సులతో అందరికీ మంచి జరుగుతుంది. దేశంలోనే తొలిసారిగా వాట్సాప్ గవర్నెన్స్ ప్రారంభించాము. 161 ప్రభుత్వ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చాము. ప్రజలంతా సుఖ, సంతోషాలతో ఉండాలన్నదే నా ధ్యేయం. స్వర్ణాంధ్ర విజన్ -2047 లక్ష్య సాధనలో ఆర్య వైశ్యులు కూడా భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగియగానే డీఎస్సీ నోటిఫికేషన్

**• మీడియాతో మంత్రి లోకేష్ చిట్ చాట్ • విద్యావ్యవస్థపై నిర్ణయాలు తీసుకునే సమయంలో పలు జాగ్రత్తలు**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : డీఎస్సీ నోటిఫికేషన్‌పై మంత్రి నారా లోకేష్ కీలక ప్రకటన చేశారు. శుక్రవారం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో లోకేష్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగియగానే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు తెలిపారు. మార్చిలో ప్రక్రియ ప్రారంభించి విద్యాసంవత్సరం ప్రారంభంలోనే టీచర్ల భర్తీ పూర్తి చేస్తామన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనూ, నవ్యాంధ్రలోనూ 80 శాతంపైగా టీచర్ల నియామకం చేసింది తెలుగుదేశం ప్రభుత్వమే అని చెప్పుకొచ్చారు. ఉపాధ్యాయ సంఘాలతో నిత్యం సంప్రదింపులు జరుపుతూ ప్రజాస్వామ్య స్వేచ్ఛ కల్పిస్తున్నామన్నారు. ప్రభుత్వం తీసుకునే ప్రతీ నిర్ణయంలోనూ టీచర్ల అభిప్రాయ సేకరణ ఉంటోందన్నారు. ప్రతీ శుక్రవారం కమిషనర్ ఉపాధ్యాయులకు వారి సమస్యలపై అందుబాటులో ఉంటున్నారని.. తాను కలుస్తున్నట్లు తెలిపారు. టీచర్ల బదిలీ పారదర్శకంగా ఉండేందుకు ట్రాన్స్ఫర్ యాక్ట్ తీసుకొస్తున్నామన్నారు. విద్యా వ్యవస్థ అంటే అనాలోచిత నిర్ణయాలు తీసుకునే వ్యవస్థ కాదని నిరూపిస్తున్నామని.. అందులో భాగస్వామ్యులైన వారందరితో చర్చించాకే నిర్ణయం తీసుకుంటూ ప్రజాస్వామ్య విలువలు చాటుతున్నామని మంత్రి వెల్లడించారు.

**వైసీపీ ఆందోళనలు విడ్డూరం**

జగన్ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు 3 వేలు కోట్లు పెట్టి దిగిపోయారని విమర్శించారు. మేము మా విడతగా రూ.800 కోట్లు చెల్లింపులు చేశాం. జగన్ పెట్టిన జగన్ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై వైసీపీ నేతలు ఆందోళనలు చేయటం విడ్డూరంగా ఉంది అని మండిపడ్డారు. జగన్ రైతులకు పెట్టిన ధాన్యం బకాయిలు, పెండింగ్ బిల్లులు, ఉద్యోగుల బకాయిలు అన్నీ తామే తీరుస్తున్నామన్నారు. అలాగే జగన్ పెట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు తీర్చేది కూడా తామే అని స్పష్టం చేశారు. విద్యా వ్యవస్థలో విద్యార్థులు, ఉపాధ్యాయుల వివరాలను వైసీపీ ప్రభుత్వం గందరగోళం చేసిందని వ్యాఖ్యలు చేశారు. విద్యార్థుల సంఖ్య ఖచ్చితత్వాన్ని తెలుసుకునేందుకు ఆపార్ కార్డ్ విధానం తెస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల డ్రాప్ ఔట్స్ నివారణకు ప్రత్యేక వ్యవస్థ తీసుకొస్తున్నామని మంత్రి పేర్కొన్నారు.

**నాయకల ఎదుగుదలకు కొత్త ప్రతిపాదన**

నాయకులు, పార్టీ శ్రేణులు ఎదుగుదల కోసం ఒకే పదవిలో మూడు సార్లు కంటే ఎక్కువ ఉండకూడదనే ప్రతిపాదన తెచ్చానన్నారు. దీనిపై విస్తృత చర్చ తర్వాత పార్టీ నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. గ్రామ స్థాయి నాయకుడు మండల స్థాయికి, మండలి స్థాయి వాళ్లు నియోజకవర్గ స్థాయికి, అక్కడి నుంచి జిల్లా స్థాయికి ఎదిగేందుకు ఈ విధానం ఉపయోగపడుతుందన్నారు. తెలుగుదేశం సంస్థాగత నిర్మాణం ఎంతో గొప్పదని చెప్పుకొచ్చారు. అధినేత మినహా ఈ విధానం తనతో సహా అందరికీ వర్తింప చేస్తేనే కొత్తతరం రాజకీయాల్లోకి వస్తుందన్నారు. 40 ఏళ్లుగా పార్టీ పటిష్ఠంగా పనిచేస్తోందంటే అందుకు కారణం ఎన్టీఆర్ వేసిన బలమైన పునాదే అని అన్నారు.

**లోకేష్ సీరియస్**

పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో పోలీసుల అత్యుత్సాహంపై నారా లోకేష్ అసహనం వ్యక్తం చేశారు. పార్టీ కార్యాలయంలో పోలీసులు ఎందుకు ఎక్కువ ఉన్నారంటూ మంత్రి సీరియస్ అయ్యారు. ఇంతమంది పోలీసులు ఎందుకు వచ్చారనే దానిపై అధికారులను ప్రశ్నించారు. పార్టీ కార్యాలయంలో జరిగే పొలిట్ బ్యూరో సమావేశానికి ఇంతమంది పోలీసులు అవసరమా అని అధికారులను అడిగారు. బందోబస్తు పేరుతో పార్టీ కార్యాలయానికి వచ్చే కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేయొద్దని స్పష్టం చేశారు. పార్టీ కేంద్ర కార్యాలయానికి ప్రతిరోజు కార్యకర్తలు వస్తారు కాబట్టి, వారి వారి సమస్యలు చెప్పుకునేందుకు వచ్చే కార్యకర్తలను పోలీసులు ఇబ్బంది పెట్ట వద్దంటూ హితువు పలికారు. మా పార్టీకి కార్యకర్తలే బలం... కార్యకర్తలు సమస్యలపై వచ్చినప్పుడు పోలీసులు హడావుడితో వారిని ఇబ్బంది పెట్టొద్దు అని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు.

# ఖాకీ వదిలేయడం కష్టమే




**• భావోద్వేగానికి గురైన ద్వారకా తిరుమల రావు**
**• 35 ఏళ్ల సుదీర్ఘ ఐపీఎస్ ప్రయాణం సంతృప్తికరంగానే ముగిసిందన్నారు**
**• సీనియర్ ఐపీఎస్‌లు, ఉన్నతాధికారుల వీడ్కోలు**

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఇకపై పోలీసు యూనిఫామ్ వేసుకునే అవకాశం ఉండదని ఊహించడం కష్టంగా ఉందని డీజీపీ ద్వారకా తిరుమల రావు తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. ఆంధ్రప్రదేశ్ డిజీపీ ద్వారకా తిరుమలరావు పదవీ కాలం శుక్రవారంతో ముగిసింది. పోలీసు ఉన్నతాధికారులు, సిబ్బంది ద్వారకా తిరుమలరావుకు ఘనంగా వీడ్కోలు పలికారు. ఆయన పదవీ విమరమణ వీడ్కోలు పరేడ్ను శుక్రవారం మంగళగిరిలోని ఆరో బెటాలియన్ గ్రౌండ్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ లోని ఐపీఎస్ అధికారులందరూ హాజరయ్యారు. ఈ సందర్భంగా ద్వారకా తిరుమలరావు మాట్లాడుతూ భావోద్వాగానికి గురయ్యారు. తన జీవితంలో ఇవి ఉద్విగ్న భరిత క్షణాలుగా ఆయన పేర్కొన్నారు. తన పోలీసు డ్రాస్ గురించి, దానికి ఆయనకు ఉన్న అనుంబంధం గురించి చెబుతూ.. ఎమోషన్కు గురయ్యారు. తన 35 ఏళ్ల ఐపీఎస్ ప్రయాణం నేటితో ముగుస్తుందన్నారు. ఈ ప్రయాణంలో ఎన్నో జ్ఞాపకాలు తన మైండ్లో మెదులుతున్నాయన్నారు. దశాబ్దాలుగా తన శరీరాన్ని అంటుకొని ఉన్న పోలీసు యూనిఫామ్ ఇక రేపటి నుంచి లేదు కదా అనే ఆలోచనలు ఇబ్బంది పెడుతున్నాయన్నారు. ఇది చాలా ప్రత్యేకమైన ఎమోషన్ అన్నారు. ఇది బాధ అని అనను.. అలా అని సంతోషమూ అని అనను.. కానీ ఇదొక ప్రత్యేకమైన ఎమోషన్ అని అన్నారు. ఖచ్చింతగా తన 35ఏళ్ల సుదీర్ఘ ఐపీఎస్ ప్రయాణం సంతృప్తికరంగానే ముగిసిందన్నారు. ఈ సందర్భంగా కొందరి అధికారులను గుర్తు చేసుకున్నారు. వారిలో తమ ముస్సోరి అకాడమీ డైరెక్టర్, సత్య నాదెళ్ల తండ్రి యుగంధర్ ఐఏఎస్ను ప్రత్యేకంగా గుర్తు చేసుకుంటున్నట్లు చెప్పారు. తన ట్రైనర్ ఎస్పీ చంద్రశేఖర్రెడ్డి, ఎస్ఐ రాజశేఖరరెడ్డి, హెడ్ కానిస్టేబుల్ నాగరాజుల గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. వీరిని ఎప్పటికీ మరిచి పోలేనని అన్నారు. ఈ సందర్భంగా తన తల్లిదండ్రులు లక్ష్మినారాయణ, మహంకాళమ్మలను గుర్తు చేసుకున్నారు. తనకు విద్యా బుద్ధులు నేర్పిన తన ఉపాధ్యాయులను స్మరించుకున్నారు. తన భార్య డాక్టర్ పావని గురించి ప్రత్యేకంగా స్మరించుకుంటూ కన్నీళ్లు పెట్టుకున్నారు. తాను సర్వీసులో చేరిన నాటి నుంచి అనేక సవాళ్లను ఎదుర్కొని విధులు నిర్వర్తించానని తెలిపారు. సంప్రదాయ పోలీసింగ్ నుంచి సాంకేతిక పోలీసింగ్ వైపు పోలీసు రంగం మారిందన్నారు. ప్రభుత్వాల సహకారంతోనే తన హయాంలో పోలీసు వ్యవస్థను బలోపేతం చేశానన్నారు. తనకు సహకరించిన ప్రతి పోలీసు అధికారి, పోలీసు సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. నూతన డీజీపీ హరీష్ కుమార్ గుప్తా మాట్లాడుతూ పోలీసు శాఖపై ద్వారకా తిరుమలరావు చెరగని, ప్రత్యేక ముద్ర వేశారని, ప్రజల కోసం, ప్రజల భద్రత కోసం అనేక సంస్కరణలు తీసుకొచ్చారని అన్నారు. రాష్ట్ర డీజీపీగా తన శక్తి మేర కృషి చేస్తానని, సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు పెట్టే వారిపై కఠినంగా వ్యవహరిస్తానని హెచ్చరించారు.

# బీసీ రిజర్వేషన్ల పునరుద్ధరణ




**• ఈ ఏడాదే తల్లికి వందనం • అన్నదాత-సుఖీభవకు 3 విడతల్లో రూ.20 వేలు • జిల్లాల పునర్విభజనపై చర్చ • రాష్ట్రానికి ఆరున్నర లక్షల కోట్ల పెట్టుబడులు • ప్రజల్లోకి ఈ విషయాన్ని తీసుకెళ్లటంలో మంత్రులు, ఎమ్మెల్యేలు విఫలం • ఈ ఏడాది మహానాడు కడపలో నిర్వాహించాలని నిర్ణయం • పొలిట్‌బ్యూరో సమావేశంలో చంద్రబాబు**

అమరావతి : వైఎస్సార్సీపీ హయాంలో స్థానిక సంస్థల్లో తగ్గిన బీసీ కోటా రిజర్వేషన్ పునరుద్ధరించేలా చట్టపరమైన అంశాలు పరిశీలించాలని ముఖ్యమంత్రి, తెలుగుదేశం అధినేత చంద్రబాబు నేతలకు సూచించారు. చంద్రబాబు అధ్యక్షతన కొనసాగుతున్న పొలిట్ బ్యూరో సమావేశంలో జిల్లాల పునర్విభజనపై చర్చించారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో జరిగిన పొరపాట్లను సరిదిద్దాలని నిర్ణయించారు.

ఈసారి తెలుగుదేశం మహానాడు కడపలో నిర్వహించాలని చర్చ జరిగింది. మహానాడు తర్వాత పార్టీ రాష్ట్ర, కేంద్ర స్థాయి కమిటీలు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. జగన్ ప్రభుత్వ నిర్వాకం వల్ల ఎఫ్ఆర్‌బీఎం లిమిట్ సున్నా అయిందని చంద్రబాబు విమర్శించారు. గత ఎనిమిది నెలల్లో రాష్ట్రానికి ఆరున్నర లక్షల కోట్లు పెట్టుబడులు వచ్చినా, ప్రజల్లోకి ఈ విషయాన్ని తీసుకెళ్లటంలో మంత్రులు, ఎమ్మెల్యేలు విఫలమవుతున్నారని సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. 2014-19 మధ్య జరిగిన తప్పిదాలు పునరావృతం కాకూడదని తేల్చిచెప్పారు. తల్లికి వందనం, అన్నదాత-సుఖీభవ పథకాలు ఈ ఏడాదే ప్రారంభించాలని సీఎం స్పష్టం చేశారు. అన్నదాత సుఖీభవకి కేంద్రం 6 వేల రూపాయలు ఇచ్చినా మిగిలిన 14 వేలు రాష్ట్ర ప్రభుత్వమే భరించి 3 విడతల్లో 20 వేలు చెల్లిద్దామని చెప్పారు. రాష్ట్ర ఆదాయం పెంచే మార్గాలు అన్వేషిస్తున్నట్లు చంద్రబాబు తెలిపారు.

బనకచర్ల ప్రాజెక్టు నిధులు పీపీపీ మోడల్లో రాష్ట్ర ప్రభుత్వం 50 శాతం, కాంట్రాక్టర్లు 50 శాతం పెట్టుకునేలా ప్రణాళికలు చేద్దామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెట్టుకునే 50 శాతం నిధుల్లో సగమైనా కేంద్రాన్ని అడగాలని ముఖ్యమంత్రి నేతలతో చెప్పారు. తొలిసారి గెలిచిన, కొత్తగా వచ్చిన నేతలు మరింత చిత్తశుద్ధితో పని చేయాలి. రాత్రికి రాత అన్నీ జరిగిపోతాయని మనం చెప్పట్లేదు. గాడి తప్పిన వ్యవస్థలను సరిదిద్దుతున్నాం. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత 16,347 టీచర్ పోస్టులకు డీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తున్నాం. ప్రభుత్వం అమలు చేసిన పథకాలు, రాష్ట్రానికి వస్తున్న పెట్టుబడులు తదితర అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి అని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

ఈ ఏడాది కడపలో నిర్వహించాలని ఆ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ మహానాడు కార్యక్రమం అనంతరం కేంద్ర, రాష్ట్ర స్థాయి కమిటీలు ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. వైసీపీ హయాంలో స్థానిక సంస్థల్లో తగ్గిన బీసీ కోటా రిజర్వేషన్లు పునరుద్ధరించేందుకు చట్టపరమైన అంశాలు పరిశీలించాలని ఈ సమావేశంలో పాల్గొన్న సభ్యులకు సీఎం చంద్రబాబు సూచించారు. అలాగే జిల్లాల పునర్విభజనపై సైతం కీలక చర్చ జరిగింది. వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన జిల్లాల పునర్విభజనకు సంబంధించిన పొరపాట్లను సరిదిద్దాలని పలువురు నేతలు సీఎం చంద్రబాబుకు సూచించారు. అందుకు ఆయన సానుకూలంగా స్పందించారు.

## పటిష్టంగా రథసప్తమి ఏర్పాట్లు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వైకుంఠ ఏకాదశి ఘటనల నేపథ్యంలో రథసప్తమి ఏర్పాట్లపై టిటిడి అప్రమత్తమైంది ఈ మేరకు ఈరోజు ప్రత్యేకంగా టిటిడి పాలకమండలి సమావేశం అయింది. ఈ సందర్భంగా రథసప్తమి నాడు చేపట్టబోయే ఏర్పాట్లపై టిటిడి ఛైర్మన్ బి.ఆర్ నాయుడు వివరాలు వెల్లడించారు. రథసప్తమికి పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఏడు వాహనాలపై రథసప్తమి నాడు స్వామివారు భక్తులకు దర్శనం ఇస్తారని దీంతో పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నట్టు భావిస్తున్నామన్నారు. 2 నుండి 3 లక్షల మంది భక్తులు తిరుమలకు వస్తారని అంచనా వేస్తున్నట్టుతెలిపారు. తిరుపతిలో జనవరి 8న దురదృష్ట ఘటనను దృష్టిలో పెట్టుకొని, రథసప్తమి నాడు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పగడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. రద్దీని దృష్టిలో ఉంచుకొని రథసప్తమి నాడు అన్ని ఆర్జిత సేవలు, ప్రత్యేక దర్శనాలు, సిఫార్సు లేఖలపై విఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేసినట్లు ఛైర్మన్ తెలిపారు. ఫిబ్రవరి 3 నుండి 5వ తేదీ వరకు తిరుపతిలో సర్వదర్శన టోకన్లు జారీ నిలిపి వేస్తున్నట్లు ప్రకటించారు. 1250 మంది పోలీసులు, 1000 మంది ఇతర సిబ్బందితో రథసప్తమికి భద్రత కల్పిస్తున్నట్టు తెలిపారు. భక్తుల మధ్య తోపులాట్లకు తావులేకుండా ఆక్టోపస్, ఎన్.డి.ఆర్.ఎఫ్. ఏపిఎస్పీ అగ్నిమాపక దళాల ద్వారా నియంత్రణ చేపడతామన్నారు. వాహనసేవలను తిలకించేందుకు గ్యాలరీల్లో వేచిఉండే భక్తులకు నిర్విరామంగా అన్నపానీయాలు పంపిణీ చేస్తామన్నారు. 8 లక్షల లడ్డూలను పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకున్నామని చెప్పారు.

## సాక్షులు చనిపోతున్నారు : వైఎస్ సునీత



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : న్యాయం చేయాలని.. కేసు విచారణ పూర్తి చేయాలని కోర్టుల్ని వేడుకోవాల్సిన పరిస్థితి ప్రస్తుతం కనిపిస్తోంది. తన తండ్రిని అత్యంత ఘోరంగా చంపేసిన వారు హాయిగా బయట తిరుగుతున్నారని ప్రస్తుతం ఆ కేసుపై విచారణ కూడా జరగడం లేదని .. వైఎస్ వివేకా కుమార్తె సునీత ఆవేదన చెందుతున్నారు. తాజాగా ఆమె తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ట్రయల్ ప్రారంభం కాకుండా చేస్తున్నారని.. ఆరు నెలల్లో ట్రయల్ మొత్తం పూర్తిచేసేలా నాంపల్లి సీబీఐ కోర్టుకు ఆదేశాలు జారీచేయాలని పిటిషషన్‌లో కోరారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఈ కేసు హైదరాబాద్ సీబీఐ కోర్టుకు బదిలీ అయి రెండేళ్లు దాటినా ఇంకా కేసు ట్రయల్ ప్రాథమిక దశలోనే ఉందని పిటిషన్‌లో కలిపారు. సీబీఐ సమర్పించిన డిస్కుల్లో 13 లక్షల ఫైల్స్ ఉండగా ఇప్పటివరకు 13,717 ఫైల్స్ మాత్రమే ఓపెన్ చేశారన్నారు. రోజుకు 500 ఫైల్స్ చొప్పున ఓపెన్ చేసుకుంటే పోతే మరో ఏడేళ్లయినా ట్రయల్ ప్రారంభం కాదని ఆమె పిటిషన్‌లో పేర్కొన్నారు. సునీత పిటిషన్‌లో కీలక విషయాలను పేర్కొన్నారు. సాక్షులు వరుసగా చనిపోతున్నారని గుర్తు చేశారు. సాక్షి వైఎస్ అభిషేక్‌రెడ్డి తాజాగా మరణించారని తెలిపారు. ట్రయల్ ప్రారంభం కాకపోతే ఇబ్బందులు వస్తాయన్నారు. ఈ పిటిషన్‌పై కోర్టు ఫిబ్రవరి నాలుగో తేదీన విచారణ జరపనున్నారు. వైఎస్ వివేకా కేసును కూడా జగన్ అక్రమాస్తుల కేసు తరహాలో కోల్డ్ స్టోరేజీలో పెట్టించడానికి న్యాయపరంగా ఉన్న అన్ని అవకాశాలను నిందితులు వాడుకుంటున్నారన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయని తెలిపారు.

## ఏపీ డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన హరీష్ కుమార్ గుప్తా



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : అనంతరం మీడియాతో మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించిన శ్రీ గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి అడుగుజాడల్లో నడుచుకుం టూ విజన్ 2047 కోసం పోలీస్ శాఖ సహకరిస్తుంది అని అన్నారు. కెమెరాలను పెంచి, నేరపూరిత ప్రదేశాల్లో నేరస్తులను గుర్తించి శిక్షపడేలా చర్యలు తీసుకోనున్నారు. సాయంతో ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. విభాగాన్ని బలోపేతం చేస్తాం అని అన్నారు. సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో, సైబర్ సెక్యూరిటీ బలోపేతం చేసి, సైబర్ నేరాలను తగ్గించేందుకు ప్రత్యేక దృష్టి పెడతాం అని అన్నారు. కోసం 600 మంది అవసరం, వారికి లో ప్రత్యేక శిక్షణ ఇచ్చి సైబర్ నేరాలను తగ్గించేందుకు కృషి చేస్తాం అని అన్నారు. ప్రతీ జిల్లాకు ఒక సైబర్ సెక్యురిటి పోలిస్ స్టేషన్ ను ఏర్పాటు చేస్తాం అని అన్నారు. సోషల్ మీడియా కేసులు సైబర్ క్రైమ్ నియంత్రణపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. పోలీస్ వెల్ఫేర్ కోసం ప్రత్యేకంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.పోలిస్ శాఖ లో ప్రమోషన్స్ వేగంగా వచ్చే విదం గా కృషి అని చెప్పారు . పోలీసుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపి, వారికి మెరుగైన ఆరోగ్య సేవలు మీద దృష్టి పెడతాం అని చెప్పారు. పోలీస్ అకాడమీ గ్రేహౌండ్స్ స్థలాన్ని ప్రభుత్వం కేటాయించినందున, పనులు త్వరగా పూర్తి చేస్తాం అని అన్నారు. గ్రేహౌండ్స్ బలోపేతం చేస్తాం అని అన్నారు. ్రా 100 సేవలు ఇప్పటికే బాగా పని చేస్తున్నప్పటికీ, మరింత సమర్థవంతంగా మార్చనున్నట్లు తెలిపారు. ఇప్పటికే బాగుంది కానీ, మరింత సమర్థవంతంగా నేర విచారణ వేగవంతం చేయడానికి అభివృద్ధి చేస్తామని డిజిపి చెప్పారు. డిజిపి హరీష్ కుమార్ గుప్తా కన్విక్షన్ బేస్డ్ పోలీసింగ్ పై దృష్టి పెట్టాలని ప్రకటించడం పోలీసు వ్యవస్థను మరింత సమర్థవంతంగా మార్చే కీలక నిర్ణయంగా చెప్పారు. ఈ ప్రణాళికలు పూర్తిస్థాయిలో అమలైతే, రాష్ట్రంలో నేరాల నియంత్రణ, పోలీస్ శాఖ ప్రగతి, మరియు ప్రజలకు మెరుగైన భద్రత కల్పించడానికి వీలు పడుతుంది అని డిజిపి అన్నారు.

## కుర్చీ మడతపెట్టి అంటూ ఐఏఎస్ స్టెప్పులు



యువ ఐఏఎస్‌లు.. ఎప్పుడు ఫైళ్లు.. పనుల్లో బిజీబిజీగా గడువు తుంటారు.. అది కూడా ఏజెన్సీ ప్రాంతం అయితే.. గిరిజనుల సమస్యలు విని వారి కష్టాలు తీర్చేందుకు తనకు ఇచ్చిన బాధ్యత పట్ల శ్రమిస్తూ ఉంటారు.. కానీ.. ఇప్పుడు ఆ ఐఏఎస్‌లు ఆడి పాడుతున్నారు.. గిరిజనులతో సాంప్రదాయ నృత్యాలే కాదు.. ఏకంగా సినీ పాటలకు ఇరగదీస్తూ స్టెప్పులు వేస్తున్నారు.. ఆ కుర్చీని మడత పెట్టి అంటూ.. ఓ యువ ఐఏఎస్ స్టెప్పులకు అందరూ ఫిదా అయ్యారు.. : కుర్చీ మడతపెట్టి అంటూ ఐఏఎస్ స్టెప్పులు.. కార్నివాల్‌లో క్రేజీ సందడిఅరకులో అట్టహాసంగా చలి ఉత్సవాలు అరకుః అరకు లోయలో సందడే సందడి.. చలి ఉత్సవాలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి.. తొలిరోజు ఉదయం 5కే రన్ తో ప్రారంభమై.. ఆ తర్వాత డోలు వాయించి లాంఛనంగా ప్రారంభమయ్యాయి.. ఒకవైపు గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించే ప్రదర్శనలు.. మరోవైపు అడ్వెంచర్ టూరిజంలో భాగమైన హాట్ ఎయిర్ బెలూన్, పారా గ్లైడింగ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఇక హెలిజాయ్ రైడ్‌కు సందర్శకులు క్యూ కట్టారు.ఇదిలా ఉంటే.. తొలిరోజు సాయంత్రం గిరిజన కళాకారుల కార్నివాల్ కలర్ ఫుల్‌గా సాగింది. గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించేలా సాంప్రదాయ నృత్యాలు, వాయిద్యాలతో కళాకారులు కార్నివాల్ చేశారు. కారనివాల్‌ను జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, ఐటిడిఏ పిఓ అభిషేక్ ప్రారంభించారు. తమిళనాడు, మణిపూర్, ఒరిస్సా, ఛత్తీస్‌గఢ్, నాగాలాండ్ రాష్ట్రాలకు చెందిన సుమారు 18 గిరిజన సాంప్రదాయ నృత్య ప్రదర్శనలు చేశారు. మ్యూజియం నుంచి ప్రధాన వేదిక వరకు ప్రదర్శనలు నిర్వహించారు. కొయ్యబూర నృత్యం, కొమ్ము డాన్సులు ఆకట్టుకున్నాయి.డ్యాన్సులతో సందడే సందడి..కార్నివాల్ సందర్భంగా యువ ఐఏఎస్‌లు సందడి చేశారు. కళాకారులతో కలిసి కలెక్టర్ దినేష్ కుమార్, ఐటిడిఏ పిఓ అభిషేక్, సబ్ కలెక్టర్, జాయింట్ కలెక్టర్ సాంప్రదాయ నృత్యాల్లో పాల్గొన్నారు. పి ఓ అభిషేక్, సబ్ కలెక్టర్ సౌర్య మాన్ పటేల్ డోలు వాయించి ఉత్సాహం పెంచారు. ఇక ఐటీడీఏ పీవో అభిషేక్ అయితే.. మరో అడుగు ముందుకేసారు.

అత్యంత పవిత్రమైన మౌని అమావాస్య రోజు భక్తిశ్రద్ధలతో పుణ్యస్థానాలు ఆచరిద్దామని మహా కుంభమేళాకు అయా రాష్ట్రాల నుంచి విచ్చేసిన కొందరు భక్తులు దురదృష్టవశాత్తు,అన్యాహంగా జరిగిన తొక్కిసలాటకు బలవ్వడం అత్యంత బాధాకరమైన,దిగ్భ్రాంతి కలిగించే విషయం.దీంతో గత కొద్ది రోజులుగా అశేష జనవాహినితో జనసంద్రమైన ప్రయాగ్ రాజ్ మహాకుంభమేళా స్నాన ఘట్టంలో భక్తకోటి శరణఘోషకు బదులు మరణమృదంగం ధ్వనించడం ఎంతైనా కదు విషాదం.దీంతో మహాకుంభమేళాలో స్నానం ఆచరించి తమ జీవితాలను ధన్యం చేసుకోవాలని విచ్చేసిన భక్తులకు భరించలేని గుండె కోతను మిగిల్చిన ఈ దారుణ సంఘటనకు గల ప్రదాన కారణాలను ఒక్కసారి విశ్లేషించాల్సి వస్తే ఒక వైపు నిర్వహణ లోపాలు మరోవైపు వీఐపీల స్నానాల మీదే అధికారులు ద్యాస పెట్టి,వాటిపైనే వారి దృష్టిని కేంద్రికరించడం తద్వారా పటిష్ట భద్రతను గాలికోదిలేయడం మూలాన ఈ తొక్కిసలాట జరిగి ఈ పెను ఉపద్రవం సంభవించింది అనే మాట అక్షర సత్యం. దీంతో కోట్లాది మంది అశేష భక్తులు విచ్చేసే మహాకుంభమేళా వంటి అత్యంత పవిత్రమైన పుణ్యస్థలాల వద్ద వీఐపీ సంస్కృతి,వారికి హారతులు పట్టడం వంటి చర్యలను కాస్త పక్కకు పెట్టి సాధారణ భక్తులను పట్టించుకుంటే ఇలాంటి గుండెల్ని పిండి చేసే రక్తపాతం,నరమేధం సంభవించవు అని పలువురి నుంచి తీవ్ర విమర్శలు వస్తున్న నేపథ్యంలో ఇప్పటికైనా కేంద్రప్రభుత్వ పెద్దలు ఈ విషయంపై దృష్టి సారించి సామాన్య భక్తుల ప్రాణరక్షణకు కట్టుదిట్టమైన రక్షణ,భద్రత వ్యవస్థను ఏర్పాటు చేయాల్సిన గురుతర బాధ్యత వారి భుజస్కందాలపై ఎంతైనా వుంది.మంగళవారం అర్ధరాత్రి దాటాక 1. 20 గంటల ప్రాంతంలో త్రివేణి సంగమ స్థలి సమీపంలో జరిగిన తొక్కిసలాటలో 30 మంది భక్తులు ప్రాణాలు కోల్పోవడం,60 మంది గాయపడటంతో చేసేదేమిలేక అక్కడి అధికారులు పుణ్యస్థానాల క్రతువును మధ్యాహ్నం దాకా ఆపేశారు అంటే పరిస్థితి ఎంతటి

## కుంభమేళాలో మృత్యుఘోష!

దయనీయ స్థితికి నెట్టివేయబడిందో మనం ఇట్టే ఊహించవచ్చు.మృత్యుల్లో కర్ణాటక,అస్సాం,గుజరాత్ నుంచి వచ్చిన భక్తులు ఉండటం,మిగతా 36 మంది గాయాలైన భక్తులకు చికిత్స కొనసాగుతుండటం అత్యంత ఆందోళనకరమైన విషయం.అన్నింటికి మించి తెల్లవారుజామున మూడు గంటలకు బ్రహ్మ ముహూర్తంలో స్నానాలు చేయడానికి లక్షలాది మంది భక్తులు త్రివేణి సంగమ స్థలిలోని సంగమ్ నోస్ ఘాట్ వద్ద కూర్చొని వేచి చూస్తుండగా ఒంటిగంట దాటాక బ్యారీకేడ్లకు అటువైపుగా వున్న భక్తుల కిట కిట ఎక్కువ కావడం,కిక్కిరిసిపోవడంతో ఇటువైపు ఒక్కసారిగా దూకడం,ఎక్కి వస్తున్న, నెడుతున్న జనం దాటికి బ్యారీకేడ్లు విరిగిపోయాయి.దీంతో అక్కడ కూర్చున్న వారిపై పక్కనున్న వాళ్ళు పడటంతో కిందనున్న భక్తులు ఊపిరాడక మరణించడం,అప్పటికే అక్కడ వున్న పోలీసులు తక్షణమే అప్రమత్తమై పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నించినా కోట్లాది మంది జనం అక్కడ ఉండటంతో అది సాధ్యపడకపోవడమే ఈ పెను దుస్సంఘటన జరుగడానికి కారణభూతమైంది.

ఏదిఏమైన కోట్లాది మంది అశేష జనవాహిని కలిసే చోట,అత్యంత పవిత్రమైన స్థలాల దగ్గర ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువ ఉంటుంది కాబట్టి కాస్తంతా రద్దీ తగ్గిన తర్వాత భక్తులు అలాంటి పవిత్రమైన,ఆధ్యాత్మికత అడుగడుగునా ఉట్టిపడే స్థలాలను కుటుంబంతో సహా సందర్శించడానికి వెళితే బాగుంటుంది.ఎందుకంటే మన విలువైన ప్రాణాలకు మించినది మరొకటి ఏది ఉండదు.అంతేకాదు పలానా టైం లోనే మీరు అయా మహాకుంభమేళాలో స్నానం ఆచరించాలని ఎవ్వరూ కూడా చెప్పరు.కాబట్టి ఇకనైనా భక్తులు తమ ప్రాణాలను పణంగా పెట్టి కోట్లాది మంది కిక్కిరిసిపోయే పవిత్ర స్థలాలకు వెళ్లి తమ ప్రాణాలను అనంతవాయువుల్లో కలిసి పోయేల చేసుకునే కన్నా ' నిదానమే ప్రదానం ' అనే నీతి సూత్రానికి కట్టుబడి కాస్తంతా రద్దీ తగ్గిన తర్వాత ఇలాంటి మహిమాన్వితమైన స్థలాలను సందర్శిస్తే మనకు ఎలాంటి ప్రాణ గండం కానీ,అత్యంత క్లిష్ట పరిస్థితులు కానీ తలేత్తవు.ఏమైనా ఇలాంటి కడు బాధాకరమైన సంఘటనలు జరిగినప్పుడు చింతించే కన్నా,శోకించే కన్నా,సానుభూతి చూపేకన్నా ఇలాంటి హృదయాల్ని తీవ్ర స్థాయిలో కలిచివేసే సంఘటనలు మరోసారి జరుగకుండా కేంద్రప్రభుత్వ అధికారులు గాని, పోలీస్ డిపార్ట్మెంట్ వారు గాని ప్రత్యేక శ్రద్ధ వహించాల్సిన గురుతర బాధ్యత వారి భుజస్కందాలపై ఎంతైనా వుంది.జైహింద్! మేరా భారత్ మహాన్!

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.




# ఇస్రో వందో విజయ భారతం

- పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో సాంకేతిక ఉద్యమం
- యావత్ ప్రపంచానికి పాఠం చెబుతుంది ఇస్రో...!
- అహర్నిశలు గెలుపోటములకు అతీతంగా ప్రయోగాల యుద్ధం
- అసాధారణ విజయాలతో పెరిగిన అంతరిక్ష ప్రయోగాల జోరు
- అగ్రరాజ్యాలకు దీటుగా ఎదిగితేనే అభివృద్ధి పధాన మనదేశం

ఫిజిక్స్ అరుణ్ కుమార్
9394749536

A proud mile stone for Indias Space Journey అంటూ ఇస్రో సోషల్ మీడియా ద్వారా తన అధికారిక ఎక్స్ ఖాతాలో చేసిన పోస్ట్ తో సెంచరీ కొట్టేశాం స్పేస్ మైదానంలో మనమంతా కలిసి...!తన సెంచరీలతో సెంచరీ కొట్టి ప్రపంచానికి క్రికెట్ అను మానవత్వపు మతాన్ని కానుకగా ఇచ్చిన భారతరత్న సచిన్ పుట్టిన గడ్డ సాక్షిగా నాదేశం పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో సాంకేతిక ఉద్యమం చేస్తుంది విను వీధుల్లో.మేక్ ఇన్ ఇండియా స్ఫూర్తితో విజయాల పంటను పండిస్తుంది..!ఆవిఫలమైనా ప్రతీసారి... ఆకలి చావులు ఆపలేని దేశానికి అంతరిక్ష ప్రయోగాలు అవసరమా?అంటూ దశాబ్దాలుగా ఎగతాళి చేస్తూనే వున్నారు..! పేదరికం, నిరక్షరాస్యత,నిరుద్యోగం వంటి ఎన్నో సమస్యలను స్వాతంత్ర్య భారతం నుంచి తరిమేయ్యలేని వారికి జాబిల్లిపై విక్రమ్ జాడ అవసరమా?అంటూ వెనక్కి లాగుతూనే వున్నారు..? అయినా...బాధను దిగమింగి బాధ్యతగా ఫనిచేస్తూ..విఖ్యాత భారతీయ శాస్త్రవేత్తలు విక్రమ్ సారాభాయ్,హెూం జహాంగీర్ బాబా, అబ్దుల్ కలాం వంటి ఎంతోమంది మహానుభావుల స్ఫూర్తితో శాస్త్ర సాంకేతిక రంగాల్లో మనం అగ్రరాజ్యాలకు దీటుగా ఎదిగితేనే మనదేశం అభివృద్ధి చెందిన దేశంగా మారగలం అని నమ్మి ఇస్రో శాస్త్రవేత్తలు, ఇంజనీర్లు,తదితర సిబ్బంది అహర్నిశలు గెలుపోటములకు అతీతంగా ప్రయోగాల యుద్ధంచేస్తూనే వున్నారు.. మనదేశాన్ని గెలిపించడానికి..!ఇప్పుడు ఇండియాకే కాదు.. యావత్ ప్రపంచానికి పాఠం చెబుతుంది ఇస్రో...! “ఆగని ప్రయత్నాల పరంపరే అంతరిక్షపు హద్దులను చెరిపేస్తుందని..! అలుపెరగని కఠోర శ్రమతో కూడిన ఆత్మవిశ్వాసపు శోభకు అనంత విశ్వం తలొంచుతుందని..!!” స్పేస్ డాకింగ్ ఎక్స్ పెరిమెంట్ మరియు ఎన్ వీ యస్-02 ప్రయోగాల ఘన విజయాలతో ఇస్రో అగ్రరాజ్యాలకు దీటుగా మనసత్తాను చాటింది.భవిష్యత్లో స్పేస్ స్టేషన్, చంద్రయాన్-4, శుక్రయాన్,గగనయాన్ తదితర ప్రాజెక్టుల విజయానికి నాంది పలికింది.

డిసెంబర్ 30,2024 న చేపట్టిన స్పేడెక్స్ ప్రయోగం దిశల వారిగా మన శాస్త్రవేత్తలు విజయవంతం చేశారు.కీలకమైన ఎస్ డీ ఎక్స్ 01(ఛేజర్) మరియు ఎస్ డీ ఎక్స్ 02(టార్గెట్) ఉపగ్రహాలను అంతరిక్షంలో అనుసంధానం చేసే దశను మనం దాటేశాం.ఈ డాకింగ్ ప్రక్రియ కోసం సెన్సర్ల సాయంతో మూడుసార్లు ప్రయత్నించి, పరిస్థితులు అనుకూలించక చివర్లో విరమించుకోవాల్సి వచ్చింది.వృత్తాకార కక్ష్యలో భూమి చుట్టూ గంటకు వేల కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తున్న ఉపగ్రహాలను వాటి వేగాన్ని నియంత్రిస్తూ, బాగా తగ్గించి, చివరికి 3 మీటర్ల దూరం వచ్చాక చాలా జాగ్రత్తగా డాకింగ్ ప్రక్రియ చేసి ఒకే యూనిట్ గా మార్చడం చాలా చాలా కష్టం.అయినా మన శాస్త్రవేత్తలు తొలి ప్రయోగంతోనే దాన్ని సాధించి నవ చరిత్ర సృష్టించారు.ఇప్పుడు అనుసంధానమైన శాటిలైట్ ల మధ్య విద్యుత్ ప్రసారం చేసి స్పేస్ లో ఉపగ్రహాల మధ్య సర్వీసింగ్ ను పరిశీలిస్తారు.ప్రయోగాలు పూర్తయ్యాక అన్ డాకింగ్ ప్రక్రియను కొనసాగిస్తారు.ఈ రెండు ఉపగ్రహాలు రెండు సంవత్సరాల పాటు మనకు సేవలు అందించనున్నాయి.ఈ అసాధారణ విజయంతో మన అంతరిక్ష ప్రయోగాల జోరు ప్రపంచ పత్రికల్లో ప్రముఖ వార్త అయ్యింది.ఇదే సందర్భంలో మన కేంద్ర ప్రభుత్వం 3,984 కోట్లతో శ్రీహరికోట లో మూడో లాంచ్ ప్యాడ్ నిర్మించాలని తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకం.ఇప్పటికే విదేశీ ఉపగ్రహాలను రోదసీ లోకి విజయవంతంగా ప్రవేశ పెడుతూ అంతరిక్ష వ్యాపారంలో దూసుకుపోతున్న మనం త్వరలోనే ఇంకా మెరుగైన ప్రయోగ ఫలితాలతో దేశ ఆర్థిక వ్యవస్థలో కీలకంగా ఇస్రో వుంటుందని మనం గట్టిగా చెప్పవచ్చు.

జనవరి 29,2025న శ్రీహరికోటలోని షార్ నుంచి జీ ఎస్ ఎల్ వీ-ఎఫ్ 15 వాహక నౌక ద్వారా చేసిన ఇస్రో వందో ప్రయోగం విజయవంతం కావడంతో మరో మైలురాయి దాటినట్టైంది.2250 కిలోల బరువున్న ఈ ఉపగ్రహం స్వదేశీ నావిగేషన్ ఉపగ్రహ వ్యవస్థ.వ్యవసాయంలో సాంకేతికత,విమానాల నిర్వహణ, మొబైల్ పరికరాల్లో లోకేషన్ వంటి వాటిలో పది సంవత్సరాలు ఈ వ్యవస్థ మనకు సేవలు అందిస్తుంది.మనదేశం సరిహద్దుల ఆవల 1500కిమీ పరిధి వరకు ఇది పనిచేస్తుంది.

1962 లో %INCOSPAR% గా ఆరంభమై 1969 లో ఇస్రో గా రూపాంతరం చెంది 1975 ఏప్రిల్ 19న ఆర్యభట్టగా స్పేస్ యుద్ధంలో అడుగేశాం.నేడు 548 ఉపగ్రహాలను అంతరిక్షంలోకి ప్రవేశపెట్టాం.రాబోయే ఐదేళ్ళలో రెండు వందల ప్రయోగాల మార్కును అందుకుంటామని ఇస్రో చైర్మన్ వి.నారాయణన్ చేసిన ప్రకటనతో మన టార్గెట్ ను నిర్దేశించుకున్నాం. ఎక్కడ మొదలుపెట్టాం మనం...! సైకిల్ పై, ఎద్దుల బండ్లపై రాకెట్ల విడిభాగాలను మోసుకెళ్ళిన స్థాయి నుంచి... ఒకే ప్రయోగంతో వంద ఉపగ్రహాలకు పైగా విజయవంతంగా అంతరిక్షంలోకి పంపించాం..!

అంగారక గ్రహంపై జీవరాశి మనుగడను శోధిస్తున్నాం.తొలి ప్రయత్నంలో నిలబడలేని విక్రమ్ ల్యాండర్ అపజయంపై నాలుగు సంవత్సరాలు పెద్ద సంగ్రామమే చేసి పొగొట్టుకున్నచోటే నిలబడి చంద్రుని ఉపరితలంపై విక్రమ్ సాక్షిగా”%×అఎఱ్తు,× తీముఎప్త్రవఎ ఎఎ ఎవర్అఅఫ్అశీఅ ఖఅఎ ఎశీబ్ శీశీ%!అంటూ ప్రజ్ఞాన్ రోవర్ తో చరిత్రను అడుగులు వేయించాం.శుక్రయాన్ కు సిద్ధమవుతున్నాం.అంతరిక్ష వ్యవసాయం కోసం అన్వేషిస్తున్నాం.మానవ సహిత రోదసీ యాత్రల కోసం ఉత్సాహంగా బయలుదేరుతున్నాం. సూర్యుని ఉపరితలం శోధనలో మన పరిజ్ఞానపు పరిధిని పెంచుకుంటున్నాం.

కేవలం పాన్ ఇండియా స్థాయి సినిమాల బడ్జెట్ తో మన మేధో అంతరిక్ష సినిమాలను ప్రపంచానికి చూపిస్తూ “ఇస్రో అంటే వేరే లెవెల్” అనిపించుకుంటున్నాం.మన జాతీయ జెండా ను సగర్వంగా అగ్ర రాజ్యాలకు దీటుగా స్ఫూర్తివంతంగా నిలుపుతున్నాం..!

ఎలా మొదలుపెట్టాం అని కాదు...!ఎంతలా ఎదిగాం అనేదే నేటి “మ్యాటర్”.అదే భావి భారత తరాలకు న్యూ చాప్టర్.గమనమే నీ గమ్యమైతే బాటలోనే బ్రతుకు దొరుకు అన్నట్లు..మన ఇస్రో ప్రయాణం మరియు ప్రకాశం విశ్వ రహస్యాల శోధనలో నిరంతరాయంగా విజయవంతంగా కొనసాగాలని ఆశిస్తున్నాం.

# అసర్ నివేదికతో నాడు,నేడు అసలు గుట్టు రట్టు!

- విద్యా వికాసమే లక్ష్య%శీ%గా విద్యా వ్యవస్థను తీర్చి దిద్దే ప్రాథమిక విద్యకు తూట్లు
- 117 జీవోతో ఏమి జరిగిందో, ఏమి ఒరిగిందో ఐదేళ్ళ తర్వాత అందరికీ అర్థమైంది
- పాఠశాలల్లో సగటున రోజువారీ గైర్హాజరు 24.3 శాతానికి పెరిగింది
- . జీరో పిల్లల పాఠశాలలుగా, ఏకోపాధ్యాయ పాఠశాలలుగా మారిపోయిన వెన్నో
- అక్షరాలు, లెక్కలు, పదాలు రాని పిల్లలు బోలెడు మంది

నీరుకొండ ప్రసాద్
9849625610

విద్యాదనం సర్వధన ప్రధానం అన్నారు మన పెద్దలు.అన్ని ధనాల కంటే అత్యంత విలువైనది విద్యేనని,జ్ఞానమనేది నిత్యం వర్ధిల్లేది కానీ,తరిగేది కాదని గుర్తించిన భారతీయ మేధావులు ప్రాచీన కాలం నుంచి చదువును ఆరాధించారు. దేవాలయాలకు ఇచ్చినంత ప్రాధాన్యాన్ని విద్యాలయాలకు ఇచ్చారు. ఉన్న స్థానం నుంచి ఉన్నత స్థానం వైపు నడిపించే సాధనంగా విద్య తోడ్పడుతుంది. విద్యా వికాసమే లక్ష్య%శీ%గా విద్యా వ్యవస్థను తీర్చి దిద్ది విద్యా వికాసానికి బాటలు వేసిప్రాథమిక విద్య ను వెలుగు లీనే విదంగా చర్యలు చేపట్టాల్సిన గత వైసిపి ప్రభుత్వం ఐదేళ్లు పాఠశాల విద్యావ్యవస్థతో ఫుట్బాల్ ఆడుకొన్నది.అసర్ కమిటీ నివేదిక జగన్ జమానాలో విద్యావ్యవస్థ దుస్థితికి అద్దం పట్టింది .విద్యారంగం నాడు-నేడు తేడా చూడండి,గతనానికి,ఇప్పటికి ఎంత తేడా ఉందొ గమనించాలి అంటూ వూరు వాడ ఊదర గొట్టిన జగనోహన్ రెడ్డి ఆయన అయాంలో విద్యారంగం దయనీయ పరిస్థితి పై అసర్ కమిటీ ఇచ్చిన నివేదిక పై ఏమి సమాధానం చెబుతారు? వేల కోట్లు ఖర్చు చేసి నాడు-నేడు ద్వారా విద్యా వ్యవస్థని ఉద్దరించేస్తున్నామని,ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని,విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్య అందిస్తున్నామంటూ ఎన్ని గొప్పలు చెప్పినా ప్రభుత్వ బడుల్లో భోధన,నాణ్యత నేతిబీరలో నెయ్యి చందమేనని అసర్ నివేదిక బట్టబయలు చేసింది.గత ప్రభుత్వ పనితీరుకు తగ్గట్లుగానే చదువుల నాణ్యత నేలబారుగా మారింది. వైసిపి ప్రభుత్వ విద్యా విధానం విద్యారంగానికి పాడె కట్టే దిశగానే సాగింది.

దేశ ప్రగతిని కాచుకోవాల్సిన భావిపౌరుల బంగారు భవిష్యత్తుకు పటిష్ఠ పునాది ప్రాథమిక పాఠశాలల్లోనే పడుతుంది.దాదాపు 70 లక్షలమంది విద్యార్థుల పాఠశాల విద్యారంగం మేలిమి చదువుల మాగాణం కావాల్సి ఉంది. కానీ జగన్ అసంబద్ధ అనాలోచిత వెర్రి, మొర్రి ప్రయోగాలతో మొత్తం పడకేసింది.117 జీవోతో ఏమి జరిగిందో, ఏమి ఒరిగిందో ఐదేళ్ళ తర్వాత అర్థమైంది. చివరికి ప్రభుత్వ పాఠశాలలు ఖాళీ అయిపోయాయి. జీరో పిల్లల పాఠశాలలుగా, ఏకోపాధ్యాయ పాఠశాలలుగా మారిపోయాయి. నాడు - నేడు పేరుతొ వేల కోట్లు వెచ్చించి లక్షల రూపాయలు ఖర్చు పెట్టిన ప్రాథమిక పాఠశాలలు పిల్లలు లేక వెలవెలపోయాయి.హేతుబద్ధీకరణ పేరిట నాలుగు అయిదు తరగతులను కిలోమీటర్ల దూరంలోని ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలకు తరలించడంతో విద్యార్థుల సంఖ్య తగ్గిపోయి వందల కొద్దీ ప్రాథమిక పాఠశాలలు వాటికవే మూతపడ్డాయి. ఉన్న ఫళాన ఆంగ్ల మాధ్యమాన్ని రుద్దటం, ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయకపోవటం వంటి చర్యలన్నీ డ్రాపౌట్లకు కారణం అయ్యాయి.రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలల్లో 2021- 22లో 45 లక్షల మంది విద్యార్థులు ఉంటే- ఆ సంఖ్య 2023 విద్యా సంవత్సరంలో 38 లక్షలకు పడిపోయింది.మన రాష్ట్ర పాఠశాలల్లో సగటున రోజువారీ గైర్హాజరు 24.3 శాతానికి పెరిగింది. నాలుగో వంతు విద్యార్థులు రోజూ బడికి రాలేని పరిస్థితి వచ్చి%శీ%దంటే రాష్ట్రంలో విద్యాప్రమాణాలు ఏ స్థాయికి దిగజార్చారో అర్థం చేసుకోవచ్చు.దశాబ్దాలుగా విద్యాదానంలో తరిస్తున్న ఎయిడెడ్ పాఠశాలల విలువైన భూములపై కన్నేసి ఎయిడెడ్ పాఠశాలలను వెంటాడి వేధించి భ్రష్టు పట్టించిన వైసిపి ప్రభుత్వం-ఎన్నోరకాలుగా పునాది చదువుల్ని నిర్వీర్యం చేసింది.



అట్లాగే తేలిక పదాలతో కూడిన రెండో తరగతి తెలుగు పాఠాన్నికూడా ప్రభుత్వ పాఠశాలల్లోని ఎనిమిదో తరగతి విద్యార్థుల్లో 47 శాతం మంది తప్పుల్లేకుండా చదవలేకపోయారని, 2014లో ఇలాంటి స్థితిలో 20.5 శాతం మంది విద్యార్థులుండగా, ఇప్పుడది రెండింతలకు పైగా పెరిగిందని. వైసిపి పాలనలో సంస్కరణల పేరిట పాఠశాల విద్యలో సృష్టించిన విధ్వంస విధానం విద్యార్థుల చదువుల సామర్థ్యాన్ని దారుణంగా దెబ్బతీసిందని ప్రథమ్ సంస్థ వెల్లడించిన వార్షిక విద్యా స్థితిగతుల 2024- నివేదిక బయట పెట్టింది.అట్లాగే రెండో తరగతి తెలుగు పాఠాన్ని ఐదో తరగతి విద్యార్థులలో 62.5% మంది చదవలేక పోయారని,మూడో తరగతిలో 85.3% మందికి చదవడమే రావడం లేదని నివేదిక తేల్చింది. రాష్ట్రంలో ఉమ్మడి 13 జిల్లాల ప్రాతిపదికన 390 గ్రామాల్లో 7,721 కుటుంబాలు, 3-16 ఏళ్ల వయస్సున్న 12,697 మంది పిల్లలను సర్వే చేశారు. 352 ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి . ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లోని 3, 5, 8 తరగతుల విద్యార్థుల సామర్థ్యాలను విడివిడిగా విడుదల చేసింది అసర్ కమిటీ. మాతృభాషలో అక్షరాలు, పదాలు, ఒకటి, రెండో తరగతి స్థాయి పాఠాలు, గణిత అంకెలు, తీసివేతలు, భాగహారాలు ఇచ్చి విద్యార్థుల సామర్థ్యాలను గణించారు. 14-16 ఏళ్ల వయసు పిల్లల్లో డిజిటల్ అక్షరాస్యతపైనా సర్వే చేశారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు కలిపి చూస్తే, అబ్బాయిల కంటే అమ్మాయిలు మెరుగ్గా ఉన్నట్లు ఆసర్ నివేదిక తేల్చింది.

ప్రభుత్వ బడుల్లో సౌకర్యాలు కూడా అంతంత మాత్రమే. 70.8% ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో 60 మంది లోపే విద్యార్థులున్నారని, మధ్యాహ్న భోజనం తయారీకి 22.9% బడుల్లో వంట గదులు లేవని, వైసిపి ప్రభుత్వం నాడు-నేడు పేరుతొ ప్రభుత్వ బడుల్లో మౌలిక వసతులు కల్పించామని ఉత్తిత్తి ప్రకటనలే తప్ప పనులు చేయలేదని అసర్ నివేదిక వాస్తవాలు వెల్లడించింది. 55.9% బడుల్లోనే తాగునీటి సదుపాయం ఉండగా, 26.2% బడుల్లో సదుపాయం ఉన్నా, తాగునీరు లేదని, 78.4% బడుల్లోనే మరుగుదొడ్లు వాడకంలో ఉన్నాయని, 77.2% బడుల్లో బాలికలకు ప్రత్యేకంగా మరుగుదొడ్లు ఉండగా, 9.8% స్కూళ్లలో ప్రత్యేక మరుగుదొడ్లు ఉన్నా వాడకంలో లేవని కూడా అసర్ నివేదిక నాడు-నేడు గుట్టు రట్టు చేసింది. వైసిపి ప్రభుత్వం విద్యా వ్యవస్థను రాజకీయ ప్రయోగ శాలగా మార్చింది.ఆంగ్ల భాషా మాధ్యమాన్ని బలవంతంగా రుద్ది- సీబీఎస్ఈ, ఇంటర్నేషనల్ బాల్కరియేట్ (ఐబీ), టోఫెల్, బైజూస్, జర్మన్, స్పానిష్ అంటూ మద పిచ్చి ప్రయోగాలతో రాష్ట్ర విద్యారంగాన్ని కుళ్ల బొడిచిన నేరం నిశ్చయంగా వైసిపి ప్రభుత్వానిదే. టీచర్లను నియమించకుండా కంప్యూటర్లు, వాటిలో రికార్డు చేసిన పాఠాలు ఇస్తే ఫలితం శూన్యమని యునెస్కో హెచ్చరించింది. విద్యకు రూ.70 వేలకోట్లు ఖర్చు చేసామంటున్న వైసీపీ ప్రభుత్వం అంత ప్రజాధనాన్నే కాదు, అంతకుమించి ఒక తరం విద్యార్థుల భవిష్యత్తును కూడా బలిపీఠం పైకి నెట్టింది. విద్యారంగానికి గొడ్డలి పెట్టుగా మారిన జీవో 117కు స్వస్తి పలికేందుకు కూటమి ప్రభుత్వం ప్రకటించింది. విద్యా రంగంలో సంస్కరణల పేరుతో గత వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ జీవో ప్రాథమిక విద్యను ముక్కలు చేసింది. నాటి ప్రభుత్వ అనాలోచిత నిర్ణయం ఊరి బడికి ఉరిగా మారింది. నాడు-నేడు పేరుతొ విద్యారంగంలో సంస్కరణలు తెచ్చాము అంటూ స్వోత్కర్షలు వినిపించారు జగన్ రెడ్డి. తెలుగుదేశం హయాంలో ఆంధ్రప్రదేశ్ నాణ్యమైన విద్య అందించడంలో 3 వ స్థానంలోఉండగా జగన్ హయాంలో 19 వ స్థానానికి దిగజారడం అంటే రాష్ట్రంలో విద్యా వ్యవస్థ పరిస్థితి ఎంత దిగజారిపోయిందో అసర్ నివేదిక నిగ్గు తేల్చింది.

# ఆసియా తొలి మహిళ వ్యోమగామి కల్పనా చావ్లా

కల్పనాచావ్లా... భారతదేశ గర్వించ దగ్గ వ్యోమగామి. ప్రపంచ వ్యాప్తంగాఎందరికో స్ఫూర్తిగా నిలిచిన మహిళ. అంతరిక్షయానం చేసిన తొలి భారతీయ, అంతేకాక ఇండో - అమెరికన్ మహిళ వ్యోమగామి కల్పనా చావ్లా. పట్టుదల, కృషి, అంకితభావం ఉంటే సాధించ లేనిది ఏదీ ఉండదని ఆమె నిరూపిం చారు. ఎందరో యువతులకు స్ఫూర్తి ప్రదాతగా నిలిచారు. కల్పనా చావ్లా, భారత దేశం లో హర్యానా లోని కర్నాల్ అనే ఊరులో సంప్రదాయ శాఖాహార ఒక పంజాబీ కుటుంబం లో మార్చి17, 1962 లో పుట్టారు. తండ్రి బనారసీ లాల్ చావ్లా. సోదరుడు సంజయ్ చావ్లా కమర్షియల్ పైలట్ కావాలని కలలు కనేవాడు. తన గదిలో విమా నాల బొమ్మలుంచేవాడు. అవి కల్ప నలో స్ఫూర్తిని రగిలించాయి. కల్ప నా చావ్లా ముందుగా, కర్నాల్ లో ఉన్న టాగోర్ పబ్లిక్ స్కూల్లో చదువుకున్నారు.

పంజాబ్ ఇంజినీరింగ్ కాలేజీలో ఏరోనాటికల్ ఇంజినీరింగ్ డిగ్రీ పూర్తి చేసిన కల్పనా చావ్లా ఎంఎస్ కోసం 1982లో అమెరికాకు వలస వెళ్లారు. 1982 లో ఈమె అమెరికా వెళ్లి అక్కడ “ఏరోస్పేస్ ఇంజనీరింగ్” లో మాస్టర్ అఫ్ సైన్సు డిగ్రీని, అర్లింగ్టన్ లో ఉన్న టెక్సాస్ విశ్వ విద్యాలయం నుంచి 1984 లో పొందారు.1986 లో, చావ్లా రెండవ మాస్టర్ అఫ్ సైన్సు డిగ్రీని మరియు ఏరోస్పేస్ ఇంజనీరింగ్ లో పిహెచ్డి ని బౌల్డర్ లో ఉన్న కోలోరాడో విశ్వ విద్యాలయం నుంచి పొందారు. ఆమె 1983 లో విమానయాన శిక్షకుడు మరియు విమాన చోదక శాస్త్ర రచయిత ఐన జీన్-పియర్ హారిసన్ ను వివాహం చేసు కున్నారు.

భారత దేశంలో మొట్టమొదటి విమానాన్ని నడిపిన జె.ఆర్.డి. టాటాయే తనకు స్ఫూర్తి, అందుకనే ఏరోనాటిక్స్ ఇంజనీరింగ్ ను కెరీర్ గా తీసుకున్నానని చెపుతుండే వారు.

లింగ వివక్షతను అధిగమించి తల్లి సహకారంతో ఆమె తన కలలను సాకారం చేసుకున్నారు. కల్పన అంటే ఆలోచన లేదా ఊహా. చిన్న నాటి నుంచే ఆకాశంలో విహరిం చాలనే కోరికతో కల్పన తన పేరును సార్థకం చేసుకున్నారు.

టెక్సాస్ యూనివర్సిటీలో మాస్టర్స్ డిగ్రీ పూర్తయిన తర్వాత, 1988లో కొలరాడో యూనివర్సిటీ నుంచి ఏరోస్పేస్ ఇంజినీరింగ్లో పీహెచ్ పట్టాను స్వీకరించారు. 1988లో అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ నాసాకు చెందిన ఏమ్స్ రిసెర్చ్ సెంటర్లో ఉద్యోగంలో చేరారు.

ఏడాది నాసా పరిశోధన కేంద్రంలో చేరిన కల్పన పవర్ లిఫ్ట్ కాంప్యూటేషనల్ ఫ్లూయిడ్ డైనమిక్స్ విభాగంలో వైస్-ప్రెసిడెంట్గానూ బాధ్యతలు నిర్వర్తించారు. ఆ తర్వాత నాసాకు వైస్-ప్రెసిడెంట్గా సేవలు అందించారు. 1991లో ఆమెకు అమెరికా పౌరసత్వం లభించింది. తొలిసారిగా 1997లో కొలంబియా నౌక ద్వారా అంతరిక్ష యానం చేసిన కల్పనా చావ్లా చరిత్ర సృష్టించారు. అంతరిక్షంలో 376 గంటలు గడిపి భూమిచుట్టూ 252 సార్లు పరిభ్రమించి 6.5 మైళ్లు తిరిగారు. అంతరిక్షయానం చేసిన తొలి భారతీయ మహిళగానే కాదు, తొలి ఆసియా మహిళగానూ కల్పన రికార్డులకెక్కారు. తన మొదటి స్పేస్ మిషన్లో భాగంగా కొలంబి యా %ుూ%-87 అంతరిక్ష నౌకలో ప్రయాణించే టప్పుడు ఆమెఅప్పటి భారత ప్రధాని ఐకే గుజ్రాల్తో మాట్లాడారు. ఆ సమయంలో అంతరిక్షం నుంచి తీసిన హిమాల యాల ఫోటోలను గుజ్రాల్కు చూపించారు.

2003 జనవరిలో రెండోసారి అంతరిక్షంలోకి వెళ్లి 16 రోజులు గడిపి 80 ప్రయోగాలను విజయ వంతంగా నిర్వహించారు.

భారత మూలాలు ఉన్న కల్పన 40 ఏళ్ల వయసులో, 2003లో చనిపోయారు. 2003 ఫిబ్రవరి 1 న అంతరిక్షం నుంచి తిరిగివస్తూ ఆమె ప్రయాణిస్తున్న అంతరిక్ష నౌక భూమి వాతావరణం లోకి ప్రవేశిస్తున్నప్పుడు ప్రమాదం జరిగింది. ఆ ప్రమాదంలో కల్పనతో పాటు ఆమెతో కలిసి ప్రయాణిస్తున్న మరో ఆరుగురు సిబ్బంది కూడా మరణించారు. కొలంబియా అంతరిక్ష నౌక షెడ్యూల్ ల్యాండింగ్కు 16 నిమిషాల ముందు అమెరికాలోని టెక్సాస్ ప్రాంతంలో కూలిపోయింది.

ఆమె గౌరవార్థం తమిళనాడు ప్రభుత్వం కల్పనా చావ్లా పురస్కా రాన్ని 2003 నుంచి ఏటా ప్రకటిస్తోం ది. దీన్ని వివిధ రంగాల్లో 15 మంది శక్తివంతమైన మహిళకు అంద జేస్తుంది. కల్పన గౌరవార్థం దేశం లోని ఎన్నో విద్యాసంస్థలకు, అవార్డులకు ఆమె పేరు పెట్టారు. యువ మహిళా శాస్త్రవేత్తలను ప్రోత్సహించేందుకు కర్ణాటక ప్రభు త్వం 2004లో కల్పనా చావ్లా అవార్డును ఏర్పాటు చేసింది. భార తీయ అంతరిక్ష పరిశోధన కేంద్రం 2003లో ప్రయోగించిన మెట్ శాట్కు కల్పనా చావ్లా పేరు పెట్టారు. తండ్రి బనారసీలాల్ చావ్లా సాధారణ వ్యాపారి. కల్పనపై ఆయన ప్రభావం ఎక్కువ. పేదరికం నుంచే ఆయన పైకెదిగీ, పట్టుదల, అందుకు తగిన కృషి ఉంటే సాధించలేనిది ఏదీ లేదని నిరూపించిన వ్యక్తి ఆయన. చిన్నగా టైర్ల వ్యాపారాన్ని ప్రారంభించిన ఆయన తొలుత ఎన్నో కష్టనష్టాలకు గురయ్యారు. అయినా దాన్ని వదలకుండా అనుకున్నది సాధించేందుకు ముందుకు సాగిపోయారు. అప్పటి వరకూ టైర్ల తయారీకి విదేశీ యంత్రాన్ని ఉపయోగించేవారు. ఆ క్రమంలో ఆయన దేశీయంగానే ఆ యంత్రా న్ని రూపొందించారు. బనారసీలాల్ శ్రమ ఫలించింది. రాష్ట్రపతి నుంచీ అభినందనలు అందుకున్నారు. తర్వాత డబ్బుకోసం బనారసీ కుటుంబం ఇబ్బంది పడింది లేదు. ఆడపిల్లే అయినా జీవితంలో ఏదో సాధించాలన్న తపన కల్పనలో పాదుకోవడానికి తండ్రేకారణం. “పరిస్థితులు ఎలాగున్నా... కన్న కలల్ని నిజం చేసుకోవడమే అంతిమ లక్ష్యం అన్న మాటలు నా తండ్రి జీవితంలో నిజమయ్యాయి. ఫలితంగా అవే నాలోనూ జీర్ణించుకుపోయాయి. అందుకు నాన్నే కారణం.” అంటూ తొలి అంతరిక్షయానం తర్వాత ఇచ్చిన ఇంటర్వ్యూలో తన ఆలోచనలు ఏ విధంగా ప్రభావితమయిందీ కల్పన వివరించారు.

ఏదో ఒకటి చేయండి, కానీ దాన్ని మీరు మనఃస్ఫూర్తిగా చేయాలనుకోవాలి. ఎందుకంటె ఏదైనా పనిని కేవలం ఒక లక్ష్యం కోసం చేయడం కాక,... దానిలో లీనమై అనుభవిం చాలి” అని యువతులకు సందేశం ఇచ్చేవారు.

రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

# ఐపీవో కోసం సెబీకి శ్రీజీ షిప్పింగ్ గ్లోబల్ ముసాయిదా

డ్రై బల్క్ కార్గోకు సంబంధించి షిప్పింగ్, లాజిస్టిక్స్ సొల్యూషన్స్ అందించే శ్రీజీ షిప్పింగ్ గ్లోబల్ లిమిటెడ్ సంస్థ ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్ ద్వారా నిధులను సమీకరించేందుకు అనుమతి కోరుతూ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీకి ముసాయిదా ప్రాస్పెక్టస్ను (డీఆర్హెచ్పీ) సమర్పించింది. దీని ప్రకారం ఐపీవో కింద మొత్తం 2 కోట్ల షేర్లను తాజాగా జారీ చేయనుంది. ఇష్యూ ద్వారా వచ్చిన నిధుల్లో రూ. 289.4 కోట్ల మొత్తాన్ని సెకండరీ మార్కెట్లో సుప్రామ్యాక్స్ కేటగిరీలోని డ్రై బల్క్ క్యారియర్లను కొనుగోలు చేసేందుకు, రూ. 19.5 కోట్ల మొత్తాన్ని రుణాల చెల్లింవునకు ఉపయోగించుకోవాలని కంపెనీ భావిస్తోంది. 2025 సెప్టెంబర్ నాటికి కంపెనీ మొత్తం రుణాలు రూ. 264.54 కోట్లుగా ఉన్నాయి. 2024 సెప్టెంబర్ నాటికి మొత్తం 20 పైగా పోర్టులు, జెట్టీల ద్వారా కంపెనీ సర్వీసులను అందించింది. వీటిలో కాండ్లా లాంటి భారీ భారతీయ పోర్ట్లతో పాటు నాన్-మేజర్ పోర్టులైన నవ్లఖీ, మగ్దల్లా, భావనగర్, బేడి, ధర్మతార్ మరియు శ్రీలంకలోని వుట్టాలం పోర్టులో విదేశీ పోర్టు ఉన్నాయి. బీలైన్ క్యాపిటల్ అడ్వైజర్స్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు ఎలారా క్యాపిటల్ (ఇండియా) ఈ ఇష్యూకి బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి.

## కోటక్ మహీంద్రా ప్రైమ్తో జెఎస్ డబ్ల్యూ ఎంజి మోటార్ ఇండియా ఒప్పందం



జెఎస్ డబ్ల్యూ ఎంజి మోటార్ ఇండియా కొటక్ మహేంద్రా ప్రైమ్ తో తన భాగస్వామ్యాన్ని ప్రకటించింది, ఇది ఈవి కస్టమర్లకు దాని వినూత్న బ్యాటరీ-యాస్-ఎ-సర్వీస్ ) యాజమాన్య కార్యక్రమానికి ఆర్థిక పరిష్కారాన్ని అందిస్తుంది.

ఈ సందర్భంగా మాట్లాడుతూ, జెఎస్ డబ్ల్యూ ఎంజి మోటార్ ఇండియా చీఫ్ గ్రోత్ ఆఫీసర్ గౌరవ్ గుప్తా మాట్లాడుతూ, ఆవిష్కరణ కోసం మా అన్వేషణ నిరంతరాయంగా ఉంటుంది మరియు వినియోగదారుల ఆనందాన్ని పెంచే అనుభవాలను సృష్టించడానికి మేము కట్టుబడి ఉన్నాము. బాసతో, మేము మార్కెట్లో అంతరాయాన్ని సృష్టించాము మరియు ఎలక్ట్రిక్ కార్ పరిశ్రమలో ఒక బెంచ్మార్కును సృష్టించాము. వేగవంతమైన ఈవీ స్వీకరణను ప్రారంభించడానికి వివిధ ఫైనాన్స్ భాగస్వాముల ద్వారా దాని పరిధిని మెరుగుపరచడం మా ప్రాధాన్యతగా మిగిలిపోయింది. బాస భావనను కస్టమర్లకు విస్తరించడానికి మాతో భాగస్వామ్యం చేసినందుకు కెఎంపిఎః బ్యాఎందాన్ని నేను స్వాగతిస్తున్నాను మరియు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అన్నారు.

## పాదరక్షల బ్రాండ్గా గో ప్లానెట్-డి బై డెబోంగో

ప్రపంచంలోని మొట్టమొదటి 100% పర్యావరణ అనుకూల మరియు వృత్తాకార పాదరక్షల బ్రాండ్గా గో ప్లానెట్-డి బై డెబోంగో అవతరించింది. ప్రపంచంలోని మొట్టమొదటి 100% పర్యావరణ అనుకూల మరియు వృత్తాకార పాదరక్షల బ్రాండ్గా ఎదగడం ప్రపంచ దృక్పథంలో నవీన భారతదేశం యొక్క పునరుజ్జీవనాన్ని ప్రదర్శిస్తుంది. గో ప్లానెట్-డి బై డెబోంగో 100% రీసైకిల్ చేసి తిరిగి ఉపయోగించుకునే మొదటి పాదరక్షల బ్రాండ్ అవుతుంది. గో ప్లానెట్-డి బై డెబోంగో , రీసెల్. రీసైకిల్. రెన్యూ అనే కొత్త వ్యాపార మంత్రాన్ని అనుసరిస్తుంది

భారతదేశం నుండి ప్రపంచానికి ఈ అద్భుతమైన 100% స్థిరమైన మరియు వృత్తాకార పాదరక్షల బ్రాండ్ను విడుదల చేయడానికి సిద్ధంగా ఉన్నందుకు నేను చాలా సంతోషంగా ఉన్నాను. మేము గో ప్లానెట్-డి బై డెబోంగో ని మా స్వంత తయారీ యూనిట్లలో పూర్తిగా తయారు చేయాలని ప్రణాళిక చేస్తున్నాము, అని ఇండియాస్ వికెసి మేనేజింగ్ డైరెక్టర్ వికెసి రజాక్ అన్నారు.

## ఔషధ తయారీలో భారత్ అగ్రగామి



భారతదేశ ఔషధ పరిశ్రమ పరిమాణం పరంగా ప్రపంచంలోనే మూడవ అతిపెద్దదిగా తన స్థానాన్ని సుస్థిరం చేసుకుంటున్నందున, రాబోయే కేంద్ర బడ్జెట్ ప్రపంచ ఆరోగ్య సంరక్షణ నాయకుడిగా మన పరివర్తనను వేగవంతం చేయడానికి కీలకమైన అవకాశాన్ని అందిస్తుంది. 2030 నాటికి మా పరిశ్రమ 120-130 బిలియన్లకు చేరుకుంటుందని అంచనా వేయబడినందున, మేము ఏపిఐ ఆధారపడటం యొక్క క్లిష్టమైన సవాలును పరిష్కరించాలి. ప్రస్తుతం, మా ఏపిఐ అవసరాలలో 60-65% దిగుమతుల ద్వారా తీర్చబడుతున్నాయ న్నారు. గ్రాన్యూల్స్ ఇండియా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీమతి ప్రియాంక చిగురుపతి, ఇది ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక పథకాన్ని దాని ప్రస్తుత రూ. 15,000 కోట్ల వ్యయం కంటే విస్తరించాల్సిన తక్షణ అవసరాన్ని హైలైట్ చేస్తుంది. మరింత స్థితిస్థాపకంగా మరియు స్వావలంబనతో కూడిన ఔషధ పర్యావరణ వ్యవస్థను నిర్మించడంలో ఈ విస్తరణ చాలా ముఖ్యమైనది. ప్రపంచ నాయకత్వానికి మార్గం స్థిరమైన పద్ధతులతో సుగమం చేయాలి. మేము మా కార్యకలాపాలను స్కేల్ చేస్తున్నప్పుడు, గ్రీన్ తయారీ సాంకేతికతలను ఏకీకృతం చేయడం కేవలం పర్యావరణ ఎంపిక కాదు - ఇది మా పరిశ్రమ యొక్క భవిష్యత్తు పోటీతత్వాన్ని నిర్వచించే వ్యూహాత్మక ఆవశ్యకత. పర్యావరణ అనుకూల ఉత్పత్తి పద్ధతులను ప్రోత్సహించడం ద్వారా, మన పర్యావరణ నిబద్ధతలను నెరవేరుస్తూనే, స్థిరమైన ఔషధ తయారీలో భారతదేశాన్ని అగ్రగామిగా నిలబెట్టగలమన్నారు.

## భారత్లో సియాటెల్ బిజినెస్ ఫోరమ్ పెట్టుబడులు



సియాటెల్లోని భారత కాన్సులేట్ జనరల్ తొలి ఇన్వెస్ట్ ఇండియా బిజినెస్ ఫోరం (ఐఐబిఎఫ్)ను నిర్వహించింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), అగ్రిటెక్, హెల్త్ కేర్, ఉన్నత విద్య, టూరిజం వంటి రంగాల్లో అమెరికా నుంచి భారత్ కు పెట్టుబడులకు ఉన్న అవకాశాలను ఫోరం వివరించింది. బెల్ హార్బర్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ సెంటర్ లో జరిగిన ఈ కార్యక్రమాన్ని గ్రేటర్ సియాటెల్ పార్టనర్స్, నార్త్ వెస్ట్ సీపోర్ట్ అలయన్స్ సహకారంతో నిర్వహించారు. గ్రేటర్ సియాటెల్ ప్రాంతం నుంచి భారత్ కు ఎగుమతులకు అవసరమైన వస్తువులను కూడా ఫోరం ప్రదర్శించింది. వివిధ సెషన్లలో, కృత్రిమ మేధ, అగ్రి-టెక్, హెల్త్కేర్, ఉన్నత విద్య మరియు పర్యాటక రంగాలకు చెందిన నిపుణులు ప్రాజెక్టు-నిర్దిష్ట పెట్టుబడి అవకాశాలు అన్ని భారతీయ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన ప్రత్యేక ఉత్పత్తులను ప్రదర్శించిన వన్ డిస్ట్రిక్ట్, వన్ ప్రొడక్ట్ (ఓడీఓపీ) ఎగ్జిబిషన్ను హైలైట్ చేస్తూ కాన్సులేట్ జనరల్ ఆఫ్ ఇండియా సోషల్ మీడియా ప్లాట్ఫామ్ 'ఎక్స్'లో ఈ కార్యక్రమానికి సంబంధించిన చిత్రాలను పంచుకుంది. అరకులోయకు చెందిన అత్యుత్తమ కాఫీ, ప్రీమియం ఇండియన్ వైన్స్, డిస్టిలరీ ఉత్పత్తులను ప్రదర్శించారు. 2025 నాటికి భారత ఆర్థిక వ్యవస్థకు 500 బిలియన్ డాలర్ల మేర దోహదపడే కృత్రిమ మేధ వంటి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంలో అమెరికా నుంచి, ముఖ్యంగా పసిఫిక్ వాయవ్య ప్రాంతం నుంచి పెట్టుబడులను ఆకర్షించాలని బిజినెస్ ఫోరం లక్ష్యంగా పెట్టుకుంది.

# వరుసగా నాలుగో రోజూ లాభాలు

## సెన్సెక్స్ 740 పాయింట్ల లాభంతో, నిఫ్టీ 258 పాయింట్లు చొప్పున లాభం



ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా నాలుగో రోజు లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ సానుకూల సంకేతాల నడుమ ఉదయం లాభాల్లో ప్రారంభమైన మార్కెట్లు రోజంతా అదే బాటలోనే పయనించాయి. ఐటీ, ఆటో రంగ షేర్లలో కొనుగోళ్లతో సూచీలు రాణించాయి. దీంతో మార్కెట్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 740 పాయింట్ల లాభంతో, నిఫ్టీ 258 పాయింట్లు చొప్పున లాభపడ్డాయి. 2025-26 ఆర్థిక సంవత్సరానికి గానూ.. దేశ జీడీపీ 6.3-6.8 శాతంగా ఉండొచ్చని ఆర్థిక సర్వే అంచనా వేసింది. ఇది మార్కెట్ల ర్యాలీకి ప్రధాన కారణంగా నిలిచింది. ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టనున్న బడ్జెట్లో వృద్ధికి ఊతమిచ్చే ప్రకటనలు ఉంటాయనే అంచనాల నేపథ్యంలో సూచీలు రాణించాయి. డీప్సీక్ ఆందోళనల మధ్య నష్టాల్లో జారుకున్న ఐటీ షేర్లు తిరిగి పుంజుకోవడం మార్కెట్కు కలిసొచ్చింది. దీంతో పాటు ఐటీ రంగ షేర్లలో కొనుగోళ్లు సూచీలకు దన్నుగా నిలిచాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వడ్డీ రేట్లను తగ్గిస్తుందన్న అంచనాలు మార్కెట్లు పరుగుకు కారణమని విశ్లేషకులు పేర్కొన్నారు.

సెన్సెక్స్ ఉదయం 76,888.89 (క్రితం ముగింపు 76,759.81) వద్ద లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా లాభాల్లోనే కదలాడింది. ఇంట్రాడేలో 77,605.96 వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరకు 740 పాయింట్ల లాభంతో 77,500.57 వద్ద ముగిసింది. నిఫ్టీ 258 పాయింట్ల లాభంతో 23,508 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ రూ.86.61 వద్ద స్థిరపడింది.

సెన్సెక్స్ 30 సూచీలో ఎల్అండ్టీ, ఇండస్ఇండ్ బ్యాంక్, నెస్లే ఇండియా, టైటాన్, టాటా స్టీల్, టాటా మోటార్స్, ఐటీసీ, హెచ్యూఎల్, మారుతీ సుజుకీ, ఏషియన్ పెయింట్స్ లాభపడ్డాయి. ఐటీసీ హోటల్స్, భారతీ ఎయిర్టెల్, బజాజ్ఫిన్సర్వ్, బజాజ్ ఫైనాన్స్, ఐసీఐసీఐ బ్యాంక్, కోటక్ మహీంద్రా బ్యాంక్ షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 76.67 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 2,846.90 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

### బడ్జెట్ అంచనాలు బోలెడు

స్థిర పెట్టుబడుల ద్వారా మౌలిక సదుపాయాలను ఆధునీకరించడం పట్ల ప్రభుత్వం యొక్క నిబద్ధత ఆర్థిక వృద్ధిని పెంచింది మరియు లాజిస్టిక్ ఖర్చులను తగ్గించడంలో సహాయపడింది. ప్రభుత్వం ద్వారా ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక పథకాలు కీలక రంగాలలో మరియు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాలలో పెట్టుబడులను సులభతరం చేశాయి. ఇది సామర్థ్యాలను మెరుగుపరచడానికి మరియు ఆర్థిక వ్యవస్థలను పొందటానికి సహాయపడింది, తద్వారా భారత పరిశ్రమ యొక్క ప్రపంచ పోటీతత్వాన్ని మెరుగుపరచడానికి దోహదపడింది. ఈ చర్యలు వివేకవంతమైన ఆర్థిక క్రమశిక్షణను కొనసాగించడంపై నిరంతర దృష్టితో కూడి ఉన్నాయని టయోటా కిర్లోస్కర్ మోటార్ కార్పొరేట్ వ్యవహారాలు మరియు పాలనకు చెందిన కంట్రీ హెడ్ మరియు ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ విక్రమ్ గులాటి అన్నారు.

రాబోయే బడ్జెట్లో, మౌలిక సదుపాయాల వ్యయంపై నిరంతర దృష్టి మరియు పిఎల్ఐ ల పరిధిని పెంచాలని మేము ఆశిస్తున్నాము. ఆటోమోటివ్ రంగానికి సంబంధించి, భారతదేశం ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా అతి తక్కువ సమయంలో ఇ20 (20% ఇథనాల్ బ్లెండింగ్) లక్ష్యాన్ని సాధించే అంచున ఉంది. ఇది మన రైతుల నుండి సేకరించిన స్వదేశీ బయోఫ్యూయల్ (ఇథనాల్)తో గణనీయమైన శిలాజ ఇంధన దిగుమతులను భర్తీ చేస్తుంది మరియు తక్కువ కార్బన్ ఉద్గారాలకు దారితీస్తుంది. ఇంకా, విద్యుదీకరించిన సాంకేతిక పరిజ్ఞానాల అమ్మకాలు కూడా వేగంగా పెరుగుతున్నాయి. ముందుకు సాగుతూ, పూర్తి స్థాయి పర్యావరణ అనుకూల సాంకేతికతలు మరియు ప్రత్యామ్నాయ ఇంధనాలను ప్రాచుర్యం పొందడంలో సహాయపడే మరియు మద్దతు ఇచ్చే తగిన మెరిట్ ఆధారిత విధానాల కోసం మేము ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నాము, తద్వారా బహుళ స్థిరమైన చలనశీలత పరిష్కారాలను వేగంగా మరియు ఎక్కువగా స్వీకరించడంలో సహాయపడుతుంది. ఇంకా, బడ్జెట్ ద్వారా పాత వాహనాలను రద్దు చేయడాన్ని ప్రోత్సహించే చర్యలు కొత్త తరం వాహనాలకు డిమాండ్ను పెంచుతాయి మరియు కాలుష్య కారకాలను తొలగిస్తాయని వివరించారు.

## ఐఎఫ్సీ నుంచి ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్కు రూ. 830 కోట్ల నిధులు

ముంబై: ఇంటర్నేషనల్ ఫైనాన్స్ కార్పొరేషన్ (ఐఎఫ్సీ) నుంచి నాన్-కన్వర్టబుల్ డిబెంచర్ల (ఎన్సీడీ) ద్వారా రూ. 830 కోట్ల పెట్టుబడిని పొందినట్లు భారతదేశవు డైవర్సిఫైడ్ ఆర్థిక సేవల దిగ్గజం ఆదిత్య బిర్లా క్యాపిటల్ పూర్తి అనుబంధ సంస్థ అయిన ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ ప్రకటించింది.

అల్పాదాయ మరియు మధ్యస్థాయి ఆదాయ గ్రూప్లకు (ఎల్ఐజీ, ఎంఐజీ) గృహ రుణాల లభ్యతను మెరుగుపర్చేందుకు, ముఖ్యంగా గృహాల కొనుగోళ్లలో మహిళలకు ప్రోత్సాహం కల్పించేందుకు ఐఎఫ్సీ నుంచి సమీకరించిన పెట్టుబడి వినియోగించుకోబడుతుంది. వృద్ధి, ఆర్థిక ప్రగతికి తోడ్పడేలా ఇందులో కొంత భాగం ఎంఎస్ఎంఈలకు, ముఖ్యంగా మహిళల సారథ్యంలో ఉన్న వాటికి మద్దతునిచ్చేందుకు ఉపయోగించబడుతుంది. ఆఫోర్డబుల్ హౌసింగ్ మరియు ఎంఎస్ఎంఈ రంగాల్లో ఆర్థిక సమ్మిళితత్వాన్ని పెంపొందించేందుకు, అంతగా ఆర్థిక సేవలు అందని వర్గాలకు దన్నుగా నిల్చేందుకు ఈ పెట్టుబడి ఉపయోగపడనుంది.

ఐఎఫ్సీతో భాగస్వామ్యం అనేది ఆర్థిక సమ్మిళితత్వం మరియు అందరికీ అభివృద్ధి ఫలాలు సమానంగా అందాలన్న లక్ష్యాల సాధన దిశగా ఒక కీలక మైలురాయి కాగలదు. సంతోషకరమైన గృహ రుణ ప్రస్థాన అనుభూతిని కల్పించే సమ్మిళిత హోమ్ ఫైనాన్సింగ్ సొల్యూషన్స్ను అందించేందుకు ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ కట్టుబడి ఉంది. అంతగా ఆర్థిక సేవలు అందని వర్గాలకు, ముఖ్యంగా మహిళా రుణ గ్రహీతలకు సాధికారత కల్పించడం, అలాగే ఔత్సాహిక వ్యాపారవేత్తల వృద్ధికి దోహదపడేందుకు, ఆర్థిక సాధికారత కల్పించేందుకు ఎంఎస్ఎంఈలకు తోడ్పడటం ఈ కార్యక్రమ లక్ష్యాలుగా ఉంటాయి. మా విజన్కు, ఐఎఫ్సీ అంతర్జాతీయ అనుభవం కూడా తోడు కావడం ద్వారా గృహాల కొనుగోలును మరింత అందుబాటు స్థాయిలోకి తేవాలని, పురోగతికి తోడ్పడాలని, భారత్లో సుస్థిర ఆర్థిక ఎకో సిస్టమ్ను నిర్మించాలని మేము లక్ష్యంగా నిర్దేశించుకున్నాం అని ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ ఎండీ సీఈవో పంకజ్ గాడ్గిల్ తెలిపారు.

## స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ మూడో త్రైమాసికంలో రూ. 645 కోట్ల లాభం

చెన్నై: భారతదేశవు అతి పెద్ద రిటైల్ హెల్త్ ఇన్సూరెన్స్ సంస్థ అయిన స్టార్ హెల్త్ అండ్ అలైడ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ (స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్) 2024 డిసెంబర్ 31తో ముగిసిన తొమ్మిది నెలలకు గాను తమ ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. వివిధ వ్యాపార విభాగాలవ్యాప్తంగా స్థిరమైన వృద్ధి సాధించడం, వినూత్నమైన ప్రోడక్టులు, కస్టమర్ ఆధారిత సర్వీసులు అందించడంపై పటిష్టమైన నిబద్ధత తోడ్పాటుతో కంపెనీ ఈ వ్యవధిలో రూ. 645 కోట్ల లాభం ( నమోదు చేసింది. కస్టమర్ల అభిప్రాయాలను తెలుసుకుంటూ, వారి అవసరాలకు అనుగుణమైన సొల్యూషన్స్ను అందించే ఆరోగ్య బీమా దిగ్గజంగా స్టార్ హెల్త్ ఎదుగుతోంది. వివిధ వ్యాపార విభాగాలవ్యాప్తంగా స్థిరంగా వృద్ధి చెందడమనేది మేము సంపాదించుకున్న విశ్వాసానికి, ఎప్పటికప్పుడు మారిపోయే పరిశ్రమ పరిస్థితులకు మల్చుకోవడంలో మాకున్న సామర్థ్యానికి నిదర్శనంగా నిలుస్తుంది. టెక్నాలజీని ఉపయోగించుకుని, పటిష్టమైన భాగస్వామ్యాలను పెంపొందించుకోవడం ద్వారా ఆరోగ్య బీమా ప్రతి ఒక్కరికి సులభతరంగా, అందుబాటులో ఉండేలా చూడాలనేది మా లక్ష్యం. ఆరోగ్య సంరక్షణ విషయంలో భారతదేశ పురోభివృద్ధికి తోడ్పడుతూ, ఆరోగ్య బీమా వ్యవస్థను పటిష్టం చేస్తూ, 2047 నాటికి అందరికీ బీమా ఉండాలన్న ఐఆర్డీఏఐ చైర్మన్ విజన్ను సాకారం చేసే దిశగా, దేశీయంగా బీమా విషయంలో నెలకొన్న అంతరాలను తగ్గించేందుకు మేము కృషి చేస్తున్నాం అని స్టార్ హెల్త్ అండ్ అలైడ్ ఇన్సూరెన్స్ ఎండీ మరియు సీఈవో ఆనంద్ రాయ్ తెలిపారు.

## బజాజ్ అలయంజ్ లైఫ్ క్రిటికల్ ఇల్నెస్ బెనిఫిట్ రైడర్

వుణె: భారతదేశవు దిగ్గజ ప్రైవేట్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీల్లో ఒకటైన బజాజ్ అలయంజ్ లైఫ్ కొత్తగా బజాజ్ అలయంజ్ లైఫ్ న్యూ క్రిటికల్ ఇల్నెస్ బెనిఫిట్ రైడర్ను ప్రవేశపెట్టింది. ఇది నాన్-లింక్డ్, నాన్-పార్టిసిపేటింగ్, ఇండివిడ్యువల్, ప్యూర్ రిస్క్ హెల్త్ రైడర్గా ఉంటుంది. దాదావు 60 వరకు తీవ్రమైన క్రిటికల్ ఇల్నెస్ (సీఐ) సందర్భాలకు కవరేజీనిస్తుంది. తీవ్రమైన అనారోగ్య పరిస్థితుల్లో ఆర్థిక భద్రతను అందించేలా, వైద్యపరమైన సంక్షోభ పరిస్థితులు ఎదురైనా కస్టమర్ల పొదుపు మొత్తాలకు భద్రత కల్పించే విధంగా ఈ స్మార్ట్ యాడ్-ఆన్ తీర్చిదిద్దబడింది. కంపెనీకి చెందిన ఫ్లాగ్షిప్ టర్మ్ ప్లాన్ బజాజ్ అలయంజ్ లైఫ్ ఈ-టచ్ 2తో కలిపి ఈ రైడర్ను తీసుకోవచ్చు.

మీ పాలసీకి క్రిటికల్ ఇల్నెస్ రైడర్ను జోడించుకోవడమనేది మీ ఆర్థిక ఆరోగ్యానికి బూస్టర్ షాట్లాగా ఉపయోగపడుతుంది. జీవితంలో వైద్యపరంగా తలెత్తే అనిశ్చితుల నుంచి కాపాడే మరో అంచె భద్రతగా ఇది ఉంటుంది. తీవ్రమైన అనారోగ్యాల వల్ల అనూహ్య ఖర్చులు తలెత్తవచ్చు. దీంతో మీరు మీ పొదుపు మొత్తాలను ఖర్చు చేయాల్సి రావచ్చు. ఫలితంగా మీ దీర్ఘకాలిక ఆర్థిక ప్రణాళికలు దెబ్బతినొచ్చు. అలాంటివి జరగకుండా ఈ రైడరు కాపాడుతుంది. చాలా తక్కువ వ్యయంతోనే అత్యంత శక్తివంతమైన రక్షణ కవచంగా ఇది ఉపయోగపడగలదు. మీరు ఆర్థికంగా సురక్షితంగా ఉండేందుకు, మీ జీవిత లక్ష్యాలపైనే ప్రధానంగా దృష్టి పెట్టేందుకు బజాజ్ అలయంజ్ లైఫ్ ఎంతగానో సహాయకరంగా ఉంటుంది అని బజాజ్ అలయంజ్ లైఫ్ ఎండీ సీఈవో తరుణ్ చుగ్ తెలిపారు.

## కొత్త ఇండెక్స్ ఫండ్స్ను ఆవిష్కరించిన యూటీఐ మ్యూచువల్ ఫండ్

యూటీఐ మ్యూచువల్ ఫండ్ కొత్తగా రెండు ఇండెక్స్ ఫండ్లను ప్రారంభించింది. యూటీఐ నిఫ్టీ మిడ్స్మాల్క్యాప్400 మొమెంటం క్వాలిటీ 100 ఇండెక్స్ ఫండ్ (నిఫ్టీ మిడ్స్మాల్క్యాప్400 మొమెంటం క్వాలిటీ 100 టోటల్ రిటర్న్ ఇండెక్స్ (టీఆర్ఐ)ని ప్రతిఫలించే/ట్రాక్ చేసే ఓపెన్ ఎండెడ్ స్కీమ్) మరియు యూటీఐ నిఫ్టీ ఇండియా మాన్యుఫాక్చరింగ్ ఇండెక్స్ ఫండ్ (నిఫ్టీ ఇండియా మాన్యుఫాక్చరింగ్ టోటల్ రిటర్న్ ఇండెక్స్ (టీఆర్ఐ)ని ప్రతిఫలించే/ట్రాక్ చేసే ఓపెన్ ఎండెడ్ స్కీము) వీటిలో ఉన్నాయి.

యూటీఐ నిఫ్టీ మిడ్స్మాల్క్యాప్400 మొమెంటం క్వాలిటీ 100 ఇండెక్స్ ఫండ్

ఈ తరహా ఇండెక్స్ ఫండ్ స్వరూపంతో ఆఫర్ చేస్తున్న ఈ స్కీము, పరిశ్రమలోనే మొట్టమొదటిది. అలాగే యూటీఐకి సంబంధించి తొలి మల్టీ-క్యాప్ మరియు మల్టీ-ఫ్యాక్టర్ ఇండెక్స్ ఫండ్. ఇది సంస్థ యొక్క ఇండెక్స్ ఫండ్ స్కీముల్లో మరొక వినూత్న స్కీముగా ఉంటుంది. ఈ ఓపెన్ ఎండెడ్ పథకానికి నిఫ్టీ మిడ్స్మాల్క్యాప్400 మొమెంటం క్వాలిటీ 100 టీఆర్ఐ ప్రామాణికంగా ఉంటుంది. ఒకే ఫండ్లో రెండు ఫ్యాక్టర్ వ్యూహాల మేళవింపుతో, మిడ్-స్మాల్ క్యాప్ సెగ్మెంట్లోని మిగతావాటితో పోలిస్తే మరింత వృద్ధి అవకాశాలు ఉన్న కంపెనీల్లో పెట్టుబడులు పెడుతూ, పోర్ట్ఫోలియో స్టయిల్లో వైవిధ్యం పాటించడం ద్వారా వచ్చే ప్రయోజనాలను ఇన్వెస్టర్లు పొందేందుకు ఈ స్కీము ఉపయోగపడగలదు. ఇది తక్కువ వ్యయాలతో కూడుకున్న ఇండెక్స్ ఫండ్. ట్రాకింగ్ ఎర్రర్ను తగ్గించి, నిర్దిష్ట ఇండెక్స్కి సరిసమానమైన రాబడులను అందించడం దీని ప్రధాన లక్ష్యంగా ఉంటుంది.

యూటీఐ నిఫ్టీ ఇండియా మాన్యుఫ్యాక్చరింగ్ ఇండెక్స్ ఫండ్

తయారీ రంగానికి చెందిన కంపెనీల్లో నిర్దిష్టమైన, క్రమశిక్షణతో కూడుకున్న విధానంలో పెట్టుబడుల ప్రయోజనాలను ఈ ఫండ్ కల్పిస్తుంది. ఇది నిఫ్టీ ఇండియా మాన్యుఫాక్చరింగ్ టీఆర్ఐని ప్రతిఫలించే/ట్రాక్ చేసే ఓపెన్ ఎండెడ్ స్కీము. భారత్లో పటిష్టమైన తయారీ పరిశ్రమ వృద్ధి అవకాశాలను అందిపుచ్చుకునేందుకు యూటీఐ నిఫ్టీ ఇండియా మాన్యుఫాక్చరింగ్ ఇండెక్స్ ఫండ్ మదుపర్లకు ఒక విశిష్టమైన అవకాశాన్ని కల్పిస్తుంది. ఇండెక్స్లోని స్టాక్స్ యొక్క వెయిటేజీలోని మార్పులు అలాగే స్కీములో కొత్తగా వచ్చే వసూళ్లు/ఉపసంహరణలకు అనుగుణంగా పోర్ట్ఫోలియోను తరచూ రీబ్యాలెన్స్ చేయడం ద్వారా ట్రాకింగ్ ఎర్రర్ను సాధ్యమైనంత తగ్గించడంపై ఈ ఇండెక్స్ ఫండ్ ప్రధానంగా దృష్టి పెడుతుంది.

ప్యాసివ్ ఫండ్స్ నిర్వహణలో రెండు దశాబ్దాలకు పైగా అనుభవం గల యూటీఐ ఏఎంసీ, ప్యాసివ్ కేటగిరీలో అతి పెద్ద అసెట్ మేనేజర్లలో ఒకటిగా కార్యకలాపాలు సాగిస్తోంది. నిర్దేశిత ఎంపిక ప్రక్రియకు కట్టుబడి ఉంటూ, పోర్ట్ఫోలియోను నిర్మించడంలో క్రమశిక్షణతో వ్యవహరిస్తూ, విశేష వృద్ధికి ఆస్కారమున్న పరిశ్రమలు, కేటగిరీల్లో ఇన్వెస్టర్లు పెట్టుబడి పెట్టే అవకాశం కల్పించేందుకు ఈ రెండు కొత్త ఫండ్లు తోడ్పడతాయి. ప్యాసివ్ కేటగిరీలో మా విస్తృత ప్రోడక్టుల శ్రేణి ద్వారా ఇన్వెస్టర్ల దీర్ఘకాలిక ఆర్థిక లక్ష్యాలకు అనుగుణమైన పరిష్కారమార్గాలను అందించడం, ఎప్పటికప్పుడు మారిపోతున్న ఆర్థిక పరిస్థితుల్లో ముందుకెళ్లడంలో తోడ్పడటం మా లక్ష్యం అని యూటీఐ ఏఎంసీ హెడ్ (ప్యాసివ్, ఆర్బిట్రేజ్ క్వాంట్ (స్ట్రాటెజీస్) శర్వాన్ కుమార్ గోయల్ తెలిపారు.

## హాకెన్సాక్ మెరిడియన్ హెల్త్తో అపోలో హాస్పిటల్స్ ఒప్పందం



హైదరాబాద్, ఇండియా ఎడిసన్, ఎన్జే ప్రపంచంలోనే అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ హెల్త్కేర్ ప్రొవైడర్ అపోలో హాస్పిటల్స్ గ్రూప్ (అపోలో), మరియు న్యూజెర్సీలో అతిపెద్ద మరియు అత్యంత సమగ్రమైన హెల్త్కేర్ నెట్వర్క్ అయిన హాకెన్సాక్ మెరిడియన్ హెల్త్ వినూత్న ఆరోగ్య సంరక్షణ పరిష్కారాలను అన్వేషించడానికి మరియు అమలు చేయడానికి వ్యూహాత్మక అనుబంధ ఒప్పందాన్ని ప్రకటించింది.

ఈ వ్యూహాత్మక అనుబంధంలో హ్యాకెన్సాక్ మెరిడియన్ హెల్త్తో భాగస్వామ్యం చేసుకోవడం మాకు సంతోషంగా ఉంది. ఈ సహకారం ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్య సంరక్షణను ముందుకు తీసుకెళ్లాలనే మా దృక్పథానికి సరిగ్గా సరిపోతుంది. మా సంబంధిత బలాలను కలపడం ద్వారా, రోగులు మరియు ఆరోగ్య సంరక్షణ వ్యవస్థల అభివృద్ధి చెందుతున్న అవసరాలను తీర్చే ప్రభావవంతమైన పరిష్కారాలను సృష్టించాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నాము. సాంకేతికత, నైపుణ్యాలు మరియు కొత్త యుగ సాధనాలను ఉపయోగించి, ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్య సంరక్షణను సరసమైనదిగా మరియు అందుబాటులోకి తీసుకురావడానికి మా ప్రయత్నంలో ఇది మరో అడుగు, అని అపోలో హాస్పిటల్స్ గ్రూప్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సంగీతా రెడ్డి అన్నారు.

## క్యాన్సర్ ఛాంపియన్ల పికిల్బాల్ టోర్నమెంట్



వైజాగ్ : ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని, హెచ్సిజి క్యాన్సర్ సెంటర్, వైజాగ్, క్యాన్సర్ ఛాంపియన్లు, క్లినిషియన్లు మరియు సంరక్షకుల కోసం ఆహ్లాదకరమైన మరియు సమ్మిళిత పికిల్బాల్ టోర్నమెంట్ని నిర్వహించింది, ఇది వైజాగ్ బీచ్ రోడ్, లాసన్స్ బే కాలనీ, పెద్ద వాల్తేరు లోని ది పిక్లర్స్ హబ్లో జరిగింది. 'యునైటెడ్ బై యూనిక్' అనే అంతర్జాతీయ నేపథ్యంతో సమలేఖనం చేయబడిన ఈ కార్యక్రమం , క్రీడల ద్వారా ఐక్యతా భావాన్ని పెంపొందిస్తూ, క్యాన్సర్ ఛాంపియన్ల వ్యక్తిగత విజయాల బలం, స్థిరత్వం మరియు ప్రత్యేకమైన ప్రయాణాలను వెల్లడి చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. 20 మందికి పైగా పాల్గొన్న ఈ కార్యక్రమం క్యాన్సర్కు వ్యతిరేకంగా పోరాటంలో ఐక్యంగా ఉన్న శక్తివంతమైన కమ్యూనిటీని ఒకచోట చేర్చింది. పికిల్బాల్ టోర్నమెంట్లో క్యాన్సర్ ఛాంపియన్ల డబుల్స్ మ్యాచ్లు జరిగాయి. పికిల్బాల్, దాని అవకాశాలు మరియు టీమ్వర్క్పై దృష్టి పెట్టడానికి ప్రసిద్ధి చెందింది, శారీరక శ్రేయస్సు మరియు భావోద్వేగ స్వస్థత రెండింటినీ ప్రోత్సహించడానికి సరైన కార్యాచరణగా పనిచేస్తుంది. వైజాగ్లోని హెచ్సిజి క్యాన్సర్ సెంటర్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ ఆదిత్య కౌరా మాట్లాడుతూ, వైజాగ్లోని హెచ్సిజి క్యాన్సర్ సెంటర్లో ఈ ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం వేళ క్యాన్సర్తో పోరాడుతూ సంక్లిష్టతలను అధిగమించేందుకు కృషి చేస్తున్న ఛాంపియన్లు ప్రదర్శించిన స్ఫూర్తిదాయకమైన ధైర్యాన్ని ప్రతిబింబించే అవకాశాన్ని కల్పించాము. పికిల్బాల్ టోర్నమెంట్ వంటి కార్యక్రమాలు క్యాన్సర్ ఛాంపియన్లలో కమ్యూనిటీ స్ఫూర్తిని ప్రోత్సహించాలనే మా అంకితభావాన్ని వెల్లడి చేస్తాయి. ఈ రోజు మనం ఈ అద్భుతమైన వ్యక్తులను గౌరవించటానికి ఒకే చోట చేరుకున్నాము , వారి కథలు స్థిరత్వం ను ప్రతిబింబిస్తాయి మరియు వారి ప్రత్యేకమైన ప్రయాణాలలో వారు ఎదుర్కొన్న పరీక్షల ద్వారా ప్రకాశవంతంగా ప్రకాశిస్తాయన్నారు.

## వా ప్రాజెక్ట్ జీవన్ ధారను ప్రారంభించనున్న టయోటా

బీదర్ : టయోటా కిర్లోస్కర్ మోటార్ గ్రామీణ పరివర్తన కోసం ప్రాజెక్ట్ జీవన్ ధారను అమలు చేయడానికి వాటర్షెడ్ ఆర్గనైజేషన్ ట్రస్ట్ తో అవగాహన ఒప్పందం సంతకం చేయడం ద్వారా స్థిరమైన అభివృద్ధి మరియు సమాజ అభ్యున్నతికి తన నిబద్ధతను పునరుద్ఘాటించింది. సమీకృత వాటర్షెడ్ నిర్వహణ అయినప్పటికీ జీవిస్తుంది. క్లిష్టమైన సామాజిక-ఆర్థిక మరియు పర్యావరణ సవాళ్లను పరిష్కరించడం ద్వారా కర్నాటకలోని బీదర్ జిల్లాలో కరువు పీడిత ఔరాద్ తాలూకాను పునరుద్ధరించే లక్ష్యంతో టయోటా కిర్లోస్కర్ మోటార్ మొదటి చొరవ ఇది. ఔరాద్ తాలూక్లో జరిగిన లాంఛనప్రాయ కార్యక్రమంలో, టయోటా కిర్లోస్కర్ మోటార్కి చెందిన సీనియర్ వైస్ ప్రెసిడెంట్ స్టేట్ అఫైర్స్ హెడ్, చీఫ్ కమ్యూనికేషన్ ఆఫీసర్, శ్రీ సుదీప్ దల్వి మరియు టయోటా కిర్లోస్కర్ మోటార్ మేనేజ్మెంట్కు ప్రాతినిధ్యం వహిస్తున్న జనరల్ మేనేజర్ రోషన్ ఈ ఎమ్ఓయుపై సంతకం చేశారు.

DBS

### వేలం ప్రకటన

మా బ్యాంక్ యొక్క దిగువ పేర్కొన్న జ్యువెల్ లోన్ కస్టమర్లు మా రిమైండర్లు మరియు రిజిస్టర్డ్ అడ్రస్ కారణంగా రసీదుతో కూడిన రిజిస్టర్ చేసిన పోస్ట్ను ఇప్పటికే వారికి పంపిన తర్వాత కూడా వారి రుణ ఖాతాలను సెటిల్ చేయడంలో విఫలమయ్యారని సమాచారం.

పూర్తి రుణ మొత్తాన్ని **10.02.2025**న లేదా అంతకు ముందు సెటిల్ చేయకపోతే, కస్టమర్ తాకట్టు పెట్టిన సెక్యూరిటీలు **10.02.2025న ఉదయం 11.00 గంటలకు** లేదా బ్యాంకుకు అనుకూలమైన మరేదైనా తేదీకి వేలం ద్వారా విక్రయించబడతాయి.తదుపరి నోటీసు లేకుండా మరియు బ్యాంక్ ప్రాంగణంలో లేదా ఈ-వేలం ప్లాట్ఫారమ్లో బహిరంగ వేలం విక్రయం ద్వారా బ్యాంక్ యొక్క పూర్తి సంతృప్తి కోసం. https://egold.auctiontiger.net

| Ref. No. | Customer Name | Branch Name | Gross weight | Net weight |
|---|---|---|---|---|
| 34431222 | గోరిజ్ సత్యనారాయణ | జెడ్చర్ల | 80.60 | 79.60 |
| 34431338 | కేశ యాదయ్య | జెడ్చర్ల | 25.70 | 24.00 |
| 96234618 | అబ్దుల్ సలీం | మహబూబ్నగర్ | 105.60 | 101.90 |
| 96234317 | అక్బర్ అహ్మద్ మొహమ్మద్ | మహబూబ్నగర్ | 64.90 | 64.00 |
| 96234362 | అక్బర్ అహ్మద్ మొహమ్మద్ | మహబూబ్నగర్ | 101.40 | 94.10 |
| 96234292 | ఆయేషా ఫరా | మహబూబ్నగర్ | 75.20 | 66.60 |
| 96234335 | ఆయేషా ఫరా | మహబూబ్నగర్ | 169.40 | 163.90 |
| 96234344 | గండ్ల వెంకట్రాములు | మహబూబ్నగర్ | 182.20 | 177.20 |
| 96234423 | మల్లేశ సంపత్ | మహబూబ్నగర్ | 18.90 | 18.90 |
| 96234441 | మీర్జా మున్వర్ బేగ్ | మహబూబ్నగర్ | 114.90 | 112.60 |
| 96234511 | మొహమ్మద్ అబ్దుల్ అజీజ్ | మహబూబ్నగర్ | 62.50 | 60.50 |
| 96234627 | మొహమ్మద్ ఐజాజ్ ఉర్ రెహ్మాన్ | మహబూబ్నగర్ | 195.60 | 170.90 |
| 96234584 | సారా సుల్తానా | మహబూబ్నగర్ | 29.40 | 29.40 |
| 96234380 | శ్రీశైలం సొంత | మహబూబ్నగర్ | 67.00 | 65.00 |
| 96234371 | శ్రీశైలం సొంత | మహబూబ్నగర్ | 38.70 | 33.70 |
| 13934091 | ముద్దసాని గౌరి శంకర్ | అల్వాల్, సికింద్రాబాద్ | 136.30 | 102.10 |
| 29936682 | రాజేశ్వరి J V T | హబ్సిగూడ, హైదరాబాద్ | 42.00 | 41.00 |
| 29936699 | రాజేశ్వరి J V T | హబ్సిగూడ, హైదరాబాద్ | 45.30 | 25.00 |

తేది : 31.01.2025
స్థలం : చెన్నై

అధీకృత అధికారి
డిబిఎస్ బ్యాంక్ ఇండియా లిమిటెడ్

* DBS బ్యాంక్ ఇండియా లిమిటెడ్ అనేది DBS బ్యాంక్ లిమిటెడ్ సింగపూర్ నుండి పూర్తి లైసెన్స్ క్రింద అనుబంధ సంస్థ

సూర్య
హైదరాబాద్
శనివారం
1 ఫిబ్రవరి 2025


# మహాకుంభ మేళాలో మరో ప్రమాదం

ప్రయాగ్రాజ్ : మహాకుంభ్లో మరో ప్రమాదం జరిగింది. శుక్రవారం మధ్యాహ్నం పవిత్ర సంగం ప్రాంతం వెలుపలి ఫఫామౌ ప్రాంతంలో గంగా నదిపై నిర్మించిన పిపా వంతెన ఒక్కసారిగా విరిగిపోయింది. వంతెన కూలిపోవడంతో చాలా మంది చిక్కుకుపోయి ఉంటారని భావిస్తున్నారు. ప్రస్తుతం ఘటనా స్థలంలో పరిస్థితి తీవ్రంగానే ఉంది. పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సహాయక చర్యల్లో నిమగ్నమయ్యారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. జనవరి 29న మౌని అమావాస్య స్నానం రోజు సంగం ప్రాంతంలో జరిగిన తొక్కిసలాటలో 30 మంది భక్తులు మరణించగా, 60 మంది గాయపడ్డ సంగతి తెలిసిందే..!

మౌని అమావాస్య రోజు నుండి మహాకుంభానికి పెద్ద సంఖ్యలో భక్తులు పవిత్ర స్నానానికి తరలివస్తున్నారు. ప్రయాగ్రాజ్ నగర ప్రాంతం నుండి సంగం ప్రాంతం వరకు భక్తుల ప్రవాహం కొనసాగుతోంది. ఎక్కడ చూసినా భక్తులే దర్శనమిస్తున్నారు. వీరంతా బసంత్ పంచమి స్నానానికి సంగం ప్రాంతంలో విడిది చేస్తున్నారు. ఇతర భక్తులు కూడా అక్కడికి చేరుకుంటున్నారు.

ఈ ప్రమాదం జరిగిన ఫాఫమౌ ప్రాంతానికి సంగమం 10 కిలోమీటర్ల దూరంలో ఉంది. లక్నో, రాయ్బరేలీ, అయోధ్య, అమేథీ, సుల్తాన్పూర్, ప్రతాప్గఢ్ల నుంచి భక్తులు ఈ మార్గం గుండా వచ్చి వెళుతున్నారు. ఫాఫమౌలో గంగా నదిపై రెండు లేన్ల వంతెనను నిర్మించారు. మహాకుంభాన్ని దృష్టిలో ఉంచుకుని అధికారులు రెండు లైన్ల వంతెనకు ఆనుకుని పిపా వంతెనను నిర్మించింది. అంతే కాకుండా స్టీల్ బ్రిడ్జిని కూడా నిర్మించారు. దీని ద్వారా భక్తులు వచ్చి వెళ్లేందుకు ఏర్పాట్లు చేశారు.



# గ్లోబల్ ఇన్నోవేషన్ హబ్గా భారత్

## దేశ భద్రతకు ముప్పు పొంచి ఉంది

● భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోంది ● త్వరలోనే ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలవటం ఖాయం ● ఏపిలో పోలవరం నిర్మాణానికి కేంద్ర కట్టుబడి ఉంది ● మూడో పర్యాయం ఎన్నికై శరవేగంతో దూసుకుపోతున్న ఎన్డిఏ సర్కార్ ● ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగం

న్యూఢిల్లీ: ఢిల్లీ: ప్రపంచంలోనే భారత్ను మూడో ఆర్థిక శక్తిగా నిలపనున్నట్లు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తెలిపారు. దేశాభివృద్ధి ఫలాలు అందరికీ అందించడమే లక్ష్యమని అన్నారు. వన్ నేషన్.. వన్ ఎలక్షన్కు తమ ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు రాష్ట్రపతి పేర్కొన్నారు. జనవరి 31న పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా ఉభయసభలను ఉద్దేశిస్తూ పార్లమెంట్లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించారు. ఈ నేపథ్యంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్కు పార్లమెంట్ ఉభయ సభలు నివాళులు అర్పించాయి. ప్రధానిగా ఆయన చేసిన సేవలను పార్లమెంట్ సాక్షిగా కొనియాడారు. మరోవైపు మహా కుంభమేళా తొక్కిసలాట ఘటనలో మృతులకు సైతం ఉభయ సభల సభ్యులు నివాళులు అర్పించారు సైబర్ భద్రతలో సామర్థ్యాన్ని నిరూపించడానికి కేంద్రం నిరంతరం కృషి చేస్తోంది. డిజిటల్ మోసాలు, సైబర్ క్రైమ్, డీప్ఫేక్ లాంటివి సామాజిక, ఆర్థిక అంశాలతో పాటు దేశ భద్రతకు పొంచి ఉన్న సవాళ్లు అని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి ఎన్డీయే ప్రభుత్వం రూ. 12 వేల కోట్లు కేటాయించింది. ఇటీవల కన్నుమూసిన మాజీ ప్రధాని, కాంగ్రెస్ నేత మన్మోహన్ సింగ్కు శ్రద్ధాంజలి ఘటిస్తున్నాం. కుంభమేళాలో తొక్కిసలాటలో చనిపోయిన వారికి పార్లమెంట్ నివాళి అర్పిస్తోంది. రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 ఏళ్లు పూర్తి చేసుకున్నాం. 144 ఏళ్లకు ఒకసారి వచ్చే మహా కుంభమేళా జరిగే సమయంలో ఈ ఏడాది పార్లమెంట్ సమావేశం ప్రారంభించాం. వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చిన ప్రధాని మోడీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం 3 రెట్ల వేగంతో పనిచేస్తోంది. ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ మారనుంది.

ఇండియాలో ఏఐ మిషన్

భారత్ను గ్లోబల్ ఇన్నోవేషన్ హబ్గా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోంది. ఇండియాలో ఏఐ మిషన్ ప్రారంభమైంది. నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ ప్రారంభించాం. డిజిటల్ ఇండియాగా దేశాన్ని తీర్చిదిద్దే ప్రక్రియ కొనసాగుతోంది. ఎంఎస్ఎంఈల కోసం క్రెడిట్ గ్యారంటీ స్కీమ్ తీసుకొచ్చారు. ఈ బడ్జెట్లో పేదలు, మహిళలు, రైతులతో పాటు యువతకు అధిక ప్రాధాన్యత ఉండనుంది. పీఎం ఆవాస్ యోజన ద్వారా లక్షల ఇండ్లు నిర్మించి పేదలకు అందించాం. వారి సొంతింటి కలను ఎన్డీయే సర్కార్ నేర్చింది.




8వ వేతన సవరణ సంఘం ఏర్పాటు

రాజ్యాంగం అమలులోకి రాక ముందు దేశంలో అమలవుతున్న చట్టాలను కేంద్ర ప్రభుత్వం సమీక్షించి ప్రస్తుత కాలానికి తగ్గట్లుగా మార్పులు చేయనుంది. అటల్ టన్నెల్, సోన్ మార్గ్ టన్నెల్ నిర్మాణం జరిగింది. మౌలిక వసతుల అభివృద్ధిపై ఫోకస్ చేస్తున్నాం. దేశాభివృద్ధి కోసం వేగంగా నిర్ణయాలు తీసుకుంటూనే అంతర్జాతీయంగా కీలక పాత్ర పోషిస్తోంది భారత ప్రభుత్వం. ఉద్యోగుల జీతభత్యాలకు సంబంధించి 8వ వేతన సవరణ సంఘాన్ని ఏర్పాటు చేశామని రాష్ట్రపతి ముర్ము ప్రసంగంలో పేర్కొన్నారు.

సాహసోపేత నిర్ణయాలు

సంస్కరణలను వేగవంతం చేశామని.. ఒకే దేశం – ఒకే ఎన్నిక, వక్ఫ్ సవరణ బిల్లు అమలు దిశగా సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకున్నామని రాష్ట్రపతి తెలిపారు. విద్యారంగంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, నూతన విద్యా విధానంతో ఆధునిక విద్యా వ్యవస్థను ఏర్పాటుచేశామని తెలిపారు.

అమృత్ భారత్, నమో భారత్ రైళ్లు

అమృత్ భారత్, నమో భారత్ రైళ్లను ప్రవేశపెడుతున్నామని. ఆయుష్మాన్ భారత్ పథకం కింద 70 ఏళ్లు పైబడిన 6 కోట్ల మంది వృద్ధులకు ఆరోగ్య బీమా అందిస్తున్నామని రాష్ట్రపతి తెలిపారు.

మూడోసారి అధికారం.. 3 రెట్ల వేగం

మూడోసారి అధికారంలోకి వచ్చిన ఎన్డీయే ప్రభుత్వం.. గత ప్రభుత్వాల పాలనతో పోలిస్తే 3 రెట్లు వేగంతో పనిచేస్తోందని రాష్ట్రపతి అన్నారు. భారత్ త్వరలో ప్రపంచంలో మూడో ఆర్థికవ్యవస్థగా మారనుంది తెలిపారు.

# బడ్జెట్లో పేద, మధ్య తరగతికి వరాలు?

● వార్షిక పద్దుపై ప్రధాని మోదీ హింట్!

● ప్రధాని వ్యాఖ్యలతో పెరుగుతన్న అంచనాలు



డిల్లీ: పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల ప్రారంభం వేళ ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలు కొత్త చర్చకు దారితీశాయి. రేపటి బడ్జెట్లో పేద, మధ్యతరగతితో పాటు మహిళలకు పెద్దపీట వేస్తారన్న అంచనాలు పెంచేందుకు కారణమయ్యాయి. పేదలు, మధ్యతరగతిపై మహాలక్ష్మి కటాక్షం చూపించాలంటూ ఆయన పేర్కొనడం ఇందుకు నేపథ్యం. దీంతో పాటు సమ్మిళిత అభివృద్ధి పెట్టుబడులు, ఆవిష్కరణలే లక్ష్యంగా దూసుకెళుతున్నామని ఆయన పేర్కొనడంతో ప్రజాకర్షక పథకాలకు ఈసారి పెద్దపీట వేస్తారన్న అంచనాలు నెలకొన్నాయి. వృద్ధికి ఊతం ఇచ్చేలా మధ్యతరగతికి పన్ను ప్రయోజనాలు, మహిళలకు సంబంధించిన పథకాలు ప్రకటించొచ్చన్న ఆశలు రేపాయి. బడ్జెట్ వచ్చిన ప్రతిసారీ ఆదాయపు పన్ను ఊరట కల్పిస్తారంటూ వేతన జీవుల ఆశగా ఎదురుచూస్తుంటారు. అయితే వృద్ధి నెమ్మదించిన నేపథ్యంలో ఈసారి మార్పులు ఉండొచ్చన్న అంచనాలు ఉన్నాయి. కొత్త పన్ను విధానంలో శ్లాబుల సవరణ, స్టాండర్డ్ డిడక్షన్ పెంపు, రిబేట్ పెంపు వంటి అంశాలపై ఉద్యోగులు ఆశపెట్టుకున్నారు. ప్రధాని మోదీ వ్యాఖ్యలు ఒకవేళ బడ్జెట్లో ప్రతిఫలిస్తే మధ్యతరగతికి పెద్ద శుభవార్తే అవుతుంది.మహిళలకు సాధికారత కల్పించడమే లక్ష్యంగా పథకాలు ఈసారి బడ్జెట్లో ప్రకటించే అవకాశం ఉందన్న విశ్లేషకులు భావిస్తున్నారు. మహిళలకు నైపుణ్య శిక్షణ కల్పించడంతో పాటు జన్ధన్ యోజన, ముద్ర యోజన వంటి పథకాలు కేటాయింపులు పెంచడం వంటివి చేయొచ్చని భావిస్తున్నారు. మహిళా సమ్మాన్ సేవింగ్ సర్టిఫికెట్ గడువు ఈ మార్చితో ముగియనుండడంతో దాన్ని కొనసాగించడం, లేదా కొత్త పథకాన్ని తీసుకురావొచ్చని భావిస్తున్నారు.

పేదలకు సంబంధించి ఇప్పటికే ఉచిత ఆహార ధాన్యాలు, పీఎంఏవై, జాతీయ ఉపాధి హామీ పథకం వంటి పథకాలు అమలవుతున్నాయి. వీటిని కేటాయింపులు పెంచడంతో పాటు సామాజిక భద్రతను మరింత విస్తరించే అవకాశం ఉందని భావిస్తున్నారు. మరి ప్రధాని మోదీ వ్యాఖ్యలు బడ్జెట్లో ప్రతిబింబిస్తాయా? లేదా? అన్నది మరికొన్ని గంటల్లో తెలిసిపోతుంది.

# ప్రతి పేద కుటుంబానికి ఇల్లు అదే నా కల

## ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో ప్రధాని

● కేంద్రం నిర్మించిన ఇళ్లను ఆప్ కేటాయించలే ● ఆప్ అవినీతిపై చర్యలు తీసుకుంటాం
● ఢిల్లీని ఆప్ తన రాజకీయాల కోసం వాడుకుంది ● ద్వారకా ప్రాంతంలో మోడీ ఎన్నికల ప్రచారం



డిల్లీ: తనకు సొంతిల్లు లేదని, కానీ ప్రతి పేద కుటుంబానికి ఇల్లు ఉండాలన్నది తన కల అని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. తన రాజకీయ ప్రయోజనాలు నెరవేర్చుకోవడానికి ఆమ్ఆద్మీపార్టీ దేశ రాజధానిని ఒక ఏటీఎంలా మార్చిందని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో దిల్లీలోని ద్వారకా ప్రాంతంలో మోదీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆప్పై విమర్శలు గుప్పించారు.

నాకు సొంతిల్లు లేకపోయినా.. ప్రతి పేదవాడికి కాంక్రీట్ ఇల్లు ఉండాలన్న కేంద్ర ప్రభుత్వ ప్రయత్నాన్ని ఆప్ అడ్డుకుంటోంది. దిల్లీలో పేదల కోసం కేంద్రం నిర్మించిన ఇళ్లను ఆప్ కేటాయించడం లేదు. కోట్ల రూపాయలతో శీష్మహల్ను నిర్మించుకున్నవారికి ఈ పేదల బాధ అర్థంకాదు. పేదల సొంతిల్లు కలను తీర్చేందుకు ఇక్కడ భాజపా ప్రభుత్వం ఏర్పడాలి అని మోదీ అన్నారు.

మేము దిల్లీలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన వెంటనే ఆప్ అవినీతిపై చర్యలు తీసుకుంటాం. దోపిడీకి పాల్పడిన వారిని జవాబుదారీ చేస్తాం.

వారు తీసుకున్న వాటిని వెనక్కి రప్పిస్తాం. అసెంబ్లీ మొదటి సెషన్లోనే కాగ్ నివేదికను సమర్పిస్తాం. అది ఆప్ సర్కార్ కుంభకోణాలను బయటపెడుతుంది అని వ్యాఖ్యానించారు. దేశాన్ని పాలించే అవకాశాన్ని తనకు ప్రజలు పలుమార్లు కల్పించారని, అలాగే దిల్లీని పరిపాలించే అవకాశాన్ని ఇవ్వాలని ఓటర్లను కోరారు. ఆప్ అందరితో గొడవలు పెట్టుకోవడంలో బిజీగా ఉందని మండిపడ్డారు. యమునా నదిని విషతుల్యం చేశారంటూ అరవింద్ కేజ్రీవాల్ చేసిన వ్యాఖ్యలను ఉద్దేశించి మోదీ ఈ విధంగా వ్యాఖ్యానించారు.

దిల్లీ అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ దిల్లీలో యమునా నది కాలుష్యంపై రగడ నానాటికి ముదురుతోంది.

ఎన్నికలను ప్రభావితం చేయడానికి హరియాణా ముఖ్యమంత్రి కుట్రచేస్తున్నారని కేజ్రీవాల్ ఆరోపించారు.

జనవరి 15 తర్వాత ఆశ్చర్యకరంగా నీటిలో అమ్మోనియం మోతాదు అధికమైనట్లు గుర్తించాం.

దానికి మమ్మల్ని బాధ్యులను చేయాలని కుట్ర పన్నినట్లు పసిగట్టిన సీఎం ఆతిశీ ఈ విషయం ప్రజలకు తెలిసేలా చేశారు.

మేం చేస్తున్న పోరాటం వల్ల ఇప్పుడు నీటిలో అమ్మోనియం స్థాయిలు 2.1కు తగ్గాయి. దీన్నిబట్టి ఇందులో హరియాణా ప్రభుత్వ హస్తం ఉన్నట్లు స్పష్టమవుతోంది అని కేజ్రీవాల్ అన్నారు.

# సోనియా క్షమాపణ చెప్పాల్సిందే

● కాంగ్రెస్ భావజాలం ఏంటో అర్థమవుతుంది

● కాంగ్రెస్ మాజీ అధినేత్రి వ్యాఖ్యలపై బీజేపీ మండిపాటు



న్యూఢిల్లీః రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగంతో పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. అయితే రాష్ట్రపతి ప్రసంగంపై ప్రతిపక్షాలు దాడిని షురూ చేశాయి. పార్లమెంటు ప్రాంగణంలో రాష్ట్రపతి ప్రసంగంపై గాంధీ కుటుంబం చేసిన కామెంట్స్ ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. బడ్జెట్ సెషన్ సందర్భంగా రాష్ట్రపతి ప్రసంగం గురించి కాంగ్రెస్ ఎంపీ సోనియా గాంధీ మాట్లాడుతూ, ద్రౌపది ముర్ము చాలా అలసిపోయిందని.. పూర్ లేడీ అని వ్యాఖ్యానించారు. రాహుల్ గాంధీ ప్రెసిడెంట్ ప్రసంగం బోరింగ్ అని వ్యాఖ్యానించారు.అసలేం జరిగిందంటే.. రాష్ట్రపతి ప్రసంగం అనంతరం గాంధీ కుటుంబ సభ్యులు పార్లమెంట్ వెలుపలకు వచ్చారు. ఆ సమయంలో.. మీడియా వాళ్లు వారి స్పందనను తెలుసుకునే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో సోనియా తొలుత ప్రెసిడెంట్ ప్రసంగాన్ని ఫాల్స్ ప్రామిస్ అని అభివర్ణించారు. అప్పుడు పక్కనే ఉన్న రాహుల్ బోరింగ్ అని వ్యాఖ్యానించారు. ఆపై సోనియా గాంధీ బదులిస్తూ, చివరికి రాష్ట్రపతి చాలా అలసిపోయారు. ఆమె మాట్లాడలేకపోయింది. పూర్ థింగ్ అని అన్నారు. ఈ సమయంలో ప్రియాంక గాంధీ కూడా ఉన్నారు, కానీ ఆమె ఏమీ మాట్లాడలేదు.రాష్ట్రపతిపై ఈ కామెంట్స్ చేయడాన్ని బీజేపీ తీవ్రంగా ఖండించింది. ఈ వ్యాఖ్య దేశంలోని మొదటి గిరిజన మహిళా రాష్ట్రపతిని అవమానించడమేనని పేర్కొంది. ఈ వ్యాఖ్య కాంగ్రెస్ నీచ రాజకీయ స్వభావాన్ని బహిర్గతం చేస్తుందని బీజేపీ సీనియర్స్ కామెంట్స్ చేస్తున్నారు.

ఈ అంశంపై కేంద్ర మంత్రి జేపీ నడ్డా తీవ్రంగా స్పందించారు. గౌరవనీయులైన భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముపై సోనియా చేసిన కామెంట్స్ను తనతో పాటు ప్రతి బీజేపీ కార్యకర్త ఖండిస్తున్నట్లు చెప్పారు. ఇటువంటి పదాలను ఉద్దేశపూర్వకంగా వాడటం ద్వారా కాంగ్రెస్ పార్టీ పేద, గిరిజన వ్యతిరేక వైఖరి స్పష్టమైందన్నారు. గౌరవనీయులైన రాష్ట్రపతికి, భారతదేశంలోని గిరిజన సంఘాలకు కాంగ్రెస్ పార్టీ బేషరతుగా క్షమాపణ చెప్పాలని జేపీ నడ్డా డిమాండ్ చేశారు.

# రూ.లక్ష కోట్లు చెల్లించండి

● మహా సర్కారుకు కాంట్రాక్టర్ల అల్టిమేటం

● వారం రోజుల గడువు ఇస్తున్నామని ప్రకటన



ముంబై మహారాష్ట్ర ప్రభుత్వం తమకు చెల్లించాల్సిన రూ.లక్ష కోట్ల బకాయిలను వెంటనే చెల్లించాలని లేకపోతే నిరసనలు చేపడతామని ఆ రాష్ట్ర కాంట్రాక్టర్లు అల్టిమేటం జారీ చేశారు. ఈ మేరకు మహారాష్ట్ర స్టేట్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ముఖ్యమంత్రి దేవేందర్ ఫడ్నవీస్ ప్రభుత్వానికి వారం రోజుల గడువు ఇస్తూ ఒక అల్టిమేటం జారీ చేసింది.

జూలై 2024 నుండి పబ్లిక్ వర్క్స్ డిపార్ట్మెంట్ నుండి చెల్లించని బిల్లులు దాదావు రూ. 46,000 కోట్లకు చేరాయని అధ్యక్షుడు మిలింద్ భోస్లే తెలిపారు. దీని కారణంగా 4 లక్షల కాంట్రాక్టర్లు మరియు 4 లక్షల కార్మికులు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆయన వివరించారు. మా ఆందోళనలను పరిష్కరించడానికి బదులుగా, ప్రభుత్వం ప్రచారం కోసం ఉచితాలపై దృష్టి పెట్టింది అని భోస్లే ఆరోపించారు.ముంబై సర్కిల్ లోని మూడు డివిజన్లలో రూ.600 కోట్ల బిల్లులు చెల్లించలేదని ముంబై కాంట్రాక్టర్స్ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ దాదా ఇంగలే తెలిపారు. చాలా మంది చిన్న కాంట్రాక్టర్లు మరియు నిరుద్యోగ యువత అభివృద్ధి ప్రాజెక్టులలో పెట్టుబడులు పెట్టారు. అయితే, చెల్లింపులు ఆలస్యం కారణంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు.

వివిధ శాఖల వద్ద మొత్తం రూ.1,09,300 కోట్ల బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని సంఘం తెలిపింది. కాంట్రాక్టర్స్ సంఘం ప్రకారం.. పబ్లిక్ వర్క్స్ డిపార్ట్మెంట్ (రూ. 46,000 కోట్లు), జల్ జీవన్ మిషన్ (రూ. 18,000 కోట్లు), గ్రామీణాభివృద్ధి (రూ. 8,600 కోట్లు), నీటిపారుదల శాఖ (రూ. 19,700 కోట్లు), పట్టణాభివృద్ధికి రూ.17,000 కోట్లు చెల్లించాల్సి ఉంది.

ప్రభుత్వం హామీకాంట్రాక్టర్ల ఆగ్రహంపై గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి యోగేష్ కదమ్ మీడియాతో మాట్లాడారు. నిధుల పంపిణీ ఆలస్యానికి కారణం ఉందనీ.. ఎన్నికల ప్రవర్తనా నియమావళి సందర్భంగా చెల్లింపులు చేయడంలో జాప్యం జరిగిందని.. అంతే తప్ప చెల్లింపులు జరగలేదనే ఆరోపణల్లో నిజం లేదన్నారు. వచ్చే బడ్జెట్ సెషన్ లో నిధుల్ని విడుదల చేస్తామన్నారు. విడతల వారీగా పెండింగ్ బిల్లులను క్లియర్ చేసేందుకు ఆర్థిక శాఖ కసరత్తు చేస్తోందని పబ్లిక్ వర్క్స్ మంత్రి శివేంద్ర రాజే భోస్లే హామీ ఇచ్చారు.

ముంబై నగరంలో పెట్రోల్, డీజిల్పై నిషేధం ముంబై మెట్రోపాలిటన్ ప్రాంతంలో వాయు కాలుష్యం పెరిగిపోతుండడంతో పెట్రోల్, డీజిల్ వాహనాలపై నిషేధం విధించాలని మహారాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోంది.

దీనిపై సాధ్యాసాధ్యాలను పరిశీలించడానికి ఏడు సభ్యులతో కూడిన ఒక కమిటీని ఏర్పాటు చేసింది. ముంబై మెట్రోపాలిటన్ ప్రాంతం పరిధిలో థానె, రాయ్ గడ్, పాల్ఘర్ జిల్లాలు ఉన్నాయి.ఈ కమిటీకి సీనియర్ ఐఎఎస్ ఆఫీసర్ సుధీర్ కుమార్ శ్రీవాస్తవ నేతృత్వం వహించగా.. ముంబై నగర ట్రాన్స్పోర్ట్ కమిషనర్, ముంబై జాయింట్ పోలీస్ కమిషనర్ (ట్రాఫిక్), మహానగర్ గ్యాస్ మేనేజింగ్ డైరెక్టర్, మహారాష్ట్ర స్టేట్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ప్రాజెక్ట్ మేనేజర్ (మహావితరణ్), సొసైటీ ఆఫ్ ఇండియన్ ఆటోమొబైల్ మాన్యుఫ్యాక్చరర్స్ () అధ్యక్షుడు, జాయింట్ ట్రాన్స్పోర్ట్ కమీషనర్ (ఎన్ఫోర్స్మెంట్–1) సభ్యులుగా ఉంటారు. ఈ కమిటీని జనవరి 22న ప్రభుత్వం ఏర్పాటు చేయగా.. మూడు నెలల్లో పెట్రోల్, డీజిల్ నిషేధంపై అధ్యయనం చేసి.. పర్యావరణ సమస్యలు, నిషేధ ప్రభావం గురించిన వివరాలు సమర్పించాలని ప్రభుత్వం ఆదేశించింది.

# దోపిడికి గురవుతున్న బీసీలు

● ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల పేరుతో బీసీలకు తీరని అన్యాయం ● స్వాతంత్రం వచ్చినప్పటి నుండి బడుగులకు అన్యాయం ● న్యాయం జరిగేంత వరక పోరాటం ● అన్ని వర్గాలను ఏకం చేస్తాం
● న్యాయం జరిగేంత వరకు పోరాడుతాం ● ఈ ఆర్థిక దోపిడి నుంచి విముక్తి లేదా ? ● బీసీలకు న్యాయం కోసమే బీసీ ఇంటలెక్చువల్ ఫోరం ఏర్పాటు ● టి. చిరంజీవులు ఐఏఎస్,రిటైర్డ్ అధికారి




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: భారత దేశంలో నేడు ఆర్థిక అసమానతలు పెచ్చు పెరిగి పోతున్నాయి. ధనవంతులు మరింత ధనవంతులు అవుతున్నారు. పేదవారు నిరుపేదలుగా మారుతున్నారు. సంపద కొద్దిమంది చేతుల్లో కేంద్రీకృతమై ప్రజాస్వామ్య దేశం నుంచి కొద్దిమంది సంపన్నులు శాసించే దేశంగా మారుతుంది. చారిత్రకంగా చూసినట్లయితే గత 3 వేల సంవత్సరాలుగా భారతీయ వర్ణవ్యవస్థ మెజార్టీ శూద్రులకు (నేటి బిసి కులాలు) ఆస్తులు లేకుండా చేసింది. మనుస్మృతి శ్లోకం! 8.417' విశ్రద్ధం బ్రాహ్మణ: శూద్రద్ (దవ్యోసదనామ చరేత: నహి తృస్థికించింత స్వం భర్తహర్యదానో హిస: అనగా శూద్రులు ద్రవ్యం కల్గి ఉంటె బ్రాహ్మణులు నిరభ్యంతరముగ వారి నుంచి తీసుకోవచ్చును శూద్రులకు ఆస్థి ఉంచుకునే హక్కులేదు. ఆధునిక విద్య, రాజ్యాంగ హక్కుల వలన ఎవరైన ఆస్తి సంపాదించే అవకాశం ఏర్పడింది. కాని స్వాతంత్రము వచ్చి 77 సంవత్సరాలయినప్పటికీ నేటికి బిసి, ఎస్సీ, ఎస్టీ లు ఆర్థికంగా ఎదగలేక పోతున్నారు, అణచివేయబడితున్నారు. వేళ్ళూనిన వర్ణ, కుల వ్యవస్థలే దీనికి ప్రధాన కారణం. మార్క్సిజము సిద్ధాంతం ప్రకారం ఆర్థిక వ్యవస్థ అనేది ఒక ఉపనిర్మాణము. దీనిపైనే అన్ని ఉన్నత నిర్మాణాలు నిర్మింప బడతాయి కానీ ఇది భారతీయ సమాజానికి వర్తించదు. ఇక్కడ అంతా కూడా బ్రాహ్మణ, మను వాదముతో ముడిపడిన వర్ణ వ్యవస్థ, కుల వ్యవస్థల పునాదుల పైన ఆధార పడి ఉంది. పుట్టుక తోడనే మనిషి ఆస్తులు, అంతస్తులు, గౌరవం నిర్ణయించ బడుతాయి. ప్రపంచాన్ని డబ్బు శాసించవచ్చేమో గాని ఇక్కడ అంతా వర్ణ, కుల వ్యవస్థలే శాసిస్తాయి. వర్ణ వ్యవస్థలో శూద్రులు అతిశూద్రులు అట్టడుగున ఉంచడము, మను అధర్మ శాస్త్రాలు ఆస్తి హక్కు లేదనడం వలన, శారీరక శ్రమపై ఆధారపడే కులాలుగా, వృత్తులుగా మారిపోయినారు. స్వాతంత్ర్య అనంతరము కూడా మంచి విద్యాభ్యాసం లేకపోవడం, రాష్ట్రంలో 1973 వరకు, కేంద్రంలో 1993 వరకు విద్యా, ఉద్యోగాలలో రిజర్వేషన్లు లేకపోవడం, సాంప్రదాయ కులవృత్తులు ధ్వంసం కావడం ప్రభుత్వములు ఆర్థిక అభివృద్ధి పథకాలు కంటితుడువు చర్యలుగా చేపట్టడం, బ్యాంకు రుణాలు పొందలేక స్వయం ఉపాధి, వ్యాపారాలు, పరిశ్రమలు చేపట్టలేకపోవడము వారిని ఆర్థికంగా అధోపాతాళములోకి నెట్టివేసినాయి. బిసిలలో ఆర్థికంగా బాగుపడిన వారు అతి కొద్దిమంది మాత్రమే. భారత రాజ్యాంగం ఆర్థికపరమైన అసమానతలు ఉండకూడదని ఉద్దేశ్యంతో సామ్యవాదం అనే భావనకు కట్టుబడి ఉన్నామని ప్రకటించింది. అలాగే స్వాతంత్ర్యం వచ్చిన కొత్తలో అనేక భూసంస్కరణలు చేపట్టడం జరిగింది. ప్రభుత్వ రంగ సంస్థలను స్థాపించింది. ప్రైవేటు రంగ సంస్థలైన బ్యాంకులను, ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు మొదలగు వాటిని జాతీయకరణ చేయడం జరిగింది. కానీ 1991లో ప్రారంభమైన సరళీకరణ – ప్రైవేటీకరణ – ప్రపంచీకరణ వలన ప్రభుత్వ రంగసంస్థలు ప్రైవేటీకరణ, విదేశీ నిధుల పెట్టుబడులు, సహజ వనరుల దోపిడీ వలన నేడు భారతదేశంలో ఆర్థిక అసమానతలు విపరీతముగా పెరిగి పోయినవి. నేడు భారతదేశ ఆర్థిక వ్యవస్థ సుమారు నాలుగు ట్రిలియన్ల కు చేరింది. ప్రపంచంలోనే ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అయినప్పటికిని తలసరి ఆదాయంలో 194 దేశాల జాబితాలో ప్రపంచంలో 144 ర్యాంకులో ఉన్నాము. తలసరి ఆదాయం సుమరు 2500 డాలర్లు. (రూ. 220000) మెజారిటీ ఎస్సీ, ఎస్టీ, బిసిలకు 500 డాలర్స్ (రూ.43000) కూడా లేదు. అందుకే దళితులు, ఆదివాసీలు, బిసిల జీవన ప్రమాణాలలో పెద్దగా గుణాత్మక మార్పులు ఏమి జరగలేదు. పట్టణీకరణ వలన వలసలు పెరిగి నిరుద్యోగం, తక్కువ వేతనాలతో చాలీచాలని బ్రతుకులు కొనసాగిస్తున్నారు. కానీ అగ్రవర్ణాల జీవితాలలో విప్లవాత్మక మార్పులు జరిగినాయి. రాజకీయ అధికారంతో ఆర్థిక సంబంధాలు పెనవేసుకొని పోయి తిరుగులేని రాజకీయ ఆర్థిక శక్తిగా వారు ఎదిగినారు. ఏ రంగంలో చూసిన వారిదే ఆధిపత్యం. ఈరోజు భారతదేశంలో చూసినట్లయితే డిసెంబర్ 24 నాటికి యూనియన్ బ్యాంక్ అఫ్ స్విజ్జర్లాండ్ ప్రకారం 185 మంది బిలియనీర్లు గత 10 సంలలో బిలియనీర్లు 123% పెరగగా వారి సంపద 263% పెరిగి 905.8 బిలియన్లకు చేరింది. దీనికి ముఖ్యకారణము గత 10 సంలుగా అనుసరిస్తున్న ప్రభుత్వ పాలసీలు, ఆశ్రీత పెట్టుబడి దారి విదానము. అమెరికా చైనా తర్వాత డాలర్ బిలియనీర్లలో భారతదేశం మూడవ స్థానం. బిసిలు కేవలం శారీరక శ్రమ పై ఆధారపడి జీతగాళ్లు గా మిగిలారు (గిగ్ వర్కర్స్) హురున్ ఇండియా 2024 రిపోర్టు ప్రకారం 18 మంది బిలియనీర్లతో ముంబై, ఢిల్లీ తరువాత హైదరాబాద్ మూడో స్థానంలో ఉంది. ఈ 18 మంది బిలియనీర్లు కూడా అందరూ అగ్రవర్ణాల వాళ్లే. అగ్రస్థానంలో ఉన్న పదిమందిలో రెడ్లు 7, కమ్మ ఒకటి, రాజు ఒకటి, వెలమ ఒకటి మరియు రూ:1000 కోట్ల నికర ఆస్తులు ఉన్నవారు 104 మంది ఉన్నారు. వాస్తవానికి ఇది ప్రభుత్వ లెక్కల మార్కెట్ విలువ ప్రకారం కాని వాస్తవ మార్కెట్ విలువ సుమారు 10 రేట్ల వరకు ఉంటుంది. అనధికార లెక్కల ప్రకారం రూ:1000 కోట్ల నికర ఆస్తులు దాటిన వారు 5000ల మంది వరకు ఉండవచ్చును. కానీ ఇందులో ఎస్సీ/ఎస్టీ/బిసిలు 10 శాతం మించి ఉండరు. అలాగే ప్రపంచ అసమానత ప్రయోగశాల నివేదిక 2024 ప్రకారం భారతదేశంలో బ్రిటిష్ పాలనలో కూడా లేనంత ఆర్థిక అసమానతలు నేడు పెరిగాయని తేల్చి చెప్పింది. అగ్రవర్ణాల ఒక్క శాతం ప్రజల చేతిలో 40.1% భారతదేశ సంపద కేంద్రీకృతమై ఉంది. 10 శాతం అగ్రవర్ణాల చేతిలో 58% దేశ సంపద ఉండగా మెజారిటీ 50% ప్రజల చేతిలో కేవలం 15% ఉంది. బిలియనీర్లలో 88%అగ్రవర్ణాల వాళ్లే. షెడ్యూల్డ్ కులాలు, తెగల నుంచి ఒక్కరు కూడా లేరు. గత దశాబ్ద కాలంలో ఇది మరీ ఎక్కువగా పెరిగింది. ఇదే విధముగా కొనసాగితే బిసి, ఎస్సీ, ఎస్టీల బ్రతుకులు మరింత దిగజారి ఇది సామాజిక అశాంతికి నాంది పలుకుతుంది అని ఆర్థిక వేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



## ఎమ్మెల్యే గుమ్మనూరుతో కలసి అమ్మవారికి పట్టు వస్త్రాలు అందజేసిన దేవకి

సూర్య ప్రతినిధి, జనవరి 31, గుంతకల్లు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మ వారి ఆత్మర్పణ దినోత్సవం సందర్భంగా గుంతకల్లు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి గుంతకల్లు శాసనసభ్యులు గుమ్మనూరి జయరాంతో కలిసి వాసవి సత్ర సముదాయాల అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జయరాం మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆర్యవైశ్యులకు ఇచ్చిన మాట ప్రకారం అమ్మవారి ఆత్మర్పణ దినోత్సవాన్ని అధికారంగంగా నిర్వహిస్తున్నారని, అమ్మ వారి ఆశీస్సులు అందరికీ ఉండాలని ఆయన ఆకాంక్షించారు. వాసవి సత్ర సముదాయాల అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఆర్యవైశ్యులకు ఇచ్చిన హామీ ప్రకారం అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించడం ఆర్యవైశ్యులకు ఎంతో ఆనందమని అన్నారు. అదేవిధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పెనుగొండ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించడం శుభ పరిణామం అన్నారు. తిరుమల, శ్రీశైలం, విజయవాడలో అమ్మవారికి ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పించడం, అదే కోవలో కి పెనుగొండ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయం రావడం ఆర్యవైశ్యులకు గర్వకారణం అని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి దేవకి వెంకటేశ్వర్లు ధన్యవాదాలు తెలిపారు. అంతకుముందు 102 దంపతులచే హెూమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గోపు జగదీష్, పువ్వాడి చంద్రశేఖర్, నవనీత్, ఆలయ కమిటీ సభ్యులు,చైర్ పర్సన్ భవాని, ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

### ఐదేళ్లలో అంతా అస్తవ్యస్తం
# ఏడు నెలల్లో ఎన్నో చేశాం

- 374 మంది గిరిజనులకు భూ హక్కు పట్టాలు పంపిణీ
- సీఎస్ఆర్ నిధులతో నిర్మించే ఎస్టీ కమ్యూనిటీ హాల్‌కు శంకుస్థాపన
- మేదరమెట్లలో 40 లక్షల నిధులతో నిర్మించిన రోడ్లు ప్రారంభం
- గుండ్లకమ్మలో 6 లక్షల చేప పిల్లలు వదులుతాం
- విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



అమరావతి, అద్దంకి: గత 20 ఏళ్లుగా ఎటువంటి హక్కులూ లేకుండా జీవిస్తున్న అద్దంకి నియోజకవర్గ పరిధిలోని మేదరమెట్ల గ్రామానికి చెందిన 374 గిరిజన కుటుంబాలకు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ భూ హక్కు పట్టాలను శుక్రవారం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో పంపిణీ చేశారు. అదే విధంగా రూ.40 లక్షలతో నూతనంగా నిర్మాణం పూర్తి చేసుకున్న సీసీ రోడ్లను ఈ సందర్భంగా మంత్రి ప్రారంభించారు. మరో రూ.40 లక్షల నిధులతో రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. దీనితో పాటు మేదరమెట్ల



ఎస్టీ కాలనీలో సింథైడ్ ఫ్యాక్టరీ వారి సీఎస్ఆర్ నిధులతో నిర్మించనున్న కమ్యూనిటీ హాల్ కు మంత్రి గొట్టిపాటి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రచార సమయంలో ఇచ్చిన హామీ మేరకు రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను బాగు చేయడంతో పాటు తాగునీటి సమస్యనూ తీర్చుతున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడు నెలల కాలంలో ఇటువంటి అభివృద్ధి ఎంతో చేశామని చెప్పిన గొట్టిపాటి..., గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రాన్ని అస్తవ్యస్తం చేసి అభివృద్ధిని భ్రష్టు పట్టించారని ఎద్దేవా చేశారు. ఎస్టీ కాలనీలను కూడా పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తామని చెప్పిన మంత్రి... మేదరమెట్ల ఎస్టీ కాలనీలో ఇప్పటికే 180 కొత్త కరెంటు స్థంబాలను ఏర్పాటు చేశామని చెప్పారు. ఎస్టీ కాలనీలోని అన్ని కుటుంబాలకూ విద్యుత్ అందిస్తామని ఆయన స్పష్టం చేశారు.

**గ్రామాల్లోనూ సీసీ కెమెరాల రక్షణ :** పట్టణాలకు పోటీగా గ్రామాలనూ అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెప్పిన మంత్రి గొట్టిపాటి..., మేదరమెట్ల గ్రామంలోనూ త్వరలోనే 30 సీసీ టీవీ కెమెరాలను ఏర్పాటు చేసి రక్షణ చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. అదే విధంగా గుండ్లకమ్మ ప్రాజెక్టు గేట్లను విరగొట్టిన గత వైసీపీ ప్రభుత్వ నాయకులు.. ఇసుక దోపిడీ చేశారని విమర్శించారు. గుండ్లకమ్మ గేట్లను బాగు చేయించి... అందులో సుమారు 6 లక్షల చేప పిల్లలను వదులుతున్నామన్నారు. గుండ్లకమ్మను నాశనం చేయడంతో చేపల వేట ఆధారంగా జీవించే కొన్ని కుటుంబాలు... గత ఐదేళ్లుగా ఈ ప్రాంతాన్ని విడిచి వలస పోవడం తనను బాధకు గురి చేసిందని మంత్రి భావోద్వేగానికి గురయ్యారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత సంక్షేమ పెన్షన్లను పెంచడంతో పాటు పూర్తి స్థాయి వికలాంగులకు నెలకు రూ.15,000 పెన్షన్ ఇస్తున్నామన్నారు. అద్దంకి టౌన్ లో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. అదే విధంగా సుమారు రూ.1.80 లక్షలతో రోడ్లు, సైడ్ డ్రైనేజీ వ్యవస్థను కూడా పూర్తి స్థాయిలో బాగు చేస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మంత్రిని కలిసిన పలువురు గ్రామస్థులు తమ సమస్యలను విన్నవించుకోగా... మంత్రి సానుకూలంగా స్పందించారు. మేదరమెట్ల గ్రామస్తులు తనకు రికార్డ్ స్థాయి మెజారిటీ ఇచ్చారని... ఎన్నడూ దానిని మరచిపోలేనని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం దశలవారీగా అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేస్తామని మంత్రి గొట్టిపాటి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. అదే విధంగా గత ఏడు నెలల కాలంలో జరిగిన అభివృద్ధిని కూడా ప్రజలందరూ గమనించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో రెవిన్యూ, విద్యుత్ శాఖలతో పాటు వివిధ శాఖల అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## కాలం చెల్లిన వెయ్యినోటుతో కేసిఆర్ సమానం

- కట్టె లేకుండా సరిగ్గా నిలబడేలా చూసుకో
- తూలుతున్నావో.. సొలుగుతున్నావో తెలియని పరిస్థితి నీది
- ఫాంహౌజ్‌లో ఉండి జోలికాదు.. అసెంబ్లీకి రా లెక్కలు చెబుతా
- రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (జనవరి 31) : కాలం చెల్లిన వెయ్యి రూపాయల నోటుతో కేసిఆర్ సమానమని, ప్రజలకు కేసిఆర్‌కు సంబంధం తెగిపోయిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా ఫరూఖ్‌నగర్ మండలం మొగిలిగిద్ద గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల 150 వ వార్షికోత్సవ వేడుకల్లో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ బీఆర్ఎస్ అధినేత కేసిఆర్‌పై తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. కేసిఆర్ అధికారంలో ఉన్న సమయంలో మనం అప్పుల్లో లేము మనది ధనిక రాష్ట్రమని చెప్పుకుంటూ వచ్చిన కేసిఆర్ గుమ్మి కింద పందికొక్కుల్లా తయారై అన్నీ తిని కూర్చున్నారన్నారు. రైతులకు మూడెకరాల భూమి, దళిత ముఖ్యమంత్రి ఇలా వందల మాటలు చెప్పి ప్రజలకు పంగనామం పెట్టిన చరిత్ర చంద్రశేఖర్ రావుదని అన్నారు. పదేళ్లు పాలించి ప్రజల దగ్గరకు పోతే డిసెంబరులో అదికారం కోల్పోయావ్, జూన్‌లో పార్లమెంటు ఎన్నికల్లో డిపాజిట్ కోల్పోయావ్, ఇప్పుడు మతి కూడా కోల్పోయినట్లున్నావ్ అని ఎద్దేవా చేశారు. దస్థీలు గట్టినా దండాలు పెట్టినా తెలంగాణ ప్రజలను నీవు పెట్టిన గోసను భరించలేక ఇంటికి సాగనంపారని అన్నారు. అసెంబ్లీకి రాకుండా ఫాంహౌజ్‌లో పండుకుని అన్నీ గమనిస్తున్నానని అంటున్న కేసిఆర్ అబ్బోసిన ఆంబోతుల్లా కొడుకు, అల్లుడి ని రాష్ట్ర ప్రజల మీదకు వదిలారన్నారు. యమకింకరుల్లా తయారైన వారు బలి ఇచ్చే మేకపోతులా మారి ఊర్ల మీద పడి మేస్తున్నారన్నారు.

# రైతు భరోసా డబ్బులు ఎక్కడా?

- ఇది కొనసాగుతున్న పథకమే
- ఎన్నికల కోడ్ సాకుతో రైతుల పొట్టకొట్టకండి
- ఎన్నికలు గ్రాడ్యుయేట్లు, టీచర్లకే పరిమితం
- భరోసాతో ఎన్నికలను ప్రభావితం
- ఇప్పటికే ఓ దఫా రైతు భరోసా సొమ్ము ఎగొట్టారు
- అసలే అన్నదాతలు తీవ్రమైన ఇబ్బందుల్లో ఉన్నారు
- ప్రభుత్వ చేతకానితనాన్ని ఎన్నికల కోడ్ తో ముడి పెట్టొద్దు
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ డిమాండ్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఎన్నికల కోడ్ సాకుతో రైతు భరోసా పథకాన్ని నిలిపివేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తోందని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. రైతు భరోసా పథకం కొనసాగుతున్న పథకమే అయినందున ఎన్నికల సంఘం నుండి ఎలాంటి ఇబ్బందులు ఉండబోవన్నారు. పైగా జరిగే ఎన్నికలు పట్టభద్రులు, ఉపాధ్యాయులకు సంబంధించినవి అయినందును ఎన్నికలను ప్రభావితం చేసే అవకాశాలు కూడా లేవన్నారు. అవసరమైతే బీజేపీ పక్షాన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి ద్వారా ఎన్నికల సంఘానికి లేఖ పంపిందుకు కూడా సిద్ధమన్నారు. తక్షణమే అఖిల పక్ష సమావేశాన్ని నిర్వహించి రైతు భరోసా సహా ఇటీవల ప్రారంభించిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇండ్ల నిర్మాణ లబ్దిదారులను వెంటనే ఎంపిక చేసి మంజూరు చేయాలని కోరారు. ఒకవేళ ఎన్నికల సంఘం కోడ్ సాకుతో ఆయా పథకాలను నిలిపివేయాలని చూస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. ఒకవేళ ఎన్నికల సంఘం అభ్యంతరం వ్యక్తం చేస్తే అఖిలపక్షంతో కలిసి కేంద్ర ఎన్నికల సంఘాన్ని కలిసి రైతుల ఖాతాల్లో రైతు భరోసా పైసలు జమ చేసేందుకు అనుమతి తీసుకుందామని కోరారు. ఇప్పటికే ఏడాది పాటు రైతు భరోసా పైసలు అందక రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. ఈ నెలలోనైనా ప్రస్తుతం గిట్టుబాటు ధర రాక, పంట పెట్టుబడులు పెరిగి రైతులు తీవ్రమైన ఇబ్బందుల్లో ఉన్నారని, ఈ తరుణంలో చేతికందే సొమ్మును కూడా ఆపేస్తే రైతు నోట్లో మట్టికొట్టినట్లే అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతోపాటు రాష్ట్రవ్యాప్తంగా 40 లక్షల మంది రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్నారని, వీరిలో 40 వేల మందికి మాత్రమే మంజూరు చేసి మిగిలిన 99 శాతం మంది పేదల కడుపు కొట్టడం అమానవీయమన్నారు. అట్లాగే వ్యవసాయ భూమిలేని 10 లక్షల మంది కూలీల కుటుంబాల బ్యాంకుల్లో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఎకరాకు రూ.6 వేల చొప్పున డబ్బులు జమ చేస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం 20 వేల 336 మంది ఖాతాల్లోనే డబ్బులు జమ చేసి, మిగిలిన 9 లక్షల 79 వేల మందికిపైగా కూలీలకు జమ చేయకపోవడం అన్యాయమన్నారు. అట్లాగే రాష్ట్రవ్యాప్తంగా ఇండ్ల కోసం అందిన 70 లక్షలకు పైగా దరఖాస్తుల్లో ... దాదాపు 40 లక్షల మంది పేదలు ఇండ్లకు అర్హులని తేలితే ఇప్పటి వరకు 72 వేల 406 మందికి మాత్రమే ఇండ్ల మంజూరు పత్రాలను అందజేసి, మిగిలిన వారిని ఎంపిక చేయకపోవడం దుర్మార్గమన్నారు. తక్షణమే ప్రతి ఒక్క లబ్దిదారుడికి రైతు భరోసా సొమ్ము వేయడంతోపాటు మిగిలిన 3 పథకాలకు సంబంధించి లబ్ది చేకూర్చే ప్రక్రియను కొనసాగించాలని డిమాండ్ చేశారు.

### జాబీతాలో లేని ఒబిసిలను
## బీసీలలో చేర్చే ప్రతిపాదన



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో గల బీసీ కులాలలో లేని ఓసి కులాలను ఓబీసీ కులాల్లో చేర్చే ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వం సూచించింది. రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో బీసీ కమిషన్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా పర్యటనలో పలు కులాల పేరు మార్పు అభ్యంతరాలు తదితర వాటిపై చర్చ జరిగింది. సెంట్రల్ ఓబీసీ లిస్ట్ లో లేని 40 కులాలను సెంట్రల్ ఓబీసీ లో చేర్చే విధంగా మరోసారి కేంద్రానికి ప్రతిపాదనలు పంపారు. రాష్ట్ర బీసీ కమిషన్ ఛైర్మన్ నిరంజన్, బీసీ కమిషన్ సభ్యులు సచివాలయంలో రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో భేటీ అయ్యారు. ఇప్పటికే బీసీ కమిషన్ 10 ఉమ్మడి జిల్లాల పర్యటన తరువాత వచ్చిన విజ్ఞప్తుల మేరకు కొన్ని కులాల పేర్లు మార్పు మరియు ఏమైనా అభ్యంతరాలుంటే స్వీకరించిన తరువాత వచ్చిన అన్ని అంశాలను బిసి కమీషన్ ఛైర్మన్ నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాశ్, తిరుమలగిరి సురేందర్, బాల లక్ష్మీ రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారి తో కలిసి అన్ని విషయాలు సవివరంగా చర్చించినారు. వివిధ విజ్ఞప్తులను వాటి పర్యవసానాలను మంత్రి గారితో కూలంకషంగా చర్చించడం జరిగింది. సెంట్రల్ ఓబీసీ లిస్ట్ లో లేని 40 కులాలను సెంట్రల్ ఓబీసీ లస్ట్ లో చేర్చే విధంగా కేంద్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ప్రభుత్వం తరపున మరోసారి ప్రతిపాదన పంపాలని నిర్ణయించటం జరిగింది. బిసిల అభ్యున్నతికి కమీషన్ మంత్రిత్వ శాఖ చర్చలు జరిపి కొన్ని కీలక అంశాలతో ముందుకు పోవాలని నిర్ణయించడం జరిగింది. ఈ సమావేశంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శ్రీధర్ , మెంబర్ సెక్రటరీ బాల మాయాదేవి ఇతర అధికారులు పాల్గొన్నారు.



# కేసీఆర్‌వి ఫాం హౌస్ కలలు

- కేసీఆర్‌వి ఉత్తర కుమార ప్రగల్భాలే
- టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఫాం హౌస్‌లో కూర్చొని ఉత్తర కుమార ప్రగల్భాలు పలుకుతున్నారు. స్థానిక సంస్థల్లో ఆ పార్టీకి అభ్యర్థులు కూడా దొరికే పరిస్థితి లేకపోవడంతో కేసీఆర్ అభ్యర్థుల కోసం ఇటువంటి ఉత్తర కుమార ప్రగల్భాలు పలుకుతున్నారు. ప్రజలు ఫాం హౌస్ పాలన... గడీల పాలన కోరుకోవడం లేదు. ప్రజా పాలన.. ఇందిరమ్మ రాజ్యాన్ని కోరుకుంటున్నారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో సాధించలేని ప్రగతిని కాంగ్రెస్ ఏడాది పాలనలో సాధించడంతో ఆయన దిక్కుతోచక మాట్లాడుతున్నారు. ఆయన వాస్తవ పరిస్థితులకు భిన్నంగా మాట్లాడుతున్నారు. ఇప్పటికే ఢిల్లీ లిక్కర్ స్కాంలో కూరుకుపోయిన కేసీఆర్ కుమార్తె కవితపై ఇప్పుడు మరో లిక్కర్ స్కాం ఆరోపణలు రావడంతో ఆయన ఆ అంశాన్ని పక్కదారి పట్టించేలా మాట్లాడుతున్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు గద్దెదింపినా, 2024 పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క సీటూ దక్కకపోయినా గుణపాఠం నేర్వని కేసీఆర్ ఫాం హౌస్‌లో పగటి కలలు కంటున్నారు. అసెంబ్లీకి రాకుండా ప్రతిపక్ష నేతగా విఫలమైన కేసీఆర్, కాంగ్రెస్ విఫలమైందని వ్యాఖ్యానించడం హాస్యాస్పదం. కాంగ్రెస్ ఏడాది పాలనలో 50 వేలకుపైగా ఉద్యోగాలు భర్తీ చేయడం ఆయనకు కనిపించడం లేదా? కేసీఆర్ ప్రభుత్వం చేసిన అప్పులతో రాష్ట్ర ఖజానా ఖాళీ అయిన ఇచ్చిన మాట ప్రకారం రైతు రుణమాఫీ, రైతు భరోసా, వరికి బోనస్, ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్‌ది. బీఆర్ఎస్ పదేళ్ల పాలనతో రేషన్ కార్డుల కోసం నిరుపేదలు ఎదురుచూస్తే పట్టించుకోని కేసీఆర్, కాంగ్రెస్ ప్రభుత్వం 40 లక్షల వరకు రేషన్ కార్డులు ఇస్తుంటే తట్టుకోలేకపోతున్నారు. కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధితో బీఆర్ఎస్ ఉనికికే ప్రమాదం ఏర్పడడంతో, రాబోయే స్థానిక ఎన్నికల్లో ఆ పార్టీకి అభ్యర్థులే కరువైన నేపథ్యంలో ఆయన కాంగ్రెస్‌పై అవాకులు చెవాకులు పలుకుతున్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనపై, ఏడాది కాంగ్రెస్ పాలనపై చర్చకు ఎన్ని సార్లు సవాలు విసిరినా స్పందించని కేసీఆర్ పామ్‌హౌస్‌లో కూర్చొని ఉత్తర కుమార ప్రగల్భాలు పలుకుతున్నారు.

## ప్రజాస్వామ్యానికి బీజేపీ వ్యతిరేకం



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రాష్ట్రపతి ప్రసంగం అత్యంత నిరాశాజనకంగా ఉందని కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి పేర్కొన్నారు. ఆమె ప్రసంగం కొత్త సీసాలో పాత వైన్ పోసినట్లుగా ఉందని తెలిపారు. ప్రధాని మోదీ అమలు చేస్తున్న కార్యక్రమాలు అందులో పొందుపరిచినట్లుగా ఉందని అభిప్రాయపడ్డారు. రాష్ట్రపతి ప్రసంగంపై శుక్రవారం న్యూఢిల్లీలో ఎంపీ మల్లు రవి విలేకర్లతో మాట్లాడుతూ.. దేశం యథార్థ స్థితిలో కొనసాగి పరిస్థితి కనిపిస్తుందని చెప్పారు. దేశంలో ప్రజలు రెండు సమస్యలను ఎదుర్కొంటున్నారన్నారు. ఒకటి నిత్యావసర వస్తువుల ధరలు అయితే మరొకటి నిరుద్యోగమని ఆయన స్పష్టం చేశారు. నిరుద్యోగులంతా బ్యాంకుల్లో రుణం తీసుకోని.. మీ ఉద్యోగాలు మీరే చేసుకోండని చెప్పే విధంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్మ ప్రసంగం ఉందన్నారు. దేశంలో నిరుద్యోగులు తీవ్ర నిరాశలో ఉన్నారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అలాగే దేశంలో నిత్యావసర వస్తువులు, కూరగాయలు, ఉప్పు, పప్పుల ధరలు తగ్గిస్తామని.. ఆ దిశగా చర్యలు చేపడతామని కానీ తన ప్రసంగంలో రాష్ట్రపతి ఎక్కడా చెప్పలేదని చెప్పారు.

# జనగణనలో కులగణన

రాజ్యసభ ఎంపీ ఆర్ క్రిష్ణయ్య

- ఓబీసీ జాతీయ సెమినార్లు
- ఓబీసీ బీసీలకు అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బి.సి లకు అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, బి.సి.లకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ జాతీయ సెమినార్లు జరపాలని ఫిబ్రవరి 6 మరియు 7న చలో ఢిల్లీ కార్యక్రమం ఏర్పాటు చేసి చేసినట్లు రాజ్యసభ జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య తెలిపారు. ఈ కార్యక్రమానికి కార్యక్రమానికి ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ, కర్నాటక, ఒరిస్సా రాష్ట్రాల నుండి పెద్ద యెత్తున పోల్గొంటారని తెలిపారు. ఈ ఛలో డిల్లీ కార్యక్రమానికి సంబందించిన వాల్ పోస్టర్ ను ఆర్. కృష్ణయ్య విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి సుగుణవతి, గుజ్జ కృష్ణ అధ్యక్షత వహించారు. ఈ సెమినార్ లో వివిధ పార్టీలకు చెందిన పార్లమెంట్ సభ్యులు పాల్గొంటారని తెలిపారు. అన్ని రాజకీయ పార్టీలు బి సి లను ఓటు బ్యాంకు గా వాడుకుంటున్నారు. రాజ్యాధికారంలో వాట ఇవ్వకుండా 76 సం.లుగా అన్యాయం చేస్తూన్నారు. జెండాలు మోసుకుంటు, జిందాబాద్ ల నినాదాలు ఇస్తూ బిసిలను వాడుకుంటున్నారని అన్నారు. బిజెపి పార్టీ బీసీ వర్గానికి చెందిన నరేంద్ర మోడీని ప్రధానమంత్రిగా చేశారు. ఇటివల నలుగురు గవర్నర్లు బి.సి వర్గానికి చెందిన వారిని నియమించారు. జాతీయ బీసీ కమిషన్‌కు రాజ్యాంగ బద్ధమైన హెూదా ఇచ్చారు. కేంద్రంలో బి.సి రిజర్వేషన్లను వర్గీకరించడానికి కమిషన్ ను నియమించాలి.

ఇంకా మిగిలింది బీసీలకు చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించి బీసీలకు సామాజిక న్యాయం కల్పించామన్నారు. కేంద్రంలో బి.సి.లకు ప్రత్యక మంత్రిత్వ శాఖ పెట్టాలి మనది ప్రజాస్వామ్య దేశం. ఈ దేశం లో ని ప్రతి కులానికి, సామాజిక వర్గానికి వారి వారి జనాభ ప్రకారం విద్య ఉద్యోగ రాజకీయ రంగాలలో ప్రాతినిధ్యం కల్పించడం ప్రజాస్వామ్య మౌలిక లక్షణం. బీసీలకు విద్య ఉద్యోగాలలో రిజర్వేషన్లు కల్పించారు. కానీ రాజకీయ రంగంలో బీసీలకు రిజర్వేషన్లు కల్పించలేదు. రాజ్యాంగ రచన సమయంలోనే బి.సి లకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలి. కానీ కల్పించలకుండ అన్యాయ చేశారు. 75 సంవత్సరాల కాలంలో 121 సార్లు రాజ్యాంగ సవరణ బిల్లును పార్లమెంటులో పెట్టారు కానీ బీసీలకు రాజ్యాధికారం లో వాటా కల్పించడానికి పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టలేదు. ఈ సమావేశంలో క్రింది తీర్మానాలను ఆమోదించింది. పార్లమెంట్‌లో బిసి బిల్లు పెట్టి అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికలలో 50 శాతం రిజర్వేషన్లు పెట్టాలి. బిసిల విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లను 25 శాతం నుంచి 50 శాతం పెంచాలి. త్వరలో జరుపబోయే జనాభా గణనలో కులాల వారి లెక్కలు తీయాలి. బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలి. ఈ మేరకు రాజ్యాంగాన్ని సవరించాలి. బి.సిల విద్య – ఉద్యోగ రిజర్వేషన్లు పై యున్న క్రిమిలేయర్ ను తొలగించాలి. బి.సి లకు పారిశ్రామిక పాలసీ లో 50 శాతం కోటా ఇవ్వాలి. కేంద్రం లో బి.సి లకు ప్రతేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేసి 2 లక్షల కోట్లతో ప్రతేక అభివృద్ధి పథకం ప్రకటించాలి.

హై కోర్టు – సుప్రీంకోర్టు జడ్జిల నియమాకంలో బీసీ ఎస్సీ ఎస్టీ– రిజర్వేషన్లు ప్రవేశపెట్టాలి. ప్రైవేటు రంగం లో బీసీ ఎస్సీ ఎస్టీ లకు రిజర్వేషన్లు ప్రవేశపెట్టాలి. 2 లక్షల కోట్లతో బి సి సబ్ – ప్లాన్ ఏర్పాటు చేయాలి. రాష్ట్రంలో బి సి కార్పొరేషన్ కు సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తు చేసిన 5 లక్షల 77 వేల మందికి వెంటనే రుణాలు మంజూరు చేయాలి. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వాగ్దానం చేసిన 119 బిసి రెసిడెన్షియల్ పాటశాలలు వెంటనే మంజూరు చేయాలి. ఇంజినీరింగ్ /మెడిసిన్ / ఫార్మసి / ఎంబీఏ, పిజీ, / డిగ్రీ కోర్సులు చదివే బీసీ/ ఈ బీసీ విద్యార్థులకు పూర్తి ఫీజులు మంజూరు చేయాలని పేర్కొన్నారు.

### కోటి ఎకరాల సేద్యం చేసిన
# కేసీఆర్‌ది కష్టం



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కేసీఆర్ నాయకత్వంలో అవిశ్రాంతంగా పని చేస్తేనే కోటి ఎకరాల మాగాణంగా మారిందని ఎమ్మెల్సీ కవిత చెప్పుకొచ్చారు. ఎంతో మంది మేధావుల, ఇంజనీర్ల కృషి ఫలితమే అనేక ప్రాజెక్టుల నిర్మాణమన్నారు. తెలంగాణ సమగ్రాభివృద్ధిలో నీటి వనరులు ఒక ప్రధాన అంశంగా పెట్టుకొని ముందుకెళ్లామని కానీ ఈ ప్రభుత్వం జలవనరుల రంగాన్ని విర్మిస్తోందని మండిపడ్డారు.

నీళ్ళ మీద రేవంత్ రెడ్డి ప్రభుత్వం నీచ రాజకీయం చేస్తోందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో “నీళ్లు – నిజాలు”పై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. నీటి విషయాల్లో రాజకీయం చేయడం మానేసి నిజాలు చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ బురద రాజకీయానికి గోదావరి వరద'ను కూడా తట్టుకొని మేడిగడ్డ బ్యారేజీ మేరునగధీరుడిలా నిల బడిందన్నారు. కేసీఆర్ పూర్తి చేసిన ప్రధాన ప్రాజెక్టుల్లో మిగిలి ఉన్న చిన్న చిన్న పనులను ప్రభుత్వం పూర్తి చేయాలన్నారు. రాజకీయాలకు అతీయంగా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాజనీతజ్ఞతను ప్రదర్శించాలన్నారు.

## ఉల్లాసంగా, ఉత్సాహంగా, ఆరోగ్యంగా ..

- విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య
- అట్టహాసంగా ప్రారంభమైన విజ్ఞాన్ బాల మహెూత్సవ్
- చిన్నారులకు రాష్ట్రస్థాయిలో ఆటల పోటీలు
- 5 వేల మందికి పైగా పాల్గొన్న విద్యార్థులు



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో: విద్యార్థులు ఎల్లప్పుడు ఉల్లాసంగా, ఉత్సాహంగా, ఆరోగ్యంగా ఉండాలని విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య అన్నారు. గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో చిన్నారుల కోసం మొట్టమొదటి సారిగా నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి బాల మహెూత్సవ్ కార్యక్రమాన్ని శుక్రవారం అట్టహాసంగా ప్రారంభించారు. రాష్ట్రం నలుమూలల నుంచి విచ్చేసిన విద్యార్థులు ముందుగా “విజ్ఞాన్ బాల మహెూత్సవ్%-%2కే25”లో మార్చ్ ఫాస్ట్ నిర్వహించారు. అనంతరం ముఖ్య అతిథులు జ్యోతి ప్రజ్వలన నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ చిన్నారులు మొబైల్ ఫోన్‌ను సాధ్యమైనంత తక్కువగా వినియోగించాలన్నారు. అదే విధంగా జంక్ ఫుడ్ తినకుండా సంప్రదాయ వంటలను మాత్రమే తీసుకోవాలన్నారు. విద్యార్థులు ప్రతి రోజు గ్రౌండ్‌లో ఆటలు ఆడుకోవాలన్నారు. ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకుంటూ చదువులో బాగా ఫోకస్ చేయాలన్నారు. విద్యార్థులు ఫిజికల్‌గా ఫిట్‌గా ఉన్నట్లైతే మెంటల్‌గా స్ట్రాంగ్‌గా ఉంటారని తెలిపారు. ఇలాంటి బాల మహెూత్సవాలను నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, ఒకరితో మరొకరు ఎలా మెలగాలి? బృంద సమూహంగా ఎలా పనిచేయాలనే విషయాలు తెలుస్తాయన్నారు. ఎవరైతే ఇటువంటి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటారో వారే అందరికంటే ముందుగా జీవితంలో స్థిరపడుతారని పేర్కొన్నారు.

**కృషి చేసిన వారే ఉన్నత స్థానాలకు : వర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్...**



జీవితంలో కష్టపడి పనిచేయడంతో పాటు బాగా కృషి చేసిన వారే ఉన్నత స్థానాలను అధిరోహిస్తారని వర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ అన్నారు. మీ కలల సాకారానికి అంకితభావంతో కృషి చేస్తే ఉన్నతంగా ఎదిగే శక్తి సామర్థ్యాలు మీలో ఉన్నాయని అన్నారు. క్రీడలు శారీరక ఉల్లాసానికే కాకుండా మానసిక ఉల్లాసానికి కూడా దోహదపడుతాయని అన్నారు. శారీరక, మానసిక ధృఢత్వంతో పాటు స్నేహ సంబంధాలు మెరుగుకు క్రీడలు దోహదం చేస్తాయన్నారు. చదువుతో పాటు క్రీడలు, సృజనాత్మకత అంశాలపై ప్రావీణ్యం సాధించినప్పుడే సంపూర్ణ విద్యార్థులు అవుతారని పేర్కొన్నారు.

**50కు పైగా ఈవెంట్ల నిర్వహణ...**

విజ్ఞాన్స్ యూనివర్సిటీ ప్రతిష్టాత్మకంగా తొలిసారిగా నిర్వహిస్తున్న బాల మహెూత్సవ్‌లో జూనియర్స్ ( 5 నుంచి 7 వ తరగతి), సీనియర్స్ (8 నుంచి 10వ తరగతి ) విద్యార్థులకు మొత్తం 50కు పైగా ఈవెంట్లను నిర్వహించారు. ముందుగా స్పోర్ట్స్ ఫీట్‌లో బాలురకు వాలీబాల్, కబడ్డీ, ఖో ఖో, 100 మీటర్లు, 800 మీటర్లు, 4“ 100 మీటర్ల రిలే నిర్వహిస్తామన్నారు. చిన్నారి బాలికలకు వాలీబాల్, కబడ్డీ, ఖో ఖో, 100 మీటర్లు, 800 మీటర్లు, 4“ 100 మీటర్ల రిలే పోటీలు నిర్వహించారు. వీటితో పాటు మ్యూజిక్ ( క్లాసికల్ సింగింగ్ సోలో, సింగింగ్ ఐడల్ లిటిల్ చాంప్, గ్రూప్ సింగింగ్, ఇన్స్ట్రుమెంట్ సోలో), డాన్స్ ( క్లాసికల్, వెస్టన్, ఫోక్ గ్రూప్), లిటరరీ ( ఎస్సే రైటింగ్, లెటర్ రైటింగ్, జనరల్ క్విజ్, ఎలక్యూషన్), ఫైన్ ఆర్ట్స్ ( స్పాట్ పేయింటింగ్, క్లే మోడల్లింగ్) పోటీలు నిర్వహించారు. **పోటాపోటీగా క్రీడలు :** రాష్ట్ర స్థాయి విజ్ఞాన్ బాల మహెూత్సవ్‌లో భాగంగా నిర్వహిస్తున్న పోటీల్లో విద్యార్థులు నువ్వా నేనా అన్నట్లు పోటీపడుతున్నారు. అథ్లెటిక్స్‌లో భాగంగా 100 మీటర్లు, 400 మీటర్లు, 800 మీటర్ల పరుగు పందేలాను నిర్వహించారు. వీటితో పాటు వాలీబాల్, బ్యాడ్మింటన్, కబడ్డీ, ఖోఖో, ఫుట్‌బాల్, టేబుల్ టెన్నిస్, చెస్ పోటీలను నిర్వహించారు. విజ్ఞాన్ బాల మహెూత్సవ్‌లో భాగంగా నిర్వహిస్తున్న పోటీలన్నీ కూడా సెమీ ఫైనల్స్‌కు చేరుకున్నాయి. నేడు ఫైనల్స్ మ్యాచ్‌లు జరగనున్నాయి. కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు పాల్గొన్నారు.

# నేరాల రేటు తగ్గింది

- మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలు 9.5 శాతం తగ్గాయి
- రోడ్డు రోడ్డు ప్రమాదాలు తగ్గుముఖం పట్టాయి
- 35 ఏళ్లుగా పోలీస్ సేవలు సంతృప్తికరంగా అందించాను

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపులో ఉన్నాయని ఏపీ డీజీపీ ద్వారక తిరుమల రావు తెలిపారు. ఏడు నెలలుగా ఏపీ డీజీపీగా పని చేస్తున్నానని.. 35 ఏళ్లుగా పోలీస్ సేవలు సంతృప్తికరంగా అందించాను అనే తృప్తి తనకు ఉందని చెప్పారు. తాను సంతృప్తికరంగా సర్వీసును ముగిస్తున్నానని అన్నారు. సైబర్ క్రైమ్ తప్ప మిగతా వాటిలో నిందితులను గుర్తిస్తున్నామని అన్నారు సైబర్ క్రైమ్ తప్ప అన్నీ కంట్రోల్‌లో ఉన్నాయని చెప్పారు. వరదల సమయంలో కూడా పోలీసులు మెరుగైన సేవలు అందించారని గుర్తుచేశారు. టెక్నాలజీని అందిపుచ్చుకుని ముందుకు వెళ్తున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవల నేరాల రేటు తగ్గిందని చెప్పారు. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలు 9.5 శాతం తగ్గాయన్నారు. రోడ్డు సేఫ్టీపై ప్రత్యేక దృష్టి పెట్టడంతో రోడ్డు ప్రమాదాలు తగ్గుముఖం పట్టాయన్నారు. సీసీ కెమెరాలను ప్రజల భాగస్వామ్యంతో కలిసి ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. ఇప్పటి వరకు 25 వేల కెమెరాలు ఏర్పాటు చేశామని చెప్పుకొచ్చారు. మార్చి 31వ తేదీ నాటికి లక్ష కెమెరాలు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. డ్రోన్స్‌ను కూడా దాతల సాయంతో అన్ని ప్రాంతాల్లో అందుబాటులోకి తెచ్చే యత్నం చేస్తున్నామని చెప్పారు. ఏపీ, తెలంగాణలో ఉన్న ఫింగర్ ప్రింట్ వ్యవస్థ ముందుందని ఏపీ డీజీపీ ద్వారక తిరుమల రావు పేర్కొన్నారు.

# వృద్ధి రేటు ఉరకలు



**పార్లమెంట్లో నిర్మలమ్మ ఆర్థిక సర్వే రిపోర్ట్**
**రానున్న రోజుల్లో దేశ జీడీపీ వృద్ధిరేటు ఆశాజనకం**
**పలు రంగాల్లో పెట్టుబడులకు మంచి ఫూచర్..**

**దేశవాసులలంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్న కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. సమావేశాల్లో ఎటువంటి నిర్ణయాలు వెలువడతాయి, మధ్యతరగతికి ఏమైనా ఊరటలు కలుగుతాయేమో అని అనేక వర్గాలు ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో వచ్చే ఏడాది దేశ ఆర్థిక స్థితిగతుల్ని అంచనా వేస్తూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ 2025 ఆర్థిక సర్వే పత్రాలను పార్లమెంట్లో ప్రవేశపెట్టారు. ఇందుకు సంబంధించిన వివరాలలోకి వెళితే...**

2024 జులైలో సాధారణ ఎన్నికలు ముగిసిన తర్వాత 2024-25 ఏడాదికి ఆర్థిక సర్వేను ఆరు నెలల స్వల్ప కాలిక వ్యవధిలో నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టారు. ఇప్పుడు మరోమారు పూర్తి ఆర్థిక ఏడాదికి.. ఆర్థిక సర్వేను ప్రవేశపెట్టారు. ప్రస్తుతం వెలువడిన ఆర్థిక సర్వే అంచనాల ప్రకారం, ప్రపంచ అస్థిరతలు కొనసాగుతున్న వేళ 2026లో దేశ జీడీపీ వృద్ధిరేటు ఆశాజనకంగానే ఉంటుందని తెలిపింది. వివిధ అంశాల్ని పరిగణలోకి తీసుకుని.. వచ్చే ఏడాది 6.3% %-% 6.8% మధ్య వృద్ధి రేటు నమోదు ఉంటుందని ఈ నివేదిక వెల్లడించింది.
ఆర్థిక మంత్రి ఈరోజు ప్రవేశపెట్టిన ఆర్థిక సర్వే ప్రకారం, మంచి లాభాల కోసం స్టాక్ మార్కెట్ ఇన్వెస్టర్లు ఆటో, బ్యాంకింగ్, రియల్ ఎస్టేట్, ఇన్ఫ్రాస్ట్రక్చర్, క్యాపిటల్ గూడ్స్, మ్యానిఫ్యాక్చరింగ్ సెక్టార్స్ కి చెందిన క్వాలిటీ స్టాక్స్ ని కొనుగోలు చేయడానికి ప్రయత్నించాలని స్టాక్ మార్కెట్ నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

**భారత జీడీపీ వృద్ధి రేటు :** అన్ని రంగాలు మంచి మన పనితీరు కనబరిచాయని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటుకు తెలియజేశారు. వ్యవసాయ రంగంలో వృద్ధి రేటు ఆశాజనకంగా ఉందని తెలిపిన మంత్రి.. పారిశ్రామిక రంగం కూడా మహమ్మారి కరోనా ముందు నాటి పరిస్థితి కంటే మెరుగ్గానే ఉందని వెల్లడించారు. ఇక ఆర్థిక అభివృద్ధి రేటులో సేవల రంగానికి ప్రత్యేక పాత్ర ఉంటుంది. అలాంటి సేవా రంగంలోసర్వే ప్రకారం.. 2025-26 ఆర్థిక సంవత్సరంలో అంతర్జాతీయంగా అనిశ్చితి నేపథ్యంలో.. భారత జీడీపీ వృద్ధి రేటు 6.3-6.8 శాతం రేంజ్లో ఉంటుందని అంచనా వేశారు. ఇక వచ్చే ఆర్థిక సంవత్సరం కూడా వినియోగం స్థిరంగానే ఉండొచ్చుని.. తద్వారా ద్రవ్యోల్బణం కూడా అదుపులోనే ఉంటుందని ఆర్థిక సర్వేలో అంచనా వేసినట్లు రిపోర్ట్లో వెల్లడించారు ఆర్థిక మంత్రి. రూరల్ డిమాండ్ను మరింత ముందుకు తీసుకెళుతుందని ఆర్థిక సర్వే పేర్కొంది. జులై- సెప్టెంబర్ త్రైమాసికంలో రియల్ టర్మ్స్ భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధి రేటు 5.4 శాతంగా నమోదైందని.. ఇది రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అంచనా వేసిన 7 శాతం కంటే తక్కువ అని ఆర్థిక సర్వేలో ఉంది. ఇదే విధంగా ఏప్రిల్- జూన్ త్రైమాసికంలో కూడా.. జీడీపీ వృద్ధి రేటు కేంద్ర బ్యాంకు అంచనాల్ని అందుకోలేదని తెలిపింది. బలమైన వృద్ధిరేటు కొనసాగుతుందని ఈ ఆర్థిక సర్వే అంచనా వేసింది.



వివిధ ప్రభుత్వ కార్యక్రమాలు ద్రవ్య విధాన చర్యలు ఫలితంగా 2024 లో 5.4% నుంచి ఏప్రిల్ -సెప్టెంబర్ 2025 నాటికి 4.9 శాతానికి ద్రవ్యోల్బణం తగ్గింది. సరఫరా గొలుసులో అంతరాయం, విపరీతమైన వాతావరణ పరిస్థితులు కారణంగా తగ్గిపోయిన పంటల ఉత్పత్తి.. భారత ఆహార ద్రవ్యోల్బణానికి ముఖ్య కారణాలుగా సర్వే అంచనా వేసింది. వాణిజ్య బ్యాంకులు నిరర్థక ఆస్తులు నిష్పత్తిలో స్థిరమైన క్షీణత కొనసాగిందని సర్వే హైలెట్ చేసింది.

**ఆర్థిక సర్వే అంటే ఏమిటి? :** ఆర్థిక సర్వే అనేది నిర్దిష్ట రంగాలపై.. నిర్దిష్ట దృష్టితో ఆర్థిక వ్యవస్థ వివరణాత్మక విశ్లేషణను అందించే పత్రం. ఇది రెండు భాగాలుగా ఉంటుంది. ఇందులో మొదటి పార్టు.. ఆర్థిక పనితీరును అంచనా వేస్తుంది. దేశ ఆర్థిక విధానాలు, స్థూల ఆర్థిక సూచికలను ఇందులో హైలైట్ చేస్తుంది. రెండో పార్టులో.. జీడీపీ పెరుగుదల, ద్రవ్యోల్బణం, వాణిజ్యానికి సంబంధించిన అంచనాలతో పాటు విద్య, పేదరికం, వాతావరణ మార్పు వంటి సామాజిక-ఆర్థిక సమస్యలను విశ్లేషిస్తుంది.

**ఆర్థిక సర్వే నివేదికను డౌన్లోడ్ చేయడం ఎలా? :** ఈరోజు పార్లమెంటులో ఆర్థిక సర్వే నివేదికను నిర్మలా సీతారామన్ సమర్పించడం పూర్తయిన వెంటనే, అది ఆన్లైన్లో అప్లోడ్ చేస్తారు. ఇది ప్రభుత్వానికి చెందిన ఇండియా బడ్జెట్ వెబ్సైట్ నుండి డౌన్లోడ్ చేసుకోవచ్చు. దాని లింక్ ఇక్కడ ఉంది: indiabudget.gov.in/economicsurvey/index.php ఈ లింక్లో మీరు మునుపటి సంవత్సరాల ఆర్థిక సర్వే నివేదికలను చూడవచ్చు. డౌన్లోడ్ చేసుకోవచ్చు.




**పనివేళల పెంపుపైనా :** అనధికారికంగా.. ఎక్కువ పని గంటలతో ఉత్పాదకత పెరిగినా.. వారానికి 55-50 గంటల మధ్య పని చేయడం ఆరోగ్యాన్ని దెబ్బ తీయడమేనని డబ్ల్యూహెచ్వో-ఐఎల్వో సంయుక్త అధ్యయన నివేదిక స్పష్టం చేసింది" అని ఆర్థిక సర్వే వెల్లడించింది. అలాగే.. సుదీర్ఘంగా ఒకే దగ్గర ఎక్కువ గంటలు పని చేయడం మానసిక ఆరోగ్యాన్ని క్షీణింపజేస్తుందని సపెయిన్ లాబ్స్ సెంటర్ ఫర్ హుమన్ బ్రెయిన్ అండ్ మైండ్ స్టడీ రిపోర్ట్ను ఎకనామిక్ సర్వే హైలెట్ చేసింది. ఇక.. పని గంటలపై పరిమితులు విధించడం ఆర్థిక వృద్ధికి అవాంతరాన్ని కలిగించొచ్చని సర్వే అభిప్రాయపడింది. అలాగే కార్మికుల సంపాదన సామర్థ్యాన్ని దెబ్బ తీసే అవకాశం లేకపోలేదని తెలిపింది. కాబట్టి సౌకర్యవంతమైన పని గంటల విధానం భారతదేశాన్ని ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా ఉంచుతుందని.. ఈ చర్యలతో చిన్న, మధ్య తరహా పరిశ్రమల వృద్ధికి తోడ్పడుతుంది అని ఆర్థిక సర్వే సూచించింది.

**పెరుగుతున్న ఆహార ద్రవ్యోల్బణం :** భారతదేశంలో ఆహార ద్రవ్యోల్బణం 2023-24 ఆర్థిక సంవత్సరంలోని 7.5 శాతం నుంచి 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు (ఏప్రిల్-డిసెంబర్ కాలంలో) 8.4 శాతానికి పెరిగింది. కూరగాయలు, పప్పుధాన్యాలు వంటి కొన్ని ఆహార పదార్థాల ధరల్లో పెరుగుదల వల్ల ఆహార ద్రవ్యోల్బణంలో పెరుగుదల సంభవించింది. సరఫరా గొలుసులో ఇబ్బందులు, అనూహ్య ప్రతికూల వాతావరణ పరిస్థితులు వంటి అంశాల వల్ల దేశంలో ఆహార ధరలపై ఒత్తిడి ఏర్పడింది. ఆహార ద్రవ్యోల్బణాన్ని వినియోగదారుల ఆహార ధరల సూచిక ద్వారా కొలుస్తారు. ఆహార ధరల సూచిక కొలమానంలో కూరగాయలు, పప్పుధాన్యాలు మొత్తం 8.42 శాతం వెయిటేజీని కలిగి ఉన్నప్పటికీ, మొత్తం ద్రవ్యోల్బణంలో వాటి వాటా 2025 ఆర్థిక ఏడాది లో ఇప్పటి వరకు 32.3 శాతంగా ఉందని సర్వే వెల్లడించింది. ఆహార ధాన్యాలతో పోలిస్తే, తుపానులు, కరవులు %ఁ% భారీ వర్షాలు వంటి తీవ్రమైన వాతావరణ సంఘటనలకు కూరగాయలు ఎక్కువగా నష్టపోతాయని సర్వే పేర్కొంది.ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జనవరి-మార్చి త్రైమాసికంలో కూరగాయల ధరలు తగ్గడంతో పాటు ఖరీఫ్ పంట మార్కెట్లోకి రావడం వల్ల ధరలు తగ్గి ఆహార ద్రవ్యోల్బణం కొంచెం తగ్గుతుందని ఆర్థిక సర్వే అంచనా వేసింది. ఆహార ద్రవ్యోల్బణాన్ని పెంచుతున్న ప్రధాన కారణాల్లో వ్యవసాయ పరికరాల ధరలు పెరగడం - ప్రతికూల వాతావరణ ఇబ్బందులు ఉన్నాయి.
ఇటీవల కాలంలో, గ్లోబల్ మార్కెట్లో ఇంధనం - కమొడిటీస్ ధరలు తగ్గాయి. ఈ పరిణామం, ప్రధాన ద్రవ్యోల్బణ అంచనాలపై సానుకూల ప్రభావాన్ని చూపింది. అయితే, ప్రపంచ రాజకీయ - ఆర్థిక అనిశ్చితుల కారణంగా నష్టాలు కొనసాగుతున్నాయి అని ఆర్థిక సర్వే 2024-25 వెల్లడించింది.

**బి.వి. రమణ, 9440740015**

## ఆర్థిక సర్వేలోని 10 కీలక అంశాలు ఇవే




1. 2024-25 ఆర్థిక సర్వే ప్రకారం 2026 ఆర్థిక సంవత్సరంలో భారతదేశ జిడిపి వృద్ధి 6.3% నుండి 6.8% వరకు ఉండవచ్చు.
2. ఆర్థిక సర్వే GST వసూళ్లలో 11% వృద్ధిని అంచనా వేసింది, ఇది 10.62 లక్షల కోట్ల రూపాయలకు చేరుకుంటుంది.
3. 2024-2025 ఆర్థిక సంవత్సరంలో రీటైల్ ద్రవ్యోల్బణం 5.4%గా ఉంది, ఇది ఏప్రిల్-డిసెంబర్ 2024లో 4.9%కి తగ్గింది.
4. 2047 నాటికి అభివృద్ధి చెందిన భారతదేశ లక్ష్యాన్ని సాధించడానికి కనీసం రెండు దశాబ్దాల పాటు 8% వృద్ధి అవసరమని సర్వే పేర్కొంది.
5. 2025 ఆర్థిక సంవత్సరం మొదటి అర్ధభాగంలో సేవా రంగం 7.1% వృద్ధిని నమోదు చేసింది. జూలై-నవంబర్ 2024లో కేంద్ర ప్రభుత్వ మూలధన వ్యయం 8.2% పెరిగింది ఇంకా పెరుగుతుందని భావిస్తున్నారు.
6. 2025-2026 ఆర్థిక సంవత్సరం మొదటి అర్ధభాగంలో మంచి రబీ దిగుబడి కారణంగా ఆహార ధరలు నియంత్రణలో ఉంటాయని అంచనా.
7. వాతావరణ పరిస్థితులు అనుకూలించక దిగుబడి తగ్గిన కారణంగా సరఫరా గొలుసులో అంతరాయం ఏర్పడి ఆహార ధరలు పెరిగాయి. అయితే 2024-2025 ఆర్థిక సంవత్సరం నాల్గవ త్రైమాసికంలో ద్రవ్యోల్బణం తగ్గుతుందని భావిస్తున్నారు.
8. గత 7 సంవత్సరాలలో కార్మిక మార్కెట్ పరిస్థితులు గణనీయంగా మెరుగుపడ్డాయి. 2023-24 ఆర్థిక సంవత్సరంలో నిరుద్యోగిత రేటు 3.2%కి తగ్గింది.
9. విదేశీ పెట్టుబడులను పెంచడానికి భారతదేశం అన్ని చర్యలు తీసుకోవాలి. మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రైవేట్ భాగస్వామ్యాన్ని పెంచాలి.
10. భవిష్యత్తులో యువత మానసిక ఆరోగ్యమే ఆర్థిక వ్యవస్థను పెంచుతుందని ఆర్థిక సర్వే నొక్కి చెప్పింది.

## విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల ప్రవాహం

సర్వే ప్రకారం భారత స్థూల విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల ప్రవాహం 2025లో తిరిగి పుంజుకుందని ఆర్థిక సర్వే వెల్లడించింది. 2024 మొదటి 8 నెలల్లో 47.2 బిలియన్ డాలర్లు నుంచి 2025 అదే కాలానికి 55.6 బిలియన్ డాలర్లకు ఈ పెట్టుబడులు పెరిగాయని ఆర్థిక సర్వే తెలిపింది. ఇది 17.9 శాతం వృద్ధికి సమానమని సర్వే తెలిపింది. వచ్చే శతాబ్ద కాలంలో భారత్ అభివృద్ధి ప్రణాళికల్లో భాగంగా.. మౌలిక సదుపాయాలపై పెద్ద ఎత్తున పెట్టుబడులు అవసరమని ఈ సర్వే స్పష్టం చేసింది.



## ఆర్థిక సర్వే నివేదిక ఎందుకు ముఖ్యమైనది?

ఆర్థిక సర్వేలో ప్రభుత్వానికి, ప్రజలకు అవసరమైన సమాచారం ఉంటుంది. ప్రస్తుతం దేశ ఆర్థిక పరిస్థితి ఎలా ఉంది..? భవిష్యత్తులో ఎలా ఉంటుంది? ఆర్థిక వ్యవస్థలోని వివిధ ప్రాంతాల ఆరోగ్యం ఎలా ఉంది..? సమీప భవిష్యత్తులో ఎలాంటి ఆర్థిక విధానాలు ప్రయోజనకరంగా ఉంటాయి.. తదితర అంశాలను ఈ నివేదికలో చెప్పనున్నారు. ఇది పాలసీలను రూపొందించడంలో ప్రభుత్వానికి సహాయపడుతుంది. అలాగే, ప్రభుత్వ ఆర్థిక విధానాల ప్రభావం గురించి సాధారణ ప్రజలకు ఒక నివేదిక వస్తుంది. ఈ సర్వేలో సామాన్యులకు అర్థమయ్యేలా చాలా సింపుల్గా వివరణ ఇచ్చారు.



## సచిన్ కు బీసీసీఐ ఘన సత్కారం

టీమ్ఇండియా దిగ్గజ క్రికెట్ సచిన్ తెందూల్కర్ ను బీసీసీఐ ఘనంగా సత్కరించనుంది. శనివారం జరగనున్న యానివర్సరీ లో ఆయన కు లైఫ్టైమ్ అచీవ్మెంట్ పురస్కారాన్ని అందజేయనున్నట్లు ప్రముఖ న్యూస్ ఏజన్సీకి బీసీసీఐ సన్నిహిత వర్గాలు వెల్లడించాయి. దీంతో క్రీడాభిమానులు, సచిన్ ఫ్యాన్స్ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

"సీకే నాయుడు లైఫ్టైమ్ అచీవ్మెంట్ ఆఫ్ ది ఇయర్ 2024 అవార్డు తో సచిన్ ను సత్కరించనున్నాం. భారత క్రికెట్ కు ఆయన అందించిన సేవలు అమోఘం" అని ఆ ఇంటర్వ్యూలో పేర్కొన్నాయి. ఇక ఈ పురస్కారాన్ని స్వీకరించనున్న 30వ భారత క్రికెటర్ సచిన్ కావడం. గతేడాది టీమ్ ఇండియా మాజీ కోచ్ రవిశాస్త్రి, మాజీ స్టార్ క్రికెటర్ ఫరూక్ ఇంజినీర్ కు ఈ అవార్డు ను అందజేసింది బీసీసీఐ.

మరోవైపు ఇక ప్రపంచ క్రికెట్ లో ఎన్నో అద్వితీయ రికార్డులు సృష్టించిన సచిన్ కు ఈ అవార్డు ఇవ్వడం పట్ల పలువురు క్రికెటర్లు, సెలబ్రిటీలు ప్రశంసిస్తున్నారు. ఆయన కు ఈ సత్కారాన్ని అందజేయాలన్న ఆలోచన అద్భుతమని కొనియాడుతున్నారు.

# ఫైనల్‌లో భారత్

- సెమీ ఫైనల్లో 9 వికెట్లతో ఇంగ్లాండ్ చిత్తు..
- 2న తుదిపోరులో సౌతాఫ్రికాతో టీమిండియా ఢీ




భారత అండర్-19 మహిళా జట్టు అద్భుతం చేసింది. కౌలాలంపూర్ లో జరుగుతున్న మహిళా టీ20 ప్రపంచకప్ లో ఫైనల్ కు అర్హత సాధించింది. శుక్రవారం జరిగిన సెమీ ఫైనల్లో ఇంగ్లాండ్ పై 9 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్ ఓవర్లన్నీ ఆడి ఎనిమిది వికెట్లకు 113 పరుగుల సాధారణ స్కోరుకే పరిమితమైంది. జట్టులో ఓపెనర్ డావీనా పెర్రిన్ (40 బంతుల్లో 45, 6 ఫోర్లు, 2 సిక్సర్లు) టాప్ స్కోరర్ గా నిలిచింది. అనంతరం ఛేదనను 15 ఓవర్లలోనే వికెట్ నష్టానికి 117 పరుగులతో భారత్ పూర్తి చేసింది. ఓపెనర్ కమలిని అజేయ ఫిఫ్టీ (50 బంతుల్లో 56 నాటౌట్, 8 ఫోర్లు)తో జట్టును విజయతీరాలకు చేర్చింది. మ్యాచ్ లో మూడు వికెట్లతో సత్తా చాటిన బౌలర్ పరుణికా సిసోడియాకు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు దక్కింది. తాజా విజయంతో ఫైనల్ కు చేరిన భారత్, తుదిపోరులో సౌతాఫ్రికాతో తలపడుతుంది. ఫైనల్ మ్యాచ్ ఫిబ్రవరి 2న ఆదివారం కౌలాలంపూర్ లో జరుగుతుంది.

**కట్టడి చేసిన బౌలర్లు.. :** టాస్ గెలిచిన బ్యాటింగ్ ఎంచుకున్న ఇంగ్లాండ్ కు శుభారంభమే దక్కింది. ఓపెనర్ జెమీమా స్పెన్స్ (9), ట్రూడీ జాన్సన్ డకౌట్ తో విఫలమైనా కెప్టెన్ అబి నోర్గ్రోవ్ (25 బంతుల్లో 30, 3 ఫోర్లు, 1 సిక్సర్)తో కలిసి ఈ జట్టును ముందుకు నడిపించింది. భారత బౌలర్లను సమర్థంగా ఎదుర్కొన్న జంట, వీలు చిక్కినప్పుడల్లా బౌండరీలు కొడుతూ, చక్కగా స్ట్రైక్ రొటేట్ చేశారు. దీంతో జోరుగా స్కోరు బోర్డు ముందుకు సాగింది. ఒక దశలో 11వ ఓవర్ ముగిసేసరికి 81/2తో పటిష్టంగా కనిపించిన ఇంగ్లాండ్ ఆ తర్వాత భారత బౌలర్ల మాయలో పడిపోయింది. ముందుగా డావీనాను ఔట్ చేసిన భారత బౌలర్లు, ఆ తర్వా త అబిని పెవిలియన్ కు పంపారు. ఆ తర్వాత మిగతా బ్యాటర్లు కూడా విఫలమవడంతో జట్టు చాలా తక్కువ స్కోరుకే పరిమితమైంది. భారత బౌలర్లలో వైష్ణవీ శర్మ మూడు వికెట్లతో సత్తా చాటింది. అలాగే ఆయుషీ శుక్లా రెండు వికెట్లతో రాణించింది.

**త్రిష దూకుడు.. :** ఈ టోర్నీలో సూపర్ ఫామ్ లో ఉన్న తెలంగాణ ప్లేయర్, ఓపెనర్ గొంగిడి త్రిష (29 బంతుల్లో 35, 5 ఫోర్లు) మరోసారి దూకుడుగా ఆడి జట్టుకు శుభారంభాన్ని అందించింది. స్వల్ప టార్గెట్ ను ఛేదించే క్రమంలో టీమిండియా ఒత్తిడికి లోనుకాకుండా త్రిష ఇన్నింగ్స్ ఉపకరించింది. తను కళ్లు చెదిరే ఐదు బౌండరీలు బాది స్కోరు బోర్డును పరుగులెత్తించింది. దీంతో తొలి వికెట్ కు 60 పరుగుల భారీ పార్ట్నర్ షిప్ నమోదు అయింది. ఈ దశలో స్కోరు వేగాన్ని పెంచే క్రమంలో త్రిష ఔటైంది. ఆ తర్వాత కమిలిని, వన్ డౌన్ బ్యాటర్ సానిక చాల్కే (12 బంతుల్లో 11 నాటౌట్, 1 ఫోరు) తో కలిసి జట్టును విజయతీరాలకు చేర్చింది. అబేధ్యమైన రెండో వికెట్ కు 57 పరుగులు జోడించింది. ఈక్రమంలో 47 బంతుల్లో ఫిఫ్టీ చేసిన కమిలిని.. ఆ తర్వాత మరో ఫోరుతో విన్నింగ్ షాట్ కొట్టి, జట్టును గెలిపించింది. త్రిష వికెట్ ను ఫోబ్ బ్రెట్ సాధించింది. ఇక ఫైనల్లో సౌతాఫ్రికాతోనూ ఇదే రకంగా ఆడి ట్రోఫీని గెలుపొందాలని భారత అభిమానులు పేర్కొంటున్నారు.

## 28 ఏళ్ల బౌలర్ కెరీర్ క్లోజ్ మరోసారి ఎంట్రీ కష్టమే'




ఆస్ట్రేలియాలో ఫ్లాప్ తర్వాత, టీమిండియా యువ బౌలర్కు ఇకపై టెస్టుల్లో అవకాశం లభించదని అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైరైన వెటరన్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ అభిప్రాయపడ్డాడు. బ్యాట్స్మెన్కు విఫలమైతే ఇలా జరిగేది కాదంటూ షాకింగ్ కామెంట్స్ చేశాడు. ఆస్ట్రేలియా పర్యటనలో టీమిండియా దిగ్గజ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా 32 వికెట్లు తీసి ఎన్నో రికార్డులు సృష్టించాడు. మరోవైపు యువ బౌలర్ ఆకాశ్ దీప్ తన బౌలింగ్ తో ఆకట్టుకున్నప్పటికీ వికెట్ల పరంగా వెనుకంజలోనే నిలిచాడు. ఆస్ట్రేలియా పిచ్లపై ఆకాష్ ఎక్కువ వికెట్లు తీయలేకపోయాడు. దీని కారణంగా అతనికి టీమిండియాలో మళ్లీ అవకాశం లభించడం కష్టమని రవిచంద్రన్ అశ్విన్ అభిప్రాయపడ్డాడు. అయితే, బ్యాట్స్మెన్లకు మాత్రం వేరేలా ట్రీట్ చేస్తుంటారు అంటూ అశ్విన్ ఉద్ఘాటించాడు. జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్లతో కలిసి ఆకాష్ దీప్ మూడవ ఫాస్ట్ బౌలర్గా పనిచేశాడు. అయితే, అవసరమైన సమయంలో వికెట్లు తీయడంలో ఆకాష్ విఫలమయ్యాడు. ఇప్పుడు అతడికి సంబంధించి మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ఆశ్చర్యకరమైన ప్రకటన ఇచ్చాడు. బెంగళూరులో జరిగిన %ూబొూా×% కాంక్లేవ్ 2025లో అశ్విన్ మాట్లాడుతూ, 'ఇది అన్యాయ-ంమైన ప్రపంచం. బ్యాట్స్మెన్ ప్రయోజనం పొందుతారు. కానీ, బౌలర్లు అలాకాదు. ఆస్ట్రేలియాలో తగినన్ని వికెట్లు పడకపోవడంతో ఆకాశ్ దీప్కు మరో టెస్టు ఆడే అవకాశం లభించకపోవచ్చు. కానీ, ఇలా బ్యాట్స్మెన్ని తప్పించడం చాలా అరుదు' అంటూ చెప్పుకొచ్చాడు.

గాయం కారణంగా 28 ఏళ్ల ఆకాష్ కెరీర్ కూడా దెబ్బతింది. 2019లో బెంగాల్ తరపున దేశవాళీ క్రికెట్ ఆడటం ప్రారంభించినప్పటి నుంచి వెన్ను గాయం తనకు ఇబ్బందిగా ఉందని బీసీసీఐ అధికారి కొద్ది రోజుల క్రితం చెప్పారు. అతని కెరీర్పై ఆందోళన వ్యక్తం చేస్తూ, బీసీసీఐ అధికారి మాట్లాడుతూ, 'ఆకాష్ వయస్సులో, అతను పదేపదే గాయాల కారణంగా ప్లేయింగ్ ఎలెవెన్ నుంచి తప్పుకుంటే, అతనికి సుదీర్ఘ అంతర్జాతీయ కెరీర్ నడిపించడం కష్టం' అంటూ చెప్పుకొచ్చాడు. ఆకాష్ ఇప్పటివరకు టీమిండియా తరపున టెస్టు ఫార్మాట్ మాత్రమే ఆడాడు. 2024లో స్వదేశంలో ఇంగ్లండ్తో జరిగిన సిరీస్లో అతను తన టెస్ట్ కెరీర్ను ప్రారంభించాడు. ఇప్పటి వరకు ఆకాష్ 7 టెస్టుల్లో 15 వికెట్లు తీశాడు. అతని అత్యుత్తమ ప్రదర్శన 83/3. అయితే, అతని సగటు 35 కంటే ఎక్కువ. ఆకాష్ ఆస్ట్రేలియాలో రెండు టెస్టులు (బ్రిస్బేన్, గబ్బా) ఆడాడు. అందులో అతను 5 వికెట్లు పడగొట్టాడు.

## విరాట్ కోహ్లీకి డీడీసీఏ సన్మానం



దాదాపు 12 ఏళ్ల తర్వాత భారత స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ దేశవాళీ మ్యాచ్ ఆడాడు. రంజీ ట్రోఫీలో భాగంగా రైల్వేస్తో జరుగుతున్న మ్యాచ్లో దిల్లీ తరఫున బరిలోకి దిగాడు. తొలి ఇన్నింగ్స్లో ఆరు పరుగులే చేసిన కోహ్లీ.. ఫీల్డింగ్లో మాత్రం చురుగ్గా వ్యవహరించాడు. రెండో రోజు ఆట ముగిసిన తర్వాత విరాట్ను దిల్లీ క్రికెట్ సంఘం ప్రతినిధులు సత్కరించారు. శాలువా కప్పి ప్రత్యేక జ్ఞాపికను అందజేశారు. భారత్ తరఫున అంతర్జాతీయంగా వంద టెస్టులకు పైగా ఆడిన కోహ్లీని సత్కరించినట్లు ప్రతినిధులు వెల్లడించారు.

టాప్ ఆర్డర్ విరాట్ కోహ్లీ (6) విఫలమైనప్పటికీ.. రైల్వేస్తో మ్యాచ్లో దిల్లీ ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. తొలి ఇన్నింగ్స్లో రైల్వేస్ 241 పరుగులు చేసిన సంగతి తెలిసిందే. ఇక రెండో రోజు ఆట ముగిసే సమయానికి దిల్లీ ఏడు వికెట్ల నష్టానికి 334 పరుగులు చేసింది. క్రీజులో సుమిత్ (78ౌ), సిద్ధాంత్ శర్మ (15ౌ) ఉన్నారు. అంతకుముందు కెప్టెన్ ఆయుష్ బదోని (99: 77 బంతుల్లో 12 ఫోర్లు, 3 సిక్సు) దూకుడుగా ఆడినప్పటికీ.. సెంచరీ చేసే అవకాశాన్ని త్రుటిలో మిస్ చేసుకున్నాడు.

## భారత ఆటగాళ్లతో ఫ్రెండ్లీగా ఉండొద్దు..

- ఉంటే నష్టం తప్పదు పాక్ మాజీ ఆటగాడు మొయిన్ ఖాన్ హెచ్చరిక
- ఫిబ్రవరి 23న దుబాయ్ లో తలపడనున్న భారత్, పాక్ జట్లు



భారత క్రికెటర్లతో ఫ్రెండ్లీగా ఉండవద్దని తమ క్రికెటర్లకు పాకిస్థాన్ దేశ మాజీ ప్లేయర్ చెబుతున్నాడు. ప్లేయర్ల పట్ల గౌరవం ఉంటే మంచిదే అని, అది ఫీల్డులో చూపించాల్సిన అవసరం లేదని పాక్ మాజీ వికెట్ కీపర్ మొయిన్ ఖాన్ అభిప్రాయ పడ్డాడు. వచ్చేనెల 23న దుబాయ్ లో చిరకాల ప్రత్యర్థులు భారత్, పాక్ లు తలపడనున్నాయి. ఈ నేపథ్యంలో ఎలా వ్యవహరించాలో మొయిన్ ఖాన్ తాజాగా ఒక ఇంటర్వ్యూలో తెలిపాడు. మైదానంలో భారత ఆటగాళ్లతో అంత కలివిడిగా ఉండాల్సిన అవసరం లేదని, అలా ఉంటే అది బలహీనతగా ప్రొజెక్టు అవుతుందని పేర్కొన్నాడు. ఈసారి ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీకి పాకిస్తాన్ ఆతిథ్యమిస్తోంది. అయితే భద్రతా కారణాల రిత్యా ఆ దేశానికి క్రికెటర్లను పంపేందుకు బీసీసీఐ విముఖత చూపడంతో ఐసీసీ చొరవ చూపించి, హైబ్రిడ్ పద్ధతిలో మ్యాచ్ లను నిర్వహిస్తున్నారు. భారత్ ఆడే లీగ్ మ్యాచ్ లతోపాటు, ఒకవేళ నాకౌట్ కు చేరితే ఆ మ్యాచ్ లను కూడా దుబాయ్ లోనే నిర్వహిస్తారు.

**అలా చేయలేదు..** భారత జట్టుతో తాము ఎన్నో మ్యాచ్ లను ఆడామని, ద్వైపాక్షిక సిరీస్ లు కూడా ఆడిన మైదానంలో ఫ్రెండ్లీగా ఎప్పుడు లేమని మొయిన్ ఖాన్ గుర్తు చేశాడు. తమ జనరేషన్లో చాలా దిగ్గజాలు భారత జట్టులో ఉండేవారని, వారితో ఆడినప్పుడు కేవలం ప్రత్యర్థులుగానే ట్రీట్ చేసేవాళ్లమని తెలిపాడు. అయితే ఇప్పుడు జరుగుతున్న భారత్, పాక్ మ్యాచ్ ల్లో ఫ్రెండ్లీనెస్ ఓవర్ అయిందని విమర్శించాడు. భారత ఆటగాళ్లు క్రీజులోకి రాగానే, వాళ్ల బ్యాట్లను తడిమి చూడటం, స్నేహపూర్వకంగా ఉండటం సరికాదని వ్యాఖ్యానించాడు. ఇలాంటి చేష్టలను వీక్ నెస్ గా ప్రత్యర్థి టీమ్ లు భావించే అవకాశముందని, అంతిమంగా జట్టు ప్రదర్శనపై ప్రభావం చూపించే అవకాశముందని అభిప్రాయపడ్డాడు. ఇక మొయిన్ ఖాన్ జమానాలో ఐసీసీ టోర్నీల్లో భారత్ ను ఎప్పుడూ ఓడించింది లేదు. ముఖ్యంగా వన్డే ప్రపంచకప్ లో ఒక్క మ్యాచ్ కూడా నేటికి ఓడించలేకపోయింది పాక్ జట్టు.

**ప్రతీకారం కోసం..** ఇక చివరిసారిగా 2017లో ఇంగ్లాండ్ వేదికగా భారత్, పాక్ లు తలపడ్డాయి. లీగ్ దశలో పాక్ పై భారత్ విజయం సాధించగా, ఫైనల్లో మాత్రం భారత్ పై పాక్ భారీ విజయం సాధించి, కప్పును ఎగరేసుకు పోయింది. పాక్ సాధించిన చివరి ఐసీసీ టోర్నీ అదే కావడం విశేషం. మరోవైపు ఆనాటి ఓటమికి బదులు తీర్చుకోవాలని భారత జట్టు గట్టి పట్టుదలతో ఉంది. ఫిబ్రవరి 23న ఇరుజట్లు తలపడనున్నాయి. గత కొంతకాలంగా పాక్ పై వన్డేల్లో భారత్ అద్భుత ప్రదర్శన చేస్తోంది. ఈసారి కూడా అదే రీతిలో ప్రదర్శన ఇవ్వాలని భారత అభిమానులు కోరుకుంటున్నారు. ఇక ఈ టోర్నీలో గ్రూప్-ఏలో భారత్ ఆడుతోంది. ఈ గ్రూపులో భారత్, పాక్ లతోపాటు బంగ్లాదేశ్, న్యూజిలాండ్ జట్లు ఆడుతున్నాయి. ఫిబ్రవరి 20న బంగ్లాదేశ్, మార్చి 2న న్యూజిలాండ్ తో భారత్ తలపడనుంది. టీమిండియాకు రోహిత్ శర్మ నాయకత్వం వహిస్తున్నాడు.

# టి 20 సిరీస్ భారత్ స్వంతం

- హార్దిక్, శివమ్ అర్ధ శతకాలు
- టాస్ ఓడి బ్యాటింగ్ కు దిగిన టీమ్ ఇండియా
- నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 181 పరుగులు
- 166 కి ఆల్ ఔట్ అయిన ఇంగ్లాండ్ జట్టు
- 15 పరుగుల తేడాతో టీమిండియా విజయకేతనం






నాలుగో టీ20 మ్యాచ్‌లో 15 పరుగుల తేడాతో భారత్ విజయం సాధించింది. దీంతో ఇంకో మ్యాచ్ ఉండగానే సిరీస్ కైవసం చేసుకున్నట్టు అయ్యింది. చివరి వికెట్ అర్ష్‌దీప్ సింగ్ తీయటంతో 19.4 ఓవర్లలో 166 పరుగులకు ఇంగ్లండ్ ఆలౌట్ అయయింది. విజయమే లక్ష్యంగా బౌలింగ్ లోకి గిగిన భారత ప్లేయర్లు తొలుత కొంత తడబడటంతో పరుగులు వరద పారించారు ఇంగ్లాండ్ ఆటగాళ్లు. అయితే అనంతరం ఫిల్డింగ్ బలిష్టంగా చేయటం, బౌలింగ్ తో ఇంగ్లాండ్ క్రికెటర్లను కట్టి చేస్తు వరుస వికెట్లు పడగొట్టారు దీంతో భారత జట్టుకు విజయం దాసోహమైంది.

అంతకు ముందు టాస్ ఓడి బ్యాటింగ్కు దిగిన టీమ్ ఇండియా నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 181 పరుగులు చేసింది.

ఆల్ రౌండర్లు శివమ్ దూబె (53బీ 34 బంతుల్లో 7ఐ4,2ఐ6), హార్దిక్ పాండ్య (53బీ30 బంతుల్లో 4ఐ4, 4ఐ6) అర్ధశతకాలతో జట్టును ఆదుకున్నారు. రింకు సింగ్ (30బీ 26 బంతుల్లో 4ఐ4, 1ఐ6) మెరిపించాడు. ఇంగ్లాండ్ బౌలర్లలో మహమూద్ కీలక మైన మూడు వికెట్లు తీసి భారత్ను దెబ్బతీశాడు.. ఓవర్టన్ 2 వికెట్లు పడగొట్టగా కార్స్, రషీద్ చెరో వికెట్ తీశారు.

**కుప్పకూలిన టాప్ ఆర్డర్ :** మరోసారి టాప్ ఆర్డర్ విఫలమైంది. ఓపెనర్లు సంజు శాంసన్ (1), అభిషేక్ శర్మ (29) తక్కువ పరుగులకే ఔటయ్యారు. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన తిలక్ వర్మ (0), సూర్యకుమార్ యాదవ్ (0) డకౌట్గా వెనుదిరిగారు. ఒకే ఓవర్లో మూడు వికెట్లు పడగొట్టి.. మహమూద్ భారత్ను తీవ్రంగా దెబ్బతీశాడు. అయితే మూడో డౌన్లో క్రీజులోకి వచ్చిన రింకు సింగ్ కాసేపు నిలదొక్కుకొని ఆడాడు. అయితే, జట్టు స్కోరు 79 పరుగుల వద్ద కార్స్ బౌలింగ్లో భారీ షాట్కు ప్రయత్నించి రషీద్ చేతికి చిక్కాడు. అయి-ంతే, శివమ్ దూబే, హార్దిక్ పాండ్య మెరుపు వేగంతో ఆడటంతో టీమ్ ఇండియా భారీ స్కోరే చేసింది.

## సుష్మా స్వరాజ్ కుమార్తె బన్సూరి స్వరాజ్‌కు
# భన్నీవాసు ధన్యవాదాలు



భారత విదేశాంగ మంత్రిగా సుష్మా స్వరాజ్ లెగసీ చిరస్మరణీయమైనది. విదేశాల్లోని భారతీయుల పక్షాన గొంతుకగా, వారు చంద్రునిపై చిక్కుకుపోయినా ఇంటికి తీసుకువస్తానని ఆమె చెప్పేవారు. ఆమె తన కృాఎషి ద్వారా పాకిస్తాన్ జైళ్ల నుండి 22 మంది మత్స్యకారులను విడుదల చేయడం గర్వించదగ్గ విజయాలలో ఒకటి. సుష్మా స్వరాజ్ అనంతరం, ఆమె కుమార్తె బన్సూరి స్వరాజ్ తన తల్లి లక్ష్యాన్ని కొనసాగిస్తూ, మత్స్యకారులు సురక్షితంగా ఇంటికి తిరిగి వచ్చేలా చూసుకోవడానికి తాను బాధ్యతగా తీసుకున్నారు. యఇప్పుడు, ఈ సంఘటనల ఆధారంగా రూపొందించబడిన మోస్ట్ ఎవైటెడ్ మూవీ తండేల్, సుష్మా స్వరాజ్, ఆమె కుటుంబం చేసిన ప్రయత్నాలను హైలైట్ చేస్తుంది. ఈ చిత్ర నిర్మాత బన్నీ వాసు, తన తల్లి పేరు, ఆమె ప్రెస్ కాన్ఫరెన్స్ నుండి వచ్చిన రియల్ ఫుటేజ్లను ఉపయోగించడానికి అనుమతి కోసం బన్సూరి స్వరాజ్ను సంప్రదించగా, కుటుంబం వారికి అవసరమైన నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ మంజూరు చేసింది.

## జీవితంలో ఒక్కసారే ఇలాంటి అవకాశం వస్తుంది



విక్కీ కౌశల్, ర్ష్మిక మందన్న ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం ఛావా. దినేష్ విజన్ నిర్మాతగా లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ మూవీ ఫిబ్రవరి 14న రిలీజ్ కాబోతోంది. పాన్ ఇండియా ప్రాజెక్టా రిలీజ్ కాబోతోన్న ఈ మూవీ ప్రమోషన్స్ ప్రస్తుతం ఊపందుకున్నాయి. ఈ ప్రమోషనల్ కార్యక్రమాల్లో భాగంగా చిత్రయూనిట్ హైదరాబాద్కు చేరుకుంది. ఈ మేరకు నిర్వహించిన ప్రెస్ మీట్లో.. విక్కీ కౌశల్ మాట్లాడుతూ.. ఛావా సినిమా కోసం శారీరకంగా, మానసికంగా ఎంతో ప్రిపేర్ అయ్యాను. యుద్ధాలు,గుర్రపు స్వారీల్లో శిక్షణ తీసుకున్నాను. వీటన్నంటికంటే కూడా ఛత్రపతి శంభాజీ మహారాజ్ అనే పాత్రలోకి పరకాయ ప్రవేశం చేయడం, నా మనసుని ఆ పాత్ర కోసం సన్నద్ధం చేసుకోవడం సవాలుగా అనిపించింది. ఛత్రపతి శివాజీ మహారాజ్ శ్రీరాముని వంటి వారు. ఛత్రపతి శంభాజీ మహారాజ్ సింహం వంటి యోధులు. ఈ పాత్రలను ఇంత కంటే గొప్పగా నేను వర్ణించలేను. లక్ష్మణ్ మొదటి నుంచి కూడా నన్ను పాత్ర పేరుతోనే పిలుస్తుంటారు. నేను ఈ పాత్రను పోషించగలను అనే నమ్మకాన్ని అలా ఆయన నాలో ముందు నుంచీ కలిగిస్తూనే వచ్చారు. నిజమైన యోధుల కథను చెబుతున్నందుకు నాకెంతో గర్వంగా ఉంది. ఇంత గొప్ప చిత్రాన్ని నిర్మించిన దినేష్ విజన్ గారికి, తెరకెక్కించిన లక్ష్మణ్ గారికి ధన్యవాదాలు అని అన్నారు.

## 'రాక్షస' వన్ మిలియన్ వ్యూస్



కన్నడ డైనమిక్ ప్రిన్స్ ప్రజ్వల్ దేవరాజ్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం రాక్షస. ఈ చిత్రాన్ని శివరాత్రి సందర్భంగా ఫిబ్రవరి 26న ఒరిజినల్ వెర్షన్ కన్నడతో పాటు తెలుగులోనూ రిలీజ్ చేయనున్నారు. ఎంవీఆర్ కృష్ణ రాక్షస తెలుగు రైట్స్ ను దక్కించుకున్నారు. కంచి కామాక్షి కోల్ కతా కాళీ క్రియేషన్స్ బ్యానర్ పై రెండు తెలుగు రాష్ట్రాల్లో భారీ విడుదలకు సన్నాహాలు చేస్తున్నారు. తాజాగా ఈ మూవీ తెలుగు ట్రైలర్ ను రిలీజ్ చేశారు. ఇందులో ప్రజ్వల్ దేవరాజ్ డిఫరెంట్ లుక్ లో కనిపిస్తూ ఆకట్టుకున్నారు. కూతురుపై ఉన్న ప్రేమతో ఇందులో హీరో చేసిన చర్యలు సినిమాపై ఆసక్తిని పెంచుతున్నాయి. నోబిన్ పాల్ అందించిన బ్యాక్ గ్రౌండ్ స్కోర్ హైలెట్ గా నిలిచింది. లోహిత్ హెచ్ దర్శకత్వం వహించిన ఈ టైమ్ లూప్ హారర్ చిత్రం నుంచి ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ సినిమాపై బజ్ ను పెంచగా, తాజాగా విడుదలైన ట్రైలర్ వన్ మిలియన్ వ్యూస్ తో దూసుకెళ్తున్న సినిమాపై అంచనాలు పెంచేలా ఉంది. ఈ సందర్భంగా నిర్మాత ఎంవిఆర్ కృాఎష్ణ మాట్లాడుతూ.. ఈ చిత్రం ప్రేక్షకులకు థ్రిల్లింగ్ ఎక్స్పీరియన్స్ ను అందిస్తుంది. ప్రజ్వల్ దేవరాజ్ ఫస్ట్ లుక్ పోస్టర్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇప్పుడు ట్రైలర్ కు మంచి ఆదరణ దక్కుతోంది. సినిమా కూడా అందరూ ఇష్టపడేలా ఉంటుంది అని చెప్పారు.

## ఆర్టిస్ట్ నుంచి సాంగ్



సంతోష్ కల్వచెర్ల, క్రిషేక పటేల్ జంటగా నటిస్తున్న సినిమా ఆర్టిస్ట్. ఈ సినిమాను ఎస్ జేకే ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్ పై జేమ్స్ వాట్ కొమ్ము నిర్మిస్తున్నారు. రతన్ రిషి దర్శకత్వం వహిస్తున్నారు. ఆర్టిస్ట్ మూవీ త్వరలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ సినిమా నుంచి 'చూస్తు చూస్తు..' పాటను విడుదల చేశారు.'చూస్తు చూస్తు..' పాటను మ్యూజిక్ డైరెక్టర్ సురేష్ బొబ్బిలి బ్యూటిఫుల్ ట్యూన్ తో కంపోజ్ చేయగా.. రాంబాబు గోసాల క్యాచీ లిరిక్స్ అందించారు. కపిల్ కపిలన్ ఆకట్టుకునేలా పాడారు. చూస్తు చూస్తు పాట ఎలా ఉందో చూస్తే...'చూస్తు చూస్తు చూస్తు నిన్నే చూస్తుండిపోయా, చూస్తు చూస్తు నేనే నీవై పోయా, చూస్తు చూస్తు నువ్వే చేశావే మాయ...చూస్తు గుండెల్లోనే దాచా చెలియా..' అంటూ హీరో హీరోయిన్స్ మధ్య సాగే అందమైన ఈ పాటను హోలీ పండుగ నేపథ్యంలో కలర్ ఫుల్ గా పిక్చరైజ్ చేశారు.

# తండేల్ గొప్ప విజయాన్ని సాధించాలి




యువ సామ్రాట్ అక్కినేని నాగచైతన్య, స్టార్ హీరోయిన్ సాయి పల్లవి జంటగా నటించిన చిత్రం తండేల్. కార్తికేయ-2 లాంటి బంపర్ హిట్ కొట్టిన డైరెక్టర్ చందూ మొండేటి దర్శకత్వంలో సక్సెస్ఫుల్ మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో గీతాఆర్ట్స్ బ్యానర్పై ఫ్యాషనేట్ ప్రొడ్యూసర్ బన్నీవాసు నిర్మించిన ఈ చిత్రం ఫిబ్రవరి 7న ప్రపంచ వ్యాప్తంగా భారీగా విడుదల కానుంది. చిత్ర యూనిట్ ఇప్పటికే ప్రమోషన్స్ ఓ రేంజ్లో చేస్తుంది. తాజాగా ఈ మూవీ తమిళ ట్రైలర్ను చెన్నైలో విడుదల చేశారు. కోలీవుడ్ స్టార్ కార్తి ముఖ్య అతిథిగా హాజరై ట్రైలర్ను విడుదల చేశారు. ఇంకా ఈ కార్యక్రమంంలో డైరెక్టర్ కార్తీక్ సుబ్బరాజ్, డైరెక్టర్ వెంకట్ ప్రభు సహా చిత్ర యూనిట్ పాల్గొన్నారు. ఈ చిత్రాన్ని తమిళంలో డ్రీమ్ వారియర్ పిక్చర్స్ డిస్ట్రిబ్యూట్ చేస్తోంది. ఈ సందర్భంగా... కోలీవుడ్ స్టార్ కార్తి మాట్లాడుతూ ... నాకు టాలీవుడ్లో చాలా గొప్ప ప్రేమ దొరికింది. తండేల్ మూవీ 2018లో జరిగిన రియల్ స్టోరీ అని తెలిసి ఆశ్చర్యపోయాను. మన జాలర్లు పాకిస్థాన్కు వెళ్లి అక్కడి వారికి దొరికిపోవటం, అక్కడి నుంచి తప్పించుకని రావటం.. ఇదంతా చక్కటి ప్రేమ కథగా తెరకెక్కించారు. 20 మంది దగ్గర రైట్స్ తీసుకుని, మూడేళ్లు స్క్రిప్ట్ తయారు చేసి, ఏడాదిన్నర పాటు షూటింగ్ చేశారంటే ఆ సినిమా అంటే వాళ్లకెంత ఇష్టమో అర్థం చేసుకోవచ్చు. చందు మొండేటి కెరీర్లో చాలా హిట్ మూవీస్ చేశారు. అదే కోవలో ఈ సినిమాను ఎంతగానో నమ్మి ఈ సినిమా కోసం అద్భుతమైన సినిమాగా చేశారు. అల్లు అరవింద్గారిలా ఏళ్లుగా నిర్మాతగా కొనసాగుతున్నారంటే మామూలు విషయం కాదు.. కేవలం బిజినెస్ మాత్రమే కాదు, ప్యాషన్ కూడా ఉండాలి. ఆయన దగ్గర చాలా విషయాలు నేర్చుకోవాలి. తండేల్ చాలా పెద్ద సక్సెస్ను సాధించాలి. కరుణాకరన్ తెలుగులోనూ గొప్ప పేరు తెచ్చుకోవాలి. తనపై ఎలాంటి ఎఫెక్ట్ చూపించకుండా ఒక్కో మెట్టు ఎక్కుతున్నారు. తండేల్ కోసం ఎంతో కష్టపడ్డారు. ఫిబ్రవరి 7న రిలీజ్ అవుతోన్న సినిమా తమిళంలో పెద్ద హిట్ అవుతుంది. సినిమాను తమిళంలో డిస్ట్రిబ్యూట్ చేస్తున్న డ్రీమ్ వారియర్ పిక్చర్స్ ప్రభుకి అభినందనలు అన్నారు.

## లైలా నుంచి ఓహొూ రత్తమ్మ సాంగ్



మాస్ కా దాస్ విశ్వక్సేన్ యూనిక్ రొమాంటిక్ యాక్షన్ ఎంటర్టైనర్ 'లైలా' ఎక్సయిటింగ్ ప్రమోషనల్ కంటెంట్తో స్ట్రాంగ్ బజ్ క్రియేట్ చేస్తోంది. విశ్వక్సేన్ సోను మోడల్, లైలాగా రెండు డిఫరెంట్ లుక్స్ లో కనిపించడం చాలా క్యూరియాసిటీ పెంచింది. ఈ చిత్రానికి రామ్ నారాయణ్ దర్శకత్వం వహించారు. షైన్ స్క్రీన్స్ బ్యానర్పై సాహు గారపాటి నిర్మించారు. టీజర్, మొదటి రెండు పాటలకు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఈరోజు థర్డ్ సింగిల్ ఓహో రత్తమ్మ విడుదలైంది.
లియోన్ జేమ్స్ కంపోజ్ చేసిన ఓహో రత్తమ్మ అందరినీ అలరించే మాస్ ఫీస్ట్ అందిస్తుంది. ట్రాక్ థ్రింపింగ్ టెంపో ప్రారంభం నుండి ముగింపు వరకు హై ఎనర్జీ ఇచ్చింది. పెంచల్ దాస్, మధుప్రియల జానపద శైలి వోకల్స్ ఈ పాటకు మరింత ఆకర్షణ తీసుకొచ్చాయి, పెంచల్ దాస్ రూరల్, మాస్ సాహిత్యాన్ని అందించారు. సోషల్ మీడియా సెన్సేషనల్ ట్రాక్ కోయారే కోయ్ కోయ్ చేర్చడం పాటకు ఎక్స్ట్రా ఎంటర్ టైన్మెంట్ ని యాడ్ చేసింది. విశ్వక్సేన్ ట్రెడిషనల్ నుంచి అల్ట్రా-స్టైలిష్ వరకు వివిధ రకాల లుక్స్ తో ఆకట్టుకున్నారు, పాటకు డైనమిక్ ఎనర్జీ ని యాడ్ చేశాడు. అతని డ్యాన్స్ మూమెంట్స్ ఎలిగెంట్ గా వున్నాయి.

## న్యూ లుక్‌లో ఎన్టీఆర్



ఎన్టీఆర్ ఎక్కడ కనిపించినా స్టైల్, అటిట్యూడ్ గురించి ప్రత్యేకంగా చర్చించాల్సిందే. లేటెస్ట్ గా తారక్, భార్య లక్ష్మీ ప్రణతితో కలిసి ఎయిర్పోర్ట్లో దర్శనమిచ్చారు. ఎంతో క్యాజువల్ లుక్లో కనిపించిన ఎన్టీఆర్, తన లుక్తో అభిమానులను ఫిదా చేశాడు. వైట్ టీ-షర్ట్, బ్లాక్ ట్రౌజర్స్, స్టైలిష్ కళ్లజోడు ధరించిన ఎన్టీఆర్, ఎయిర్పోర్ట్ లుక్లో అదరగొట్టాడు. మరోవైపు, లక్ష్మీ ప్రణతి డెనిమ్ జాకెట్, క్రీమ్ కలర్ ప్యాంట్, స్నీకర్స్తో క్యాజువల్ స్టైల్ను మెయింటైన్ చేశారు. ఈ క్యూట్ కపుల్ లుక్ ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. ఎయిర్పోర్ట్ లుక్లోనూ ఎన్టీఆర్కు ఉన్న మాస్ అటిట్యూడ్ స్పష్టంగా కనిపించింది. ఎక్కడున్నా తన స్టైల్ను మిస్ అవ్వకుండా కంటిన్యూ చేసే ఎన్టీఆర్, ఈసారి కూడా అదే స్టాండర్డ్ను నిలబెట్టుకున్నాడు. రఫ్ అండ్ టఫ్ లుక్తో, డీప్ బ్లాక్ షేడ్స్తో ఎన్టీఆర్ కనిపించడంతో ఫ్యాన్స్ తెగ ఎగ్జైట్ అవుతున్నారు. చాలా రోజుల తర్వాత ఎన్టీఆర్ భార్యతో కలిసి పబ్లిక్లో దర్శనమిచ్చారు, అందుకే ఈ ఫొటోలు ట్రెండ్ అవుతున్నాయి. ఇదిలా ఉండగా, ఎన్టీఆర్ ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉన్నాడు. ఎన్టీఆర్31 ఇప్పటికే భారీ అంచనాలతో రెడీ అవుతోంది. ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో తెరకెక్కబోయే ఈ సినిమా యాక్షన్ ఎంటర్టైనర్గా రానుంది. ఇక బాలీవుడ్ బిగ్ మూవీ వార్ 2 లోనూ ఎన్టీఆర్ నటించబోతుండటం విశేషం. హృాఎతిక్ రోషన్, ఎన్టీఆర్ కాంబో ఎలా ఉండబోతుందో తెలుసుకోవడానికి ఫ్యాన్స్ ఆతృాఎతగా ఎదురు చూస్తున్నారు. గత ఏడాది దేవర 1 తో కమర్షియల్ గా మంచి సక్సెస్ అందుకున్న తారక్, వరుసగా తన తర్వాతి సినిమాల కోసం ప్రిపేర్ అవుతున్నాడు. లుక్ పరంగా కూడా ఎన్టీఆర్ ఎప్పటికప్పుడు మార్పులు చేసుకుంటూ, ప్రతి సినిమాకు ఒక కొత్త స్టైల్ ను తీసుకువస్తున్నాడు. ఎయిర్పోర్ట్ లుక్ చూస్తుంటే ఎన్టీఆర్ మరో మాస్ ఎంటర్టైనర్కు సిద్ధమవుతున్నాడనే సంకేతాలు వస్తున్నాయి.

## రామ్ గోపాల్ వర్మ 'శారీ' నుండి సెకండ్ లిరికల్



విలక్షణ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ లేటెస్ట్ మూవీ 'శారీ' లాగ్ లైన్: 'టూ మచ్ లవ్ కెన్ బి స్కేరీ'. గిరి కృాఎష్ణకమల్ దర్శకత్వంలో,ఆర్జీవి-ఆర్వి ప్రొడక్షన్స్ ఎల్ఎల్పి బ్యానర్ పై ప్రముఖ వ్యాపారవేత్త రవి శంకర్ వర్మ నిర్మిస్తున్నారు. పాన్ ఇండియా మూవీగా తెలుగు, హిందీ, తమిళ, మరియు మళయాళ భాషల్లో ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నారు. సత్య యాదు, ఆరాధ్య దేవి హీరో హీరోయిన్లుగా పలు నిజజీవిత సంఘటనల ఆధారాలతో సైకలాజికల్ థ్రిల్లర్ గా 'శారీ' మూవీ రూపొందుతోంది. ఈ రోజు డెన్ లో 'శారీ' చిత్రానికి సంబందించిన సెకండ్ లిరికల్ వీడియో సాంగ్ 'ఎగిరే గువ్వలాగా...' విడుదల చేసారు. 'ఆర్జీవీ డెన్ మ్యూజిక్' ద్వార సెకండ్ లిరికల్ సాంగ్ 'ఎగిరే గువ్వలాగా...' రిలీజ్ చేసామని రామ్ గోపాల్ వర్మ తెలిపారు. ఈ పాట రాకేష్ పనికెళ్ళ ట్యూన్ చేసి లిరిక్ కూడా అతనే ఇచ్చాడని, పాటలో సాహిత్యం ప్రధాన ఆకర్షణగా నిలుస్తుందని, ఈ పాటను సింగర్ సాయి చరణ్ పాడారని ఆయన తెలిపారు.

# కాఫీ విత్ ఏ కిల్లర్



ఆర్ పి పట్నాయక్ కథ రచనా దర్శకత్వంలో సెవెన్ హిల్స్ ప్రొడక్షన్స్ బ్యానర్ పై సతీష్ నిర్మాతగా ఆహా ఓటిటిలో నేటి నుండి ప్రేక్షకులకు అందుబాటులో ఉండనున్న చిత్రం కాఫీ విత్ ఏ కిల్లర్. టెంపర్ వంశీ, శ్రీనివాసరెడ్డి, సత్యం రాజేష్, రవిబాబు, అంబటి శ్రీను, శ్రీరాప, జెమిని సురేష్ తదితరులు కీలకపాత్ర పోషిస్తున్న ఈ చిత్రం క్రైమ్ జోనర్ లా అనిపిస్తుంది. అనుష్ గోరక్ ఈ చిత్రానికి డిఓపి, ఎడిటర్, డిఐ గా వ్యవహరించగా తిరుమల డైలాగులు రాశారు. నేటి నుండి ఆహాలో స్క్రీన్ స్ట్రీమ్ కానున్న సందర్భంగా ఈ చిత్ర యూనిట్ మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఈ విధంగా స్పందించారు. ఈ సందర్భంగా నటుడు అంబటి శ్రీను మాట్లాడుతూ... అందరికీ నమస్కారం. ఈ చిత్రం చాలా అద్భుతంగా ఉండబోతుంది. మంచి కాఫీ తాగే ఫీల్ కలిగిస్తుంది. ఈ చిత్రంలో నాకు మంచి పాత్రను ఇచ్చిన ఆర్ పి పట్నాయక్ గారికి నా కృాఎతజ్ఞతలు. ఆయన అంటే నాకు ఎంతో అభిమానం. నేను ఆయన పాటలకు వీరాభిమానిని. ఆర్ పి పట్నాయక్ గారి అభిమానులు ఆయన నుండి ఒక యూత్ ఫుల్ లవ్ స్టోరీ రావాలని కోరుకుంటున్నారు. అలాగే ఈ చిత్రం నిర్మాత సతీష్ గారికి, గౌతం పట్నాయక్ గారికి నా కృతజ్ఞతలు. ఈ సినిమాలో నటించిన నటీనటులు ఎవరికీ కూడా ఈ చిత్ర కథ ఏంటి అనేది తెలీదు. కాబట్టి చిత్రాన్ని అందరూ తప్పకుండా ఆహ్వానం చూసి ఎంజాయ్ చేయండి అన్నారు.



## అలా చెపితే సాయిపల్లవి వినదట?

లేడీపవర్స్టార్ సాయిపల్లవి ఏదైనా సినిమాలో నటిస్తే ఆ సినిమాకే బ్రాండ్ లాంటిది. ఆమెకు ఉండే క్రేజ్ అలాంటిది మరి. కేవలం సినిమాలో ఆమె ఉంది అన్న పేరుతోనే మార్కెట్ అయిపోతుంది. అంత ఫేమస్ నటి. అంతేకాక పాన్ ఇండియా స్థాయిలో ఈమెకు గుర్తింపు కూడా ఉంది. ఇప్పటివరకూ పాన్ ఇండియాలో సినిమాలు చేయక పోయినా? కేవలం తన నేచురల్ పెర్ఫార్మెన్స్ తోనే అంతటి ఖ్యాతి సంపాదించింది. అందుకే బాలీవుడ్ పిలిచి మరీ రామాయణంలో సీతను చేసింది. నితీష్ తీవారి తెరకెక్కిస్తోన్న 'రామాయణం'లో సీత పాత్రలో పల్లవి నటిస్తోన్న సంగతి తెలిసిందే. ఈ సినిమా రిలీజ్ అయి హిట్ అయితే? సాయి పల్లవి రేంజ్ అంతకంతకు మారిపోతుంది. మరి ఈ అందమైన పల్లవి అలియాస్ సీతమ్మను ఏ డైరెక్టర్ అయినా తమ సినిమాలో హీరోయిన్ పాత్రకు ఒప్పించడం అన్నది అతడికి పెద్ద సవాల్ అని అంటున్నాడు చందు మొండేటి. ప్రస్తుతం చందు తెరకెక్కిస్తోన్న 'తండేల్' చిత్రంలో సాయి పల్లవి హీరోయిన్ గా నటిస్తోన్న సంగతి తెలిసిందే. ఇదే సాయి పల్లవి తొలి పాన్ ఇండియా రిలీజ్. ఇందులో సత్య అలియాస్ బుజ్జి తల్లి పాత్రలో నటిస్తోంది. ఈ పాత్రకు పల్లవిని ఒప్పించ డానికి మూడు చెరువుల నీళ్లు తాగాల్సి వచ్చిందన్నాడు. సాయి పల్లవి ఏ డైరెక్టర్ అయినా కథ, పాత్ర చెబుతానంటే వినదట. తన పాత్ర..స్టోరీ మొత్తం రాసి ఇవ్వమని చెబుతుందట. తాను చదువు కుని నచ్చితే ఒకే చెబుతుంది లేకపోతే లేదట. అయితే 'తండేల్' విషయంలో చందు నేరుగా ఆమెని కలిసి నేరేట్ చేయాలనుకున్నాడుట. తాను ఇవ్వాలనుకున్న ఎలివేషన్ రాత పూర్వకంగా ఇవ్వలేను అన్న అపనమ్మకంతో? ఉన్నాడుట.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.